Regd. No. M 18.

విడిప్రతి 0-30 పై.

శుక్రవారం 11-12-70

చలికాలానికి
ఉలా స్వెట్టర్లు, మఫ్లర్లు
జెబి స్వెట్టర్లు, సూట్లు,
సాక్సు వచ్చియున్నవి.
444
సిటీ డ్రెస్ హౌస్
ట్రంకురోడ్డు - నెల్లూరు.

ప్రజాబంధు

స్థాపకులు : నెల్లూరు వెంకట్రామానాయుడుగారు

సంవుటి 42 సంపాదకుడు : నెల్లూరు శ్రీరామమూర్తి సంచిక 49

కుమార్ ఏజన్సీస్
Tel 1033
చిన్నబజారు - నెల్లూరు.
దాశప్రకాశ్ ఐస్‌క్రీము,
డ్రై ఫ్రూట్సు, బిస్కెట్సు,
జనరల్ మర్చంట్సు.
-: స్టాకిస్టులు :-
రూబీ రెడీ ఫుడ్స్ - మద్రాసు.

కౌలుదారీబిల్లు- ఎలక్షన్ జ్వరం

ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కౌల్దారీ బిల్లును ఎందుకుతెచ్చిందో ఎవరికీ అర్థం కావడం లేదు. శాసనసభలో ప్రతిపక్షాలు దాన్ని దుయ్యబెడుతున్నాయి. ప్రతిపక్షాలపని అదే కదా అని సరిపెట్టుకున్నా, భూస్వాములు దాని, కౌలుదార్లయిన రైతులుకాని ఈ బిల్లును అభ్యంతరపెట్టక పోతున్నారు.

ఇప్పటికి పదిసంవత్సరాలనుంది ఆంధ్ర ప్రాంతంలో కౌల్దారీ చట్టాన్ని సమగ్రమైన స్వరూపంలో చేయాలని ప్రభుత్వం ప్రయత్నిస్తూనేవుంది. కనీసం రెండుసార్లు దీన్ని బిల్లులు శాసనసభలో చర్చించడం పరిశీలక సంఘాలదాకా పోయాయి. కాని చట్టరూపం దాల్చకుండానే శాసనసభా కాలపరిమితితో పాటు రద్దయిపోయాయి.

ఇది మూడవసారి. ఈసారికూడా అధికార కాంగ్రెస్, ప్లానింగ్ కమిషను వీమైనా సరే భూసంస్కరణలు, తమపార్టీ ఆశయమైన సోషలిజంకు అనుగుణంగా అమలు జరగాలని పట్టుబట్టి వుండకపోతే, ఈ బిల్లు మళ్ళీ శాసనసభ ముందుకు వచ్చేదికాదు.

1936 నుంది భారతజాతీయ కాంగ్రెస్ భూసంస్కరణలకోసం ఆందోళనచేస్తూ వచ్చింది. 1946 సాధారణ ఎన్నికలప్పుడు కాంగ్రెస్ ప్రకటించిన ఎన్నికల ప్రణాళికలో "దున్నేవానిదే భూమి" అన్న నినాదాన్ని పేర్కొన్నది. కాని ఒక్క కాశ్మీర్ రాష్ట్రం, మాజీ హైదరాబాదు రాష్ట్రం మినహా ఎక్కడా సోషలిస్టు ఆదర్శాలకు అనుగుణమైన భూసంస్కరణలు అమలు జరగలేదు. నిజానికి జమిందారీల రద్దుతరువాత ఇంకా భూసంస్కరణలేమి టున్న భావం కాంగ్రెస్‌వాదుల్లో బయల్దేరింది.

అసలు కౌల్దార్లకు రక్షణ ఇవ్వాలన్నా, వారి ప్రయోజనాలను పరిరక్షించాలన్నా, ముందు "రికార్డ్ ఆఫ్ రైట్స్" తోగట్టా వుండాలి. గ్రామంలో ఎవరు రైతు ఎవరు కౌలుదారన్న వివరం వుండాలి. ఎవరు యెంతకాలంనుంది యెవరిభూమిని కౌలు చేస్తున్నారో తెలియాలి. అప్పుడే కౌలు దారును బేదఖలునుంది రక్షించడం సాధ్యమవుతుంది. ఇలాంటి తోగట్టా అంధ్రప్రాంతం పి గ్రామంలోనూదొరకదు. ఐనా ఆరు సంవత్సరాలుగా కౌలుచేస్తున్న రైతును తొలగించకూడదని, భూమిని అమ్మకానికి పెట్టినప్పుడు మొదట కొనేహక్కు కౌలు దారుకు వుండాలని, ప్రస్తుతబిల్లులో పేర్కొన్నారు. స్వంతసేద్యంకోసం కౌలుదారును తొలగించవచ్చును. ఇలాంటప్పుడు వీరైతు లేక భూస్వామందు తనభూమిని వరుసగా ఆరుసంవత్సరాలు కౌలుకిచ్చినట్లు నమోదు కానిస్తాడు?

—కొరవ 7 వ పేజీలో

చిత్రకళాసీమ చిన్నబోయింది!



అంతర్జాతీయ గుర్తింపును గౌరవాన్ని పొందిన చిత్రకళా దర్శకుడు, నిత్యనూతనోత్సాహి, నెల్లూరీయులు శ్రీ బి. వి. ఎస్. శర్మ 7 తేది మధ్యాహ్నంలో దివంగతులైనారని తెలియజేయుటకు చింతిస్తున్నాము. శర్మగారి వయస్సు 62 సంవత్సరాలు. భార్య, వలుగురు పిల్లలు వున్నారు.

శర్మగారు 1934 లో చిత్ర రంగంలో ప్రవేశించారు. అంచే 'టాకీ' పుట్టుకతో శర్మగారి కుంచకూడా నాట్యంచేసిందన్న మాట. ఆయన స్వంత మాటల్లోనే చెప్పాలంటే – "నాద

—కొరవ 6 వ పేజీలో

మా హైదరాబాదు విశేషాలు

ఒంగోలు కాలేజి విద్యార్థుల నిరాహారదీక్ష!

అధ్యాపకులు విద్యార్థులమధ్య ఘర్షణ : కొందరు విద్యార్థుల సస్పెన్షన్

ఒంగోలు కళాశాలకు సంబంధించి ఎప్పుడూ ఏదోఒక గొడవ వుంటుంటుంది. ఎప్పుడూ ఏదోఒక వార్త వుంటుంటుంది. జి. ఉదయభాను, కె. అదినారాయణ, టి. సుబ్బారావు అను ఆ కాలేజి విద్యార్థులు 8 తేది కాలేజిముందే అమరణ ప్రాయోపవేశానికి పూనుకున్నారు. ప్రిన్సిపాలు ఇద్దరు విద్యార్థులను విచారణ గిచారణ లేకుండ, కాలపరిమితి లేకుండా సస్పెండు చేశాడని; తిరుగా వారిని కాలేజికి అనుమతించేవరకు తామి ప్రజాన్ని విరమించబోమని ఆ విద్యార్థులు చెప్పారు.

విద్యార్థులు ఒక కరపత్రంకూడావేశారు. ఇటీవల ఇంటర్మీడియట్ విద్యార్థి విద్యార్థినులను కొందరు లెక్చరర్లు విజ్ఞానయాత్రగా హైదరాబాదుకు తీసుక పోయారట. అందులో ఒకలెక్చరరు విద్యార్థి విద్యార్థినులపట్ల అసభ్యంగా ప్రవర్తించాడట. దానికి కొందరు విద్యార్థులు నిరసన తెలిపారట. ఒంగోలుకువచ్చినతర్వాత అధ్యాపకుడు ప్రిన్సిపాల్‌కు లేనిపోనివి చెప్పి, ఇద్దరు విద్యార్థులను సస్పెండు చేయించాడట. – ఇదీ ఆ కరపత్రం సారాంశం. ఇందులో కమిటీవాళ్లదోక్యం వుందని విద్యార్థుల అనుమానం. ప్రిన్సిపాల్ విచారించకుండానే శిక్షించాడని వారి కోపం.

ముక్తానికి ఒంగోలు కాలేజి అధ్యాపకుల విషయం పీదినిబడింది. వీదోవిధంగా సర్దుబాటు చేసుకోవడం విజ్ఞతగా వుంటుంది.

అసలు ఈ విజ్ఞాన యాత్రలనే వి ఎప్పుడూ ఇటు తగాదాలకు దారితీస్తుంటాయి. మార్చిలో డిగ్రీ పరీక్షలు జరగతోంటే, విద్యార్థులను దక్షిణదేశం తిప్పాలని, ఒక్కొక్కరివద్ద రూ 180 ల వంతున వసూలుచేశారట– ఒంగోలు కాలేజివాళ్లు. హైదరాబాదుయాత్ర ఇంతగలభాకు కారణమైంది; మళ్ళీ దక్షిణయాత్ర ఎందుకు, విరమించండి!

దొంగతనాలు, పిక్‌పాకెట్లు!

ఒంగోలు టవున్‌లో దొంగతనాలు ఎక్కువైపోయ్యాయి. రామకూరివారివీధిలో నివసిత ఆఫీసులో గుమాస్తాగావున్న మస్తాన్ రావు ఇంట్లో 8 తేది రాత్రి దొంగలుపడి రట్టుగుడ్డలుతప్ప తక్కినవస్తి ఎత్తుకొని పోయారట. తల్లిదండ్రులకు పంపాలని ఎత్తిపెట్టుకున్న రూ 200 లు రొక్కంకూడా తీసుకపోయారట. ఆ వీధిలోనే మాదాల నారాయణస్వామిగారి తమ్ముడు బ్రహ్మయ్యగారింట్లోకూడా దోరీ జరిగిందట. పొలిస్ రిపోర్టు కాబడింది. ఇప్పటికి అచూకీలేదు.

పిక్ పాకెట్లు, మోసపు దోపిట్లుకూడా జరుగుతున్నాయి. ఒక రైతు బ్యాంనుండి రూ 3000 డ్రాచేసి తీసుకపోతుంటే, అతని మీద వీదో మత్తుపొడిచల్లి, అడబ్బు దోచుకొని పోయారట. ఇంకో రైతు ఆంధ్ర బ్యాంకిలో నగలు కుదువపెట్టి వ్యవసాయ

ఆదిఆంధ్ర క్రిస్టియన్ సమాఖ్య

ఒంగోలుజిల్లా ఆది ఆంధ్ర క్రిస్టియన్ సమాఖ్యపేర ఆర్భాటంగా ఒక సభ జరిగింది– నూతలపాటి జోసెఫ్‌గారి అధ్యక్షతన. ఆది ఆంధ్ర క్రిస్టియన్ సమస్యల ప్రస్తావనకన్నా బ్రహ్మానందరెడ్డి గుణగానంతోనే సరిపోయినట్లున్నది. ఇందిరాగాంధీ నాయకత్వాన్ని బలపర్చాలని, బ్రహ్మానంద రెడ్డిగారి నాయకత్వం పదికాలాలపాటు

ఒంగోలు

వుండాలని పెక్కుమంది కోరారు. ఇదీ సంగతి.

మరోసంగతి. ఈ సమాఖ్య పేరు మీదుగా సోషల్ వెల్‌ఫేర్ మంత్రి శ్రీ దాసరి వెరుమాల్లు తీరికచేసుకుని ఒంగోలుకు మొదటిదఫాగా వచ్చారు. దాదాపు 2 వేలమంది 'ప్రసనిహులు' సమావేశానికి

—కొరవ 6 వ పేజీలో

ద్వారక
(చంద్రభవన్ ప్రక్కన)
మఫత్‌లాల్ గ్రూప్ ఆఫ్ మిల్స్,
ట్రంకురోడ్డు :: నెల్లూరు.
అన్నియు క్రొత్త క్రొత్త వుత్సాహకరమైన రకములు తెచ్చియున్నాము.
మిల్లు, గవర్నమెంటు, నిర్ణయించిన ధరలే.
తాము విచ్చేసి చూడండి.

క్రిస్టమస్ పండుగకు
సరిక్రొత్తరకములు వచ్చియున్నవి
స్వాగత్
(రిటైల్ క్లాత్ షో రూమ్)
స్టోహౌసుపేట - నెల్లూరు-2.



రూబియా, ఎల్‌ఫార్, క్యాలికట్, క్యాలికింద్, క్యాలినట్, తైకోరా సాటిన్ సైలన్సు, బ్రాసో కారీన్, టెరిన్, టెర్రికాటన్, టిటైలెజ్జు కోటింగ్సు, షర్టింగులు, వగైరా అన్నిరకములు ఆకర్షణీయమైన రంగులలో సరసమైనధరలకు లభించును.

నెల్లూరుజిల్లా అఫిషియల్ రిశీవరుకోర్టులో

నెల్లూరు సబ్‌కోర్టుఐ.పి. నెం.36/68
పర్చూరులను వెంకటరమణయ్య, తండ్రి సుబ్బయ్య సంతపేట, నెల్లూరు.
—ఇన్‌సాల్వెంటు.

పైనెంబరు ఇన్‌సాల్వెంటువల్ల రావలసిన బాకీలకు అయా క్రెడిటర్లు దాఖలుచేసుకొనియుండు ఋణాల పత్రములను ఏ క్రెడిటరయినా అక్షేపణలు చేయదలచిన, అట్టి అక్షేపణలను ఈఆఫీసులో 20-1-71 తేదిలోగా దాఖలుచేసుకోవలయును.

—సి. సత్యనారాయణమూర్తి,
అఫిసియల్ రిశీవరు.

నెల్లూరు సబ్‌జడ్జి కోర్టులో

Kavali Sub-Court

Scs. 211 of 65 E P. 155 of 69

2 కారంశెట్టి వెంకటేశ్వర్లు వగయిరా
—వాదులు (డి.హో.)

2 నూల యల్లయ్య వగయిరా
—ప్రతివాదులు (జె డి. లు)

ఈ క్రింద సమూదుకాబడిన స్థిరాస్తిని 21-12-70 తేది ఉ. 11 గం.మొదలుకొని కోర్టువారి సమక్షంలో వేలం వేయబడును.

నెల్లూరు రి. డి. యిలాకా ఉదయగిరి సబ్ డి. లో చేరిన తోఐలచెర్వు పల్లి గ్రామంలో ప్రతివాదులకు హక్కుఅనుభవం గల కోరుమాగాణి.

(1) నె 96 రు పట్టా సర్వే నె 360 రు యు 1-01 ట్లు పూర్తిశిస్తు రూ 9-10 లు. అమీనావాల్యు రూ 1500 లు.

(2) నె 96 రు పట్టా సర్వే నె 368/2 యు 0-07 ట్లు శిస్తు రూ 0-65 లు. అమీనా వాల్యు రూ 100 లు.

(3) నె 101 రు పట్టా సర్వే నెం. 368/2బి, యు 0-43 ట్లు శిస్తు రూ. 4-21 లు, అమీనా వాల్యు రూ 500 లు.

(4) నె 101 రు పట్టా సర్వే నెం. 368/2డి యు 0-39 ట్లు శిస్తు రూ. 3-81 లు. అమీనా వాల్యు రూ 250 లు.

(5) నె 101 రు పట్టా సర్వే నె 82 రు మెట్ట యు 6-92 ట్లు శిస్తు రూ 6-78 లు అమీనా వాల్యు రూ 700 లు.

(6) నె 100 రు పట్టా సర్వే నెం. 369 మెట్ట యు 0-16 ట్లు బావిలో ¼ భాగం శిస్తు రూ. 0-20 అమీనావాల్యు రూ. 100 లు. ఈ ఆస్తిమీద వరాదీనములులేవు.

—కె. వెంకటరత్నంనాయుడు,
వాదుల అడ్వకేటు.

రామచంద్రపురం ప్రి॥ డి॥ ము॥ కోర్టులో

O S. 176 of 69 E. P. 355 of 70

గండేటి రామకృష్ణ —వాది.
పీతల సత్తెమ్మ —ప్రతివాది

ఈ నెంబరు వారంటుసొమ్ము వసూలు నిమిత్తం ప్రతివాదిలా. ఈదిగువ షెడ్యూలు దాఖలా స్థిరాస్తిని పైకోర్టులో 19-1-1971 తేదీ వగలు 11 గం. లగాయతు బహిరంగ వేలంజరుగును.పాడదల్చుకున్నవారుపాడుకోవచ్చును. పాటషరతులు వాదిఅడ్వకేటుగారివద్దగాని, కోర్టు నాజరుగారివద్దగాని చూడవచ్చును.

షెడ్యూలు: తూర్పుగోదావరిజిల్లా రామచంద్రపురం సబు డి. లో చేరిన రామచంద్రపురం గ్రామం కాలాకు జె. డి. కి సంపూర్ణ హక్కుభుక్తములుగల నివేశన స్థలం అర్. ఎస్. నెం. 480/1 ఎ 0-5½ ట్లకు హద్దులు, కొలతలు: [తూ] మీ. 24-07 రాజవీధి, [ప] మీ. 27-72 డిటో [ఉ] మీ. 44-18 పైలా అప్పలస్వామి యిల్లు [ద] మీ. 35-55 పట్టిసూటి రామన్న స్థలం సదరు హద్దులమధ్యస్థమైన నివేశన స్థలం అందలి తాటియాకులయిల్లు తల్పులు ద్వారబంధములు, పైవృక్షోజహ. వాది కిమ్మతు (కనబారి లోబడి) రూ 500 లు. అమీనా కిమ్మత్తు రూ 2500 లు.

—వెన్నెటి వీరభద్రరాజు, అడ్వకేటు

జమీన్‌రైతు

శ్రీ సాధారణ మార్గశిర శుద్ధ చతుర్దశి శుక్రవారం 11-12-70

లక్నో ఎ. ఐ. సి. సి.

లక్నోలో జరిగిన ప్రతిపక్ష కాంగ్రెస్ సమావేశం సాహసోపేతమైన నిర్ణయాలనే చేసింది. శక్తి పుడిగినవారిక్రింద హేళన చేయబడుతుండిన వృద్ధకాంగ్రెస్ నాయకులు, క్లిష్ట పరిస్థితుల్లో కొండగా నిలబడి దారి చూపగలిగిన శక్తిసంపన్నులుగా రుజువుచేసుకున్నారు. ప్రతిపక్షకాంగ్రెస్ కొత్తదారిలో లక్నోలో వేసింది మొదటి అడుగే. ఈ ప్రయోగం విజయవంత మవుతుందో, విఫలమవుతుందో చూడవలసివుంది. దేశభవిష్యత్తు ఈ ప్రయోగ ఫలితాలమీద ఆధారపడి వుంటుంది.

కమ్యూనిస్టేతర ప్రజాస్వామిక పార్టీలతో పొత్తు పెట్టుకోవాలని అనుమోపాలక్రితం ప్రతిపక్షకాంగ్రెస్ తీర్మానించినపుడు, తనపార్టీలోనే పెద్ద వ్యతిరేకత వచ్చింది; సిండికేట్ చీలిపోతుందా అనిపించింది. కాని నాయకత్వం కొందరపడి ప్రతిష్టంభన కల్గించకుండా, అనుయాయుల అభిప్రాయాలను కించపరచకుండా, ఎవరినీ దూరం చేసుకోకుండ, అనుకూల వాతావరణం ఫలిగేవరకు వేచివుండి, తమ నిర్ణయానికి పార్టీ ఆమోదముద్ర వేయించుకోగలిగారు. లక్నోలో నాయకుల ప్రజ్ఞ చూచినపుడు కాంగ్రెస్ పాత రోజులు జ్ఞప్తికి వచ్చాయి. ఇంత చాకచక్యంగా, స్థిరంగా వ్యవహరించగలిగిన నాయకులు అభినందనీయులు.

స్వతంత్రపార్టీ, జనసంఘాలతో పొత్తుకు ప్రతిపక్ష కాంగ్రెస్‌లోనే వ్యతిరేకత వచ్చింది. పార్లమెంటులో ప్రతిపక్ష కాంగ్రెస్ నాయకుడు డాక్టర్ రామ్ సుభాగ్‌సింగు నుండే వ్యతిరేకత వచ్చింది. గుజరాత్ మంత్రులిద్దరు, యు. పి. సభ్యులు కొందరూ ఈ ప్రతిపాదనను వ్యతిరేకించారు. రామ్ సుభాగ్ సింగుగారి అభిప్రాయం, ప్రతిపక్ష కాంగ్రెస్ తన కాళ్ళమీద తాను నిలబడి స్వతంత్రంగా ఎన్నికలను ఎదుర్కోగల శక్తిసంపన్నంగా వున్నదని, ఇతర పార్టీలతో పొత్తు అవసరమని ఆయన అభిప్రాయం. జనసంఘం, స్వతంత్ర పార్టీలతో సమోఖ్యతవల్ల, కాంగ్రెస్ ఆశయాదర్శాలు నిరుకారిపోగలవేమోనని కొందరి సభ్యుల భయం. కాని ఇందిరా గాంధీ విషయంలో, ఆమె విధానాల విషయంలో అభిప్రాయ భేదాలులేవు. నిజలింగప్ప, మొరార్జీ ప్రభృతులందరికంటే ఓకే ఎక్కువగా ప్రధాని విధానాలను దుయ్యబట్టారు. నాలుగువందలాభిల్లరమంది పాల్గొన్న ఈ ఎ. ఐ. సి. సి. సమావేశంలో, పొత్తును వ్యతిరేకించింది ఎనిమ్మిదుగురు, కాకుంటే పదహారుమంది. ఇక్కడ సంఖ్యకాదు ముఖ్యం; ఆ పదహారుమందినికూడా పార్టీ విధానానికి తెచ్చుకోవడం అవసరం.

రామసుభాగ్‌సింగ్ ప్రతిపక్ష కాంగ్రెస్ బలం విషయంలో పొరపాటు పడుతున్నారు. 1967 లో కాంగ్రెస్ సమైక్యంగా వున్నప్పుడే చాలరాష్ట్రాలను పోగొట్టుకున్నది; పార్లమెంటులో అస్తుబిస్తు బలంతో అధికారానికి రాగలిగింది. అటువంటప్పుడు, తన కాంగ్రెస్ స్వతంత్రంగానిల్చిగెల్చుకోగలదని రామసుభాగ్ సింగ్ భావించడం భ్రమేఅవుతుంది. అదీకాక, గతఎన్నికల్లో ప్రతిపక్షపార్టీలు సర్దుకొని సమైక్యంగా పోటీచేసినందువల్ల కొన్నిచోట్ల అధికారానికి రాగలిగాయి. ఈ అనుభవాన్ని సింగ్‌గారు మరచిపోయినట్లున్నారు. ఏమైనా ఈ పరిస్థితుల్లో ప్రతిపక్షకాంగ్రెస్ లక్నోలో తీసుకున్న నిర్ణయం విధిలేనిదని మా అభిప్రాయం.

కాంగ్రెస్‌పార్టీ జనసంఘం, స్వతంత్రపార్టీలతో పెత్తుపెట్టుకోవడం అపచారమేమీ కాదుకాని; ఆ పరిస్థితి గంగడం అనందించదగిన విషయంకూడా కాదు. కాని శ్రీమతి ఇందిరాగాంధీ ఆ పరిస్థితి కల్గించింది. ఆమె విధానాలు దుందుడుకుతనంగా వున్నాయి. ఆమె వైఖరి చపలచిత్తంగావుంది. క్షణంలో ఏమిచేస్తుందో తెలియకుండా వుంది. దేశాన్ని ఎక్కడ ముంచుతుందోననేభయం తీవ్రంగావుంది. ఈమెచేతిలో దేశానికి భద్రతవున్నదా అనే సందేహంవుంది. స్వీయాధికార సంరక్షణకు సామాన్య నీతినియమాలనుకూడా ఆమె పాటించదనే అభిప్రాయం నాటుకొని పోయింది ప్రెసిడెంటు ఎన్నిక మొదలు, పశ్చిమ బెంగాల్ విషాదస్థితి వరకు ఆమెధోరణి, ఆమెపాత్ర ప్రతి ఒక్కరికి ఆందోళన కల్గించింది. పాత కాంగ్రెస్ నాయకులమీద పూర్వంలేని అభిమానం కల్గించడన్నా, ఇతర ప్రజాస్వామ్య పార్టీలతో పొత్తుకు ప్రజాభిప్రాయం సుముఖంగా వున్నదన్నా ఇందిరాగాంధీ తొందరపాటుతనమేకాని, వేరుకాదు. అందువల్లనే కమ్యూనిస్టుల పలుకుబడి పెరగకుండుటకు ప్రజాస్వామ్య పార్టీల కలయిక అవసరమవుతున్నది. ఇందిరాగాంధీమీదద్వేషం, కొత్త కాంగ్రెస్‌పట్ల విముఖతకాదు, పాత కాంగ్రెస్ మీద అభిమానమూకాదు– దేశమంతా పశ్చిమబెంగాల్ కాగూడదనే గాఢాభిప్రాయమే, ఈ పొత్తుపట్ల ప్రజాభిప్రాయం సుముఖంగా వుండడానికి కారణం. అందువల్లే లక్నో ఏ. ఐ సి సి నిర్ణయంపట్ల దేశప్రజలు హర్షం వ్యక్తపరుస్తున్నారు.

ప్రజాస్వామిక పార్టీలతో పొత్తుకు నిర్ణయించిన ప్రతిపక్ష కాంగ్రెస్‌మీద, దానిని ప్రయోజనకరము, ప్రచారంజకము గావించుటలో మితిమీరినభారం పడింది. 'ప్రజాస్వామ్యాన్ని రక్షించండి' అనే నినాదమే ప్రజలకు సంతృప్తిని కల్గించబోదు. దానికితోడు ప్రజాజీవితం, అందులో పేద మధ్యతరగతివారి జీవితాలు సుఖవంతమగుటకు, కనీసం బాధామయంకాకుండుటకైనా చిత్తశుద్ధితో కృషి సల్పవలసివున్నది. నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, ధరలపెరుగుదల, అస్తవ్యస్తంగా వున్న ఇతర పరిస్థితులను ప్రతిపక్ష కాంగ్రెస్ గుర్తించింది. సోషలిజం నినాదంతో ప్రజలను భ్రమింపచేయడము, వారిలో అనవసర ఆశలు కల్పించడము, అలజడిని కల్గించడము మంచిదికాదు. అధికార కాంగ్రెస్‌వారి సోషలిజం రాజకీయ ప్రాబల్యానికి, అధికార పరిరక్షణకు ఒడిదుడుకులుగా వుపయోగ పెట్టుకోబడుతున్నది. ఆ నినాదం విషయంలో ప్రతిపక్ష కాంగ్రెస్‌కూటమి పోటీపడవలసిన అవసరంలేదు; పోటీ పడకూడదుకూడా. వాస్తవిక దృష్టితో ప్రజాసంక్షేమానికి అవసరమైన ఆచరణ సాధ్యమైన విధానాలను, సంస్కరణలను అమలు జరుపుటకు ప్రయత్నించాలె. చెప్పింది చేయగలగడం ముఖ్యం. నీతివంతమైన, అతి సామాన్యునికి సైతం న్యాయంకలిగించే నిష్పాక్షిక పరిపాలనను ప్రసాదించాలె. శాంతిభద్రతలకు లోటులేకుండాచూడాలె. తమకు న్యాయం కలుగగలదనే విశ్వాసాన్ని అన్నివర్గాల ప్రజలలో కల్గించాలె. దీనిమీదనే ప్రతిపక్ష కాంగ్రెస్‌కూటమి భవిష్యత్తు ఆధారపడి వుంటుంది.

జనవాణి

సోమశిల–

మెట్టతాలూకాలకు తర్వాత విస్తరింపబడుతుందనడం జరగనిపని!

సోమశిల ప్రాజెక్టుకొరకై మన జిల్లా నాయకులు ప్రస్తుతము చేయు ప్రయత్నములు విని చాలా సంతోషించినాము. యీ ప్రాజెక్టు యిప్పటిదికాదు. 1871 నాటికే దీనివివరములు మద్రాసు యిరిగేషన్ కంపెనీ అనేవారిచే సేకరించబడి, ఆర్థిక లోపము అనే కారణముతో అప్పటి బ్రిటీషు ప్రభుత్వము దీనిని ప్రారంభించలేదు. ఈ విషయము అప్పటి నెల్లూరుజిల్లా కలెక్టరు శ్రీ బాస్వల్ వ్రాసిన 1871 నెల్లూరు మాన్యుయల్‌లో తెలుపబడియున్నది. కానీ, యింతవరకు దీనివిషయమై బ్రిటీషు ప్రభుత్వము కానీ ఆ తదుపరి కాంగ్రెసు ప్రభుత్వము కానీ, తలపెట్టలేదు. కాని ప్రతి ఎలక్షన్‌లో సోమశిల ప్రాజెక్టును తెగలమని మెట్టతాలూకాల ప్రజలను ప్రత్యేకించి ఆత్మకూరు, కావలితాలూకాల ప్రజలను నమ్మించడం జరుగుచున్నది. మన జిల్లాలో మెట్టతాలూకాలు వీదరికమునకు రాయలసీమ ప్రాంతమునకు ఏ మాత్రము తీసిపోవు. సోమశిల ప్రాజెక్టును గురించి యీ తాలూకాలు తరతరాలుగా కలలుకనుచున్నవి. ఈ నడిమధ్య "కావలికనుపూరు కాల్వలు" అనే ప్రాజెక్టు ప్రస్తావన వచ్చినది. ఈ ప్రాజక్టు "కావలి" పేరుతో ప్రారంభమైనప్పటికిన్ని కావలి కాలువపని పునాది రాయితోనే నిలిచిపోయినది. కనుపూరు కాల్వపని కొంతవరకు జరిగినది. మొదటి నుంచి కాంగ్రెసు అభ్యర్థులను గెలిపించిన తాలూకాలుగా వుండికూడా ఈ తాలూకాలు నిస్సహాయస్థితిలో వుండిపోయినవి. దీనికి కారణము వాటి ఆర్థికలోపము, రాజకీయ మాంద్యము అని అభిప్రాయపడవలసి వున్నది. ప్రస్తుతము తెలియుటలో యీ ప్రాజెక్టు నెల్లూరు, కోవూరు తాలూకాలకే పరిమితమగునట్లు తెలియుచున్నది. ఇది న్యాయముకాదు. నెల్లూరు, కోవూరు తాలూకాలకంటే యీ ప్రాజెక్టు తక్కిన మెట్ట తాలూకాలకే ఎక్కువ అవసరము. మీరు 4-12-70 తేదిన జమీన్‌రైతు పత్రికలో "ప్రభుత్వానికి తయారుచేయిస్తున్న నివేదికలో భవిష్యత్తులో పెంచుకొనేదానికి వీలుగా పునాదులు నిర్మింపచేయవలసిందిగా కోరుచున్నారు." అని వివరించియున్నారు. కానీ యీ తాలూకాల అనుభవమువేరు. ప్రస్తుతము యీ రెండు తాలూకాలకే పరిమితిచేయబడే యీ ప్రాజెక్టు తరువాత తక్కిన తాలూకాలకు గూడ విస్తరించబడగలదనుట జరుగనిపని. మొదటి ప్రాజెక్టురిపోర్టు తదుపరి నూరుసంవత్సరముల తరువాత కూడా ప్రస్తావనకురాని యీ తాలూకాలు మరియొక నూరుసంవత్సరములకుగూడ యీ ప్రాజెక్టు లభ్యపరచుకొనగలవనే నమ్మకములేదు. అన్నివిధముల వెనుకబడియున్న యీ తాలూకాలను గురించి నిర్లక్ష్యముచేయుట మంచిదిగాదు. నీటివసతులు కలిగించుటకు వీలుగావున్న అన్ని తాలూకాలకు ఉపయోగపడే పరిస్థితులలోనే యీ ప్రాజెక్టును తెచ్చుకొనుట శ్రేయస్కరము. అందుకుగాను అందరము కలిసి పోరాడవచ్చును. అటువంటి వసతి కలుగునంతవరకు వేచియుండుట మంచిది. ఆర్థిక రాజకీయ స్తోమతగల తాలూకాల సహాయము లేనిది దీనిని సాధించుట దుర్లభము. లేనియెడల "ముందుతిన్న అమ్మ మొగుడు ఆకలి ఎరుగడు" అనే సామెతగా తయారుకాగలదు. ఆ తరువాత సాధించుట అసాధ్యము. యీ విషయము నేనుమనస్ఫూర్తిగానమ్మి వ్రాయుచున్నాను. ఇందులో రాజకీయ కారణములు లేవు. ఇది ప్రస్తుతము నడుముబిగించి ముందుకు వచ్చిన నాయకులు ఆలోచింపదగ్గ విషయము. ప్రాంతీయభావంవదిలి అన్నితాలూకాల తరపున పోరాడవలసినపని లేని

—కొరవ 6 వ పేజీలో

నవీన్ వస్త్రాలయంలో

బొంబే డైయింగ్ మిల్స్

రకములన్నియు లభించును

మిల్లువారు నిర్ణయించిన ధరలకే అమ్మబడును

పెండ్లిండ్లకు కావలసిన అనేకరకములు కొత్తగా వచ్చివున్నవి

నవీన్ వస్త్రాలయం

ట్రంకురోడ్డు (ఫోన్: 838) నెల్లూరు

వారం...వారం...

భాషా వివాదం– నిరుద్యోగబాధ– ధరవరల పరుగు– ఇండికేట్, సిండికేట్ రాజకీయాలు

లోహియా చేసింతో వుండగా, తన అభిప్రాయాలను ఇతరులు గైకొని వాటిని సరిగా అమలు జరపక ఆ అభిప్రాయాలు కడకు అర్థరహితమయ్యేవరకు పరిస్థితి దిగజారడంచూచి, అమితంగా బాధపడే వాడు. నూత్నమైన, అపూర్వమైన భావాలు అయనకు సహజంగా వచ్చేవి. అయన ప్రవృత్తి స్వా-ఆధీనమైనది, పరాధీనమైనదికాదు. అందువలన స్వతంత్రభారత స్థితిగతులకు అనుకూలమైన నవోదయ భావాలు అయనలో ఎప్పటికప్పుడు పెల్లుబికి వస్తూవుండేవి. కాని, ఇతరులు వాటిని పూర్ణంగా జీర్ణంచేసుకోలేక, వాటిని సగం –సగం అమలుజేసి, చతికిలబడేవారు. ఆ విషాదగాధలోకి మనమిప్పుడు పోవద్దు.

లోహియా సరికొత్త భావాలలో భాషకు సంబంధించినది కొన్ని వున్నవి. ఇవి రాజా భావాలకు చుక్కెదురుగా కన్పించేవి. కాని ఉభయులు కలిసి మాట్లాడుకుని, అనాడు వారు నిర్మాణం చేయించిన కాంగ్రెస్-విరుద్ధ కూటమికి ఒక సంయుక్త పథకాన్ని భాషపై ఇచ్చివుంటే, క్రమేపీ దానినే కాంగ్రెస్‌వారుకూడా అవలంబించే వారు. ఎందువల్లనంటే భాషపై లోహియా –రాజాజీ-కతిలర వ్యాఖ్యాతలకు గల అభిప్రాయాలపై అదరం గంవారు కాంగ్రెస్ వారిలోనూ ఎందరో వుండిరి. చీటికోక ముందే కాంగ్రెస్‌వారు ప్రతిపక్షాల సంయుక్త పథకాన్ని వరిశీలించివుంటే, దేశానికంతా ఒక సమగ్రమైన భాషావథకం ఏర్పడి వుండేది.

లోహియా–రాజాజీలను కల్పడానికి ఈ రచయిత అఖరు నిమిషంలో చేసిన ప్రయత్నం సాగలేదు; లోహియా ఆ ప్రతిపాదనను గమనించి, 'స్వరాజ్య'లో అది సంపాదక లేఖావళిలో పడిందా అని ప్రశ్నించి ప్రేమతో కుశలమడిగిన తర్వాత, అయన ఎంతో కాలం జీవించలేదు. సంయుక్త సోషలిస్టపార్టీ–స్వతంత్ర–పార్టీ అనుయాయులతో ఈ రచయిత ఆ ప్రస్తావన జేసినప్పటికీ, తదుపరి దానిని కొన సాగించడం సాధ్యంకాలేదు.

కాని, ఇప్పటికైనా భాషపై ఒక అగ్గి మంటు కుదరవలసివున్నది. మన సమైక్య తకు ఇది పెద్ద నవాల్! ఉదా: కరుణానిధి–కరుత్తిరామణ సంవాదాన్ని పరీక్షించండి. తమిళం బోధనాభాషగా వుండవలెనని తమిళనాటి ముఖ్యమంత్రి అన్నాడు. ఇంగ్లీష్ బోధనాభాషగావుంటే ఉద్యోగావకాశాలెక్కడైనా రావడానికి వీలవుతుందని కామరాజ్ పక్షపు నాయకుడన్నాడు. పైగా, వంతులు, పలుకుబడి గలవాళ్ళు తమ విద్దలను ఇంగ్లీష్‌మీడియం పాఠశాలలకే పంపిస్తున్నారనికూడా అన్నాడు.

తమిళంలో చదువుకుని, అంగ్లాన్ని లైబ్రరీ భాషగా వినియోగించుకుంటే దోషం? నిజానికి అదే సరియైన పద్ధతి. తమిళంలో చదువుకున్న వాండ్లను చిన్న చూపుచూస్తే, అట్లా నూచేవారికి శిక్షించే విధానం వుండవలెనని ముఖ్యమంత్రి అన్నాడు. ఆ శిక్షించడంపై బాల గాలి దుమారం రేగింది. కొంచెం తీవ్రంగా, కఠినంగా ముఖ్యమంత్రి భాషిందాడను కుందాం. అంతకు మినహా కరుణానిధి పద్ధతిలో తప్పు కన్పించదు.

—కొరవ 11 వ పేజీలో

నెల్లూరులో ఎన్. సి. సి. దినోత్సవం

గత 22 తేది నెల్లూరులో ఎన్. సి. సి. దినోత్సవం వైభవంగా జరిగింది. అన్ని రకాల దళాలు, బాలికల దళంతోసహా, విన్యాసాలు చేస్తుంటే చూచేవారిలో పుత్సాహం పరవళ్లు తొక్కింది. మంత్రి ఆనం సంజీవరెడ్డి మంచి క్యాడెట్లకు మెడల్స్ బహూకరించారు; వందన స్వీకారం చేశారు. మంత్రిగారి ప్రక్కన వున్నవారు ఆఫీసర్ కమాండింగ్ మేజర్ వి. చంద్రమోహన్.

ఈ సందర్భంలో బహుమతి నందుకున్న క్యాడెట్లు వీరు: సీనియర్ డివిజన్; బెస్ట్ ఆల్ రౌండు క్యాడెట్లు– సి. సుధాకరరెడ్డి, వై. వీనాది శెట్టి, షేక్ ముస్తక్‌అలి అహమ్మద్, ఉద్దండయ్య,

—కొరవ 8 వ పేజీలో



దక్షిణాఫ్రికామూలంగా

ఆఫ్రికారాజ్యాల అంతర్యుద్ధం!

ప్రపంచంలోకల్లా కొన్ని రాజ్యాలు సభ్యప్రపంచంలో అవభ్యాతి పాలైనవి. అవి స్పెయిన్, పోర్చుగల్, రొడీషియా, దక్షిణాఫ్రికా. అఖరుసీమ జాత్యహంకారాన్ని ఒకనీతిగామార్చి దానిని సంపూర్ణంగా అవలంబిస్తున్నది. అందువల్ల నల్లజాతి రాజ్యాలకు దానిపైన సహజంగా ద్వేషం పెచ్చింది. స్వతంత్రంగానే ఆ రాజ్యాలు దక్షిణాఫ్రికాపై దూకుళ్ళు దూకినవని లోకం భావించింది. కాని, కొన్ని నల్లజాతి రాజ్యాల ముఖ్యులు ఆ మార్గాన్ని హర్షించలేదు. అందులో ఐవరీకోస్తా రాజ్యాధ్యక్షుడైన బాయిసి ఒకడు.

దక్షిణాఫ్రికాకు ఆయుధాలు పంపరాదనీ, దానితో దౌత్యసంబంధాలువద్దనీ, దాని విమానాలు దిగడానికి ప్రవేశాలివ్వరాదనీ అన్నందువల్ల ప్రయోజనంలేదని బాయిసి వంటివారి వాదం. కారణం?

ఏమాటకైనా చెల్లుబడి కావలెనంటే దాని వెనక శక్తి అవసరం. "మనవద్ద మనబెదిరింపును అమలు జరిపించేశక్తి లేనప్పుడు మనంబెదిరించరాదు. ఇటువంటి బెదిరింపు దక్షిణాఫ్రికా మరిన్ని ఆయుధాలను పోగుజేసుకోవడానికి ఉపయోగపడుతుంది."–అదీ బాయిసి అభిప్రాయం.

అందువలన ద. ఆఫ్రికాతో సంప్రదిస్తూనే, తమ అభిప్రాయాలు తెల్పుతూనే నల్లజాతి రాజ్యాలు కార్యసాధన జేయవలెనని బోయినా అభిమతం.

ద-ఆఫ్రికా ప్రధానికి దిక్కులనేకంవున్నవనీ, ఐనప్పటికీ అతడు నల్లరాజ్యాలను ఆదరించి వాటి భవిష్యత్తునకి శుభాకాంక్షలు తెల్పుతూవుంటే, అతడితో ముచ్చటించడం నిరాకరించగూడదని, బోయినా మతాను సారం 12 నల్లరాజ్యాలు భావిస్తున్నట్లు తెలుస్తున్నది. ఆ రాజ్యాలేవనగా (పూర్వపెంది సామ్రాజ్య భాగాలైన) బోత్సో, స్వాజీలాండ్, బోట్స్వానా, మాలావి, ఐవరీకోస్తా, అప్పర్ వోల్టా, నైగర్, దహోమీ, టోగా, గాబోన్, మదగాస్కర్, మారీషియస్.


ఈ పన్నెండింటికి తోడై ఘన సీమ రావచ్చునట. ఒకప్పుడు అత్యంతివాది ఉంక్రుమా పాలించిన సీమ ఇది. కాంగోలో దైనా వలుకుబడిలోనిదని పేరుగాంచిన భాగం ఒక ప్రత్యేక రాజ్యంగా వున్నది. అదికూడా బోయినా వాదాన్ని కాదనవట.

ఈ దోరణిని వ్యతిరేకించే ఉగ్రరాజ్యాలనేకం నల్లవిని వున్నవి. దక్షిణాఫ్రికా మూలాన విర్పడిన ఈ ఆఫ్రికా రాజ్యాల అంతర్యుద్ధం ఏ విధంగా పరిణమిస్తుందో గమనించవలసియున్నది.

లోకవృత్తం

ఇక ఖండాంతరం వెళదామా? యూరప్‌లో పశ్చిమభాగాన కమ్యూనిజం బౌర్జువ్యపూరితంగా మిమి చేయలేదు. అందువలన సాధారణమైన ప్రజాస్వామిక తంత్రాంగం ద్వారానే కమ్యూనిస్ట్ పార్టీలు ఆ ప్రాంతాన బలపడవలసివున్నవి. అందువలన, ఆ ప్రాంతపు సీమలలోని కమ్యూనిస్టు పార్టీలు ఆ విధంగానే సంచరించినవి. ఫలితం ఆశాజనకం కాదు. అనేక సీమలలో అవి గడ్డకట్టలేదు కాని, కొన్నింటిలో ఉదా: ఫ్రాన్స్, ఇటలీలలో అవి పెద్ద పార్టీ

—కొరవ 8 వ పేజీలో



వరి పండించే
వ్యవసాయదారులు

చీడలు తెగుళ్ల వలన వచ్చే నష్టాన్ని
ఆపుటకు వాడబడు

BAYER నాణ్యతగల బేయర్
క్రిమిసంహారక మందులు

4/162 (760)



వరికి వచ్చే అన్ని చీడలను
తక్కువ ఖర్చుతో బాగా
నివారించడానికి వాడండి.
ఫాలిడాల్



వరి పంట అగ్గి తెగులు
వలన నాశనం కాకుండా
వాడండి.
హినోసాన్



తెల్లకంకి తెగులు ఇతర
అన్ని చీడల నివారణకు
స్ప్రేయర్‌తో లేక మిస్టు
బ్లోయర్‌తో చల్లండి.
లెబేసిడ్

ఎప్పుడునూ ఫాలిడాల్, హినోసాన్, లెబేసిడ్‌లను
వాటి ప్రతి ప్యాక్‌తో వున్న కరపత్రాన్ని బాగా
చదివి అందులో చెప్పిన ప్రకారం వాడండి.

వరికివచ్చే అన్ని చీడలు తెగుళ్ల
నివారణకు మీరు బాగా నమ్మదగిన
ఫాలిడాల్, హినోసాన్, లెబేసిడ్
మందులను స్ప్రే చేయండి.

ఒక రిసర్చి విద్యార్థి అనుభవాలు

వెంకటగిరి సంస్థాన సరస్వతీ నిలయానికి సజీవ సమాధి!

శ్రీ కె. పురుషోత్తం ఎం.ఎ.



వెంకటగిరి సంస్థానం లైబ్రరీలో చెదలుపట్టిపోయినదిపోగా ఇంకా మిగిలివున్న అనేక తాళపత్ర గ్రంథాల్లో వొక భాగం మాత్రమే.

నెల్లూరు జిల్లాలో ఇప్పటికీ కొనసూపిరితో నిల్చివున్న వొకటిరెండు పురాతన గ్రంథాలయాల్లో వెంకటగిరి సంస్థానంవారి వున్నతభాండాగారాన్ని మొదట పేర్కొనాల్సి వుంటుంది. అయితే ఇందులో వీయే గ్రంథాలున్నాయో చూచి చెప్పినవారుగాని, లేదా ధ్రువపరచేసుకుని చెప్పగలిగినవారుగాని ఇటీవల ఎవరూ లేరనే చెప్పాలి. ఈ మధ్య ఈ గ్రంథాలయాన్ని కొంత పట్టుగానే పరికించే అవకాశం నాకు లభించింది. జమీందారైతేవారు నన్ను పూర్తిగా అదేపనిగా 'గోడ' చేయబట్టి జిజ్ఞాసువులకు కొంత అసౌకర్యంగా వుండొచ్చుననే అభిప్రాయంతో నా ఈ కొద్దిపాటి అనుభవాల్ని వివరిస్తున్నాను.

"వెంకటగిరి సంస్థానం: గోపీనాథ వెంకయ్యశాస్త్రి, ఇతరకవులు"– అనే విషయంపై ఉస్మానియా విశ్వవిద్యాలయం వారిచే పిహెచ్. డి. పరిశోధనకై నియుక్తుడనై ఇందుకు సంబంధించిన వివరాలను సేకరించవల్సి వచ్చింది. 1967 వేసవికాలమంతా ఈ పనిమీదనే వెంకటగిరిలో వుండిపోయాను. నేను మొదట అభ్యర్థించుకొన్నపుడు శ్రీ కుమారరాజాగారు కాస్త సంకోచించినా తర్వాత తమ సంస్థానం లైబ్రరీని పరిశీలించేందుకు అంగీకరించి అన్ని సదుపాయాలూ సమకూర్చారు. శ్రీ కుమారరాజాగారి సహృదయతకు ఈ సందర్భంగా కృతజ్ఞతలు చెప్పుకోవాల్సి వుంటుంది.

వెంకటగిరి వెళ్ళేముందు రెండు మూడు రోజుల్లో, మహా అయితే వారం పదిరోజుల్లో పనిపూర్తిచేసుకుని రావచ్చుననే ధీమాతో బయలుదేరాను. కాని అక్కడకు వెళ్ళి నిజస్థితి కళ్ళారా చూచినప్పుడు నా వూహ పూర్తిగా తల్లక్రిందులైంది.

సంస్థాన గ్రంథాలయం 'అస్థాన పండితుని' అధీనంలో వుంటుందట. నేనక్కడ వుండగానే గ్రంథాలయాన్ని చూపవల్సిందిగా అస్థానపండితులకు కబురుపెట్టారు. ప్రధాన రాజభవనానికి (నగరికి) దక్షిణంగా వంటశాలవుంది– దీన్నే మోదీఖానా అని కాపోలు అంటారు. ఈ ఆవరణలోనే ఒక చిన్న మేడ...

మేడపైకిపోతే రెండంకణాల వరండా. ఆ వరండాకు ఎదురుబొదురుగా రెండు పొడుగాటిగదులు. ఈ గదుల్లో వొక పేమో రికార్డాఫీసట, రెండోదేమో గ్రంథాలయ మన్నారు.

పాపం! అస్థాన పండితులవారికి అగ్రంథాలయం అనబడే గదితలుపు తెరవడానికే పదినిముషాలు పట్టింది. తుప్పు దీన్ని కొద్దిగా భౌతికంగా పర్శించవలసిన అవసరంవుంది. ఘమారు రెండంకణాల మెడల్చా, నాలుగంకణాల పొడవూవున్న గది లేదా హాలయిది. మొత్తం గదిఅంతకూ కలిపి వొకేవొక ఇరుకైన కిటికీ, వాకిటికి పట్టిన తాళం వొకపట్టాన వూడిరాలేదు. తాళం వూడివచ్చినా తలుపులు తెర్చుకోలేదు. శిరాతలుపు తెర్చిచూస్తే పురాతత్వశాఖవారు భూమిలోనుండి త్రవ్వి కనుగొన్న ప్రాచీన గుహామోస్తరుగా వుంది ఆ గది. అప్పటికే నా అతురతకొద్దీ దాలాపత్యాలు వేసి వేధించానేమో– ఆ పండితులవారు ఆ గ్రంథాలయం (గది) లోని గ్రంథాలతో తమకు బొత్తిగా పరిచయమేలేదని, విడాదికో రెండేళ్ళకో ఈతలుపు తెరవ్వలసిన అవసరంపడితేతప్ప తామీ పక్కికుకూడా రామని, నాకు అవసరమైన గ్రంథాలు నేనే వెతుక్కోవల్సివుంటుందని, కేటలాగు వంటిదేదీ వుండదని హెచ్చరించి, కొంచెం ధైర్యంచెప్పి తమ పన్ను చూచుకోడానికి వెళ్ళిపోయారు.

ఈ గ్రంథాలయంలోని అపురూపమైన గ్రంథసంచయంగూర్చి ముచ్చటించేముందు చెక్కతలుపులు (ఇవి నగంనగం శిథిలం.) ఈ గదిలో మొత్తం ఎనిమిదో పదో కాయ్య బీరువాలున్నాయి. గదిమధ్య అక్కడక్కడా పూర్వం ప్రాయసగాండ్లు వాడుకొనే వాలు బల్లలూ, ప్రాతపరికరాలూగాక పెద్ద నలు చదరపు బల్లలుకొన్ని. బల్లలపైనా, నేల



సర్వజ్ఞ కుమారయాచేంద్రులు

మీదా గుట్టలుగుట్టలుగా చిందరవందరగా పడివున్న వాటాకుపుస్తకాలూ, అచ్చువున్న కాలు. గోడలకు ఎత్తుగా చెక్కలు అమర్చబడి వున్నాయి. వాటిమీదకూడా తాటాకు గ్రంథాలు గుట్టలుగుట్టలుగా పడివున్నాయి.

—రేపటి 10 వ పేజీలో

రైతులోకం

కొబ్బరిచెట్టుకు గొంగళి పురుగుపీడ : నివారణ

కొబ్బరి మొక్కలపై దాడిచేయు ప్రధానమైన చీడపురుగులలో ఆకులనుతినే గొంగళి పురుగు ఒకటి. దీనిద్వారా కొబ్బరితోటలకు విపరీతమైన నష్టము సంభవిస్తూంది. గుడ్లనుండి వెలువడిన చిన్నపురుగులు కొబ్బరి ఆకుల క్రింది భాగములో గూళ్ళు ఏర్పరచుకొని వాటిలో నివసిస్తాయి. ఈ దశలో ఇవి వివరీతమైన ఆకలితో ఆకులలోని అరుపచ్చని పదార్థమును తింటాయి. దీనివలన చెట్టుకాపు బాగా తగ్గిపోతుంది. ఈవిధముగా గొంగళిపురుగు దాడిలోనైన కొబ్బరిఆకులు తడకలు అల్లుటకు, ఇళ్ళనేయుటకు పనికిరావు.

ఈ గొంగళి పురుగులు ముఖ్యముగా కొబ్బరిమొక్కలపై దాడిచేసినా; తాటి, ఈత, ఖర్జూరపు మొక్కలపైకూడా దాడి చేస్తాయి. మనదేశములో సముద్రతీర ప్రాంతపు కొబ్బరితోటలు ఈ గొంగళి పురుగుదాడికి ఎక్కువగా లోనౌతున్నాయి. బర్మా, సింహళదేశములోకూడా కొబ్బరి తోటలు వీటి దాడికి గురిఅవుతున్నాయి.

మనదేశపు పశ్చిమతీరప్రాంతపు కొబ్బరితోటలు గొంగళిపురుగు దాడికి వీడాదిపొడవునా లోనౌతున్నా, వేసవిలో, ముఖ్యముగా మార్చినుండి మేనెవరకూ మరింత ఎక్కువగా దాడిచేస్తాయి. నైఋతి ఋతుపవనములద్వారా వర్షములు ఆలస్యముగా కురిసినప్పుడు జూలైనెలలోకూడా ఇవి ఎక్కువగా వుంటాయి. వర్షములు ప్రారంభించగానే ఎక్కువ సంఖ్యలో ఇవి చచ్చిపోతాయి. కాని, నవంబరు–డిసెంబరు నెలలలో తిరిగి వీటి సంఖ్య ఎక్కువై, వీప్రిల్–మే నెలలలో కొబ్బరితోటలకు అత్యధికమైన నష్టమును కలుగజేస్తాయి.

అరికట్టు విధానము

ఈ గొంగళిపురుగులు తక్కువగా అక్కడక్కడ కనిపించినప్పుడు ఇవి పట్టిన ఆకులను కత్తిరించి,కాల్చివేయుటవలన అవి వ్యాపించకుండా అరికట్టవచ్చును.

మనదేశపు పశ్చిమతీరప్రాంతపు కొబ్బరితోటలలో చీడలను అరికట్టే అనేక రకముల మందులను వాడిచూడగా, వీటిని అరికట్టుటకు 0.2 శాతము డిడిటి బాగా పనిచేసినట్లు కనుగొనబడింది. ఈ పురుగులను వెంటనే శిథిలపడకొట్టుటకు 0.2 బిహెచ్‌సి కూడా బాగా పనిచేస్తుంది. కాని, డిడిటితో పోల్చినప్పుడు దీనిలోని విషస్వభావము ఎంతోసేపు నిలిచివుండదు. అందుచేతనే బాధితెస్తున్న ఈ చీడను నిరోధించవలసివచ్చినప్పుడు డిడిటినే ఉపయోగించుతారు. కొబ్బరితోటలో ఈ చీడ పురుగులు అక్కడక్కడ కనిపించినప్పుడు, విస్తృతముగా వ్యాపించినప్పుడు 0.2

—రేపటి 8 వ పేజీలో

వేరుశనగ పండించే వ్యవసాయదారులందరు

చీడలవలన కలిగే నష్టాన్ని ఆపండి.

సారాన్ని పీల్చే పేనుబంక మీ పైరును నిస్సత్తువ చేస్తుంది. దీనినుండి ఎక్కువ కాలం రక్షణ పొందాలంటే అనాలైన సిస్టమిక్ క్రిమిసంహారిణి

మెటాసిస్టాక్స్ వాడండి

పేనుబంక ఇతర చీడ పురుగులను నివారించడానికి

పాలిడాల్ పొడి చల్లండి.

లేదా మిశ్రమపు క్రిమిసంహారిణి

మెటాసిడ్ కాంబి పొడి వాడండి



ఎప్పుడూ మెటాసిస్టాక్స్, పాలిడాల్ పొడి, మెటాసిడ్ కాంబి పొడులను వాటి ప్రతి ప్యాక్‌లో వున్న కరపత్రాన్ని చదివి అప్లై చేయండి.

వేరుశనగ పండించే వ్యవసాయదారులు

కొమ్మును పోగొట్టుటకు బదులు వాడండి.

నాణ్యమైన బేయర్ క్రిమిసంహారక మందులు

BAYER

నాణ్యతగల బేయర్ క్రిమిసంహారకమందులు

4/202 (760)

వర్షాభావంతో ఆందోళన చెందుతున్న రైతాంగం

చెరువుల్లో నీళ్లులేవు; పెట్టినపైర్లు ఎండిపోతున్నాయి; సహాయక చర్యలకు సమితిరాజుల విజ్ఞప్తి

ప్రకృతి విద్యిలానమేదిటో ఆశ్చర్యంగా వుంటుంది. ఒకచోట అతివృష్టి, ఇంకోచోట అనావృష్టి. కాలం క్రమంగా వస్తున్నదనుకున్న సంవత్సరం, చివరకు వచ్చింది కూర్చుంటుంది. అనుకూలంగా వేదనుకున్న వీడు అనూహ్యంగా వుష్కలంగా వండుతుంది. దిగులు వేదనుకున్న వీడు, నిలువునా ముంచుతుంది. సస్యానుకూలవర్షాలుపడి పైర్లు బాగున్నాయనుకున్న సంవత్సరం రెగుళ్ళు దీడలు సంప్రాప్తమవుతాయి. అదీయిదీ కాదనుకుంటే అకాలవర్షంతో వండినపంట నేలపాలవుతుంది. ఈ విధంగా విధోఒక వైపరీత్యంతో పైర్లు వంటలు పాడుగావడం, రైతాంగం కోలుకోలేకపోవడం జరుగుతుంటుంది.

ఈ సంవత్సరం సంగతే చూడండి. వరుణదేవుడు పూర్తిగా మోసంచేశాడు. నెల్లూరుజిల్లా సంగతి తీసుకుంటే, జిల్లాలో వర్షం శేకపోయినా, పైన ఎక్కడ కురిసినా పెన్నకు నీళ్లువచ్చి డెల్టాతో ఎట్టనో వండుతుంది. కాని మెట్ట కాలాకాలలో వర్షం కురిస్తేనే వంట, లేకుంటే పస్తు.

యదార్థ పరిస్థితి వ్రాయండి!

మీ మీ ప్రాంతాలు, మీ మీ గ్రామాలలోని పైర్లు వంటల వరిస్థితులను - అతిశయోక్తులు లేకుండా - వున్నదున్నట్లు వ్రాయండి. ప్రకటిస్తాం. —సం.

సస్యానుకూలవర్షం లేనప్పుడు డెల్టాలో వండుతుందికాని, పండవలసినంత వండదు. ఈ సంవత్సరం డెల్టాలో మొలగొలుకు వీమీ బాగలేదు. చిత్త, స్వాతి, విశాఖకార్తెలో వర్షంలేకుంటే, మొలగొలుకు ఎదగదు; ఎన్నిమందులు కొట్టినా తెగుళ్లు పోవు. ఈ సంవత్సరం ఆ కార్తెల్లో చినుకే లేదు; అందువల్ల పైర్లు ఎదగలేదు, దానికి తోడుతెగుళ్ళు ముంచుకొనివున్నాయి;ఎన్ని మందులుకొట్టినా పోవడంలేదు. ఇకవర్షం కురిస్తేవంటే ఆ కొద్దిపాటివంటకూడా నష్టమవుతుంది. పిస్తులు త్రోసివేయమని, ఋణాలు వాయిదావేయమని, చౌకధియ్యం డిపోలుపెట్టమనేపరిస్థితి లేకపోయినా; అర్థ పంటకంటేఆశించేవీలులేదేమోననిపిస్తుంది. మెట్ట కాలాకాలలో మాత్రం తిండికరవు తప్పని పరిస్థితులు సాక్షాత్కరిస్తున్నాయి. ఈ సంవత్సరం సర్కారు జిల్లాలలో పుష్కలంగా పండినట్టుంది. దేశమంతా తెక్కకు తీసుకున్నా, ఈసారి ధియ్యం అంచనాలకు మించి వచ్చేట్టున్నాయి. నెల్లూరు, ఒంగోలు జిల్లాలు జ్ఞానాన్ని చవిచూడక తప్పేట్టు లేదు. డబ్బులుంటే ఆహారధాన్యాలకు

—కొరవ 12 వ పేజీలో



28 రాత్రి నెల్లూరు రోటరీక్లబ్ దిన్నరు సమావేశంలో వుపన్యసిస్తున్న శ్రీ రమేష్‌పాయ్. చిత్రంలో శ్రీమతి శాంతిపాయ్, అధ్యక్షుడు డాక్టరు నారాయణయ్య, కార్యదర్శి వి. సి. రుక్మాంగధరాగారలుకూడా వున్నారు.

నెల్లూరుజిల్లాలో రోటరీగవర్నర్ పాయ్

అనలు గవర్నరు పదవి అనేది అలాగ ళ్ళస్తనం వంటిదే అయినా వాళ్ళొచ్చినపుడు ఎంత హంగామా వుంటుందో రోటరీ గవర్నర్లొచ్చినపుడుకూడా మన రొటేరియన్లు అంత ఆర్భాటం చేస్తారు. మొన్న రోటరీ గవర్నరు శ్రీ రమేష్ పాయ్ వచ్చినపుడు మనవాళ్లుకూడా కాస్త లర్భాటమే చేశారు.

మొదట ముఖ్యమైన కార్యక్రమం–నెల్లూరు రోటరీక్లబ్బువారు దత్తతతీసుకున్న కొత్తూరుగ్రామాన్ని సందర్శించారు. రోటరీ దత్తతానంతరం కొత్తూరుకు కొత్తకళే వచ్చినట్టున్నది. అంతా చేదాసాదా నివసించే గుడిసెలే అయినా ఇప్పుడు వాళ్ళిళ్ళను పరిశుభ్రంగా వుంచుకోవడం నేర్చుకున్నారు. అప్పుడప్పుడు రోటరీ డాక్టర్లు వెళ్ళి వాళ్ళ ఆరోగ్యాన్ని పరిక్షించి తగు మందులిచ్చిరావడం జరుగుతున్నది. తమ ఇళ్ళ పెరటుల్లో కూరగాయలచెట్లు వేసుకునేందుకు విత్తనాలు–ఎరువులు సప్లయి చేసారు. కూరగాయల తోటలు వేసుకున్నారు. ఎలక్ట్రిసిటీని కూడా ఎట్టనయినా తెప్పించాలనుకుని స్తంభాలు నాటించారు కాని, ఈ సంవత్సరం బడ్జెట్టులో ఎలక్ట్రిసిటీ వచ్చినా,ఇంతకాలం అస్పత్రికిఅనుబంధంగా వచ్చినా ఇంకా ఖాళీ అయిందిగాబట్టి ఆది పిలుకాలేదు. రమేష్ పాయ్ గారు అవూరు సందర్శించి సంతృప్తిప్రకటించారు.

తర్వాత సెంట్ జోసెఫ్స్ అసుపత్రి ముందర బస్ షెల్టర్ బోవనింగు. షెల్టర్ అయితే కట్టించారుగాని దానిముందు వొంచెద్దుబళ్ళు నిలబెడ్తున్నారు! పోతే అమెరికా

మా విలేఖరి

అస్పత్రి ప్రవేశద్వారం ప్రక్కన ఆర్.ఎల్. రెడ్డిగారు పదివేల రూపాయలు ఖర్చుపెట్టి రెండు వెయిటింగ్‌హాల్సు కట్టించారు. ఇంకా కట్టడం పూర్తిగాకపోయినా రోటరీ గవర్నరుచేత దాన్ని ప్రారంభోత్సవం చేయించి అస్పత్రిలో చిన్నసభ పెట్టించారు. ఈ సందర్భంగానే 50 పీళ్ళ క్రితం చచ్చి స్వర్గాన వున్న అరేబాల లక్ష్మినర్సారెడ్డిగారు కట్టించిన కొట్లలో ప్రతిపివున్న ఈ లక్ష్మినరసారెడ్డిగారు ఎలక్ట్రిక్ దీపాలు వేయించారు. ఆశ్చర్యం 1935 లో నెల్లూరుకు ఎలక్ట్రిసిటీ

—కొరవ 11 వ పేజీలో

ఒంగోలు మెట్టప్రాంతాల్లో భీకర క్షామం

ఒంగోలుజిల్లా పొదిలి, దర్శి, కనిగిరి, కందుకూరు, మార్కాపురం వగైరా తాలూకాలలో క్షామపరిస్థితులు భీకరంగా వున్నాయని; జిల్లా కమ్యూనిస్టుకమిటీ కార్యదర్శి, పొదిలి సమితి అధ్యక్షుడు శ్రీ ఎన్. కాశిరెడ్డి వ్రాస్తున్నాడు.

1952, 56, 58 సంవత్సరాలలో ఈ ప్రాంతాలలో కరవువచ్చింది. 1965నుండి 1968 వరకు వరుసగా నాలుగుసంవత్సరాలు క్షామం. గత సంవత్సరం కొన్ని పైర్లు పండితే, అతివృష్టివల్ల కొన్ని పైర్లు దెబ్బతిన్నాయి. తిరుగా ఈ సంవత్సరం మున్నెన్నడు కనివినిఎరుగని క్షామ పరిస్థితులు వీర్భవించాయి— అంటున్నారు శ్రీ కాశిరెడ్డి.

కాశిరెడ్డిగారు ఇంకా ఇలా వివరిస్తున్నారు: జొన్న, అరుక, కొర్ర, వేరుశనగ, కంది, పెసర, ఆముదాలు తదితర మెట్టపైర్లన్ని దెబ్బతిన్నాయి. కొన్ని చెరువులక్రింద వరినాట్లు వేయనేలేదు. వేసిన చెరువులక్రింద సిరులేక కొంత, తెగుళ్లతోకొంత దెబ్బతిన్నది. అత్యధిక ప్రాంతాలలో వరిగ వేయనేలేదు. వేసిన కొద్దికూడా ఎండిపోతున్నది. ఎంతో ఖర్చు పెట్టి వేసిన పొగాకుమొక్కలు ఎండిపోతున్నది. పశువులమేతకు కొరత వీర్భవిస్తున్నది. వేలకొలది వ్యవసాయ కార్మికులు

శ్రీ కాశిరెడ్డి ప్రకటన

సామాన్యరైతులు వలసపోయారు, ఇంకా పోతూనేవున్నారు. అన్నివర్గాల ప్రజలు ఆందోళనచెందుతున్నారు. ఇక వర్షాలు పడినా పశుగ్రాసంతప్ప పండే పంటలు లేవు.

ఈ దుర్భర క్షామ పరిస్థితులు ఈ ప్రాంతానికీనాడు హఠాత్తుగా ఎర్పడినవి కావు. ఇవి క్షామానికి శాశ్వత నిలయాలైనా, గత రెండుదశాబ్దాలుగా నివారణ చర్యలేమీ తీసుకోలేదు. ఈ ప్రాంతాల క్షామ నివారణకుద్దేశింపబడిన నాగార్జున సాగర్ కాల్వల తవ్వకం పనికూడా జరగడంలేదు. ఈ ప్రాంతంలోని ఇంజనీరింగు సిబ్బందికి వేతనాలక్రింద వీటా 20 లక్షల రూపాయలు చెల్లింపబడుతున్నది; కాని నీరులులేవని, కుడికాల్వమాత్రం నిల్చివేయబడింది. 1972 కు సాగర్‌నీరు అందిస్తామన్న ప్రభుత్వం 1974కు వాయిదావేసింది. ఇప్పటికి ప్రారంభంకాని కుడికాల్వ త్రవ్వకం, పదేళ్లకైనా కాబోదని రైతులు అందోళన చెందిపోతున్నారు.

కనీసం మైనర్ ఇరిగేషన్ పనులైనా ప్రభుత్వం చేపట్టలేదు. చేపట్టిన వాటిని పూర్తిచేయలేదు. 1967, 68 సంవత్సరాలలో పొదిలి తాలూకాలో కరవు పనుల క్రింద వేమవరం, నరసాపురం, సిద్ధవరం, కాడివారిపల్లిచెరువులు మంజూరైనా పని మాత్రం ప్రారంభించలేదు. అరేళ్ళక్రితం ప్రారంభించిన తువ్వపాడు చెరువు పని పూర్తికాకముందే, ఆపివేయబడింది.

—కొరవ 11 వ పేజీలో

పొగాకురైతుల ఆందోళన

నెల్లూరు, ఒంగోలు జిల్లా పొగాకు రైతు ప్రతినిధుల సమావేశం 6 వ తేది కందుకూరులో శ్రీ బాదిన సుబ్బరావు అధ్యక్షతన జరిగింది. 300 మంది రైతులు హాజరయ్యారు.

గత మూడు నాలుగేళ్ళుగా అతివృష్టి అనావృష్టుల కారణంగా పొగాకు పంట వూర్తిగా దెబ్బతినడం; ధరలు, హార్వెస్టింగు సౌకర్యాలు సరిగా లేవందున రైతులు నష్టపడడం; ఎగ్రనేల్లో పొగాకుసాగు పొత్తుగా గిట్టుబాటు కాకపోవడం మున్నగు విషయాలనుగూర్చి పెక్కుమంది మాట్లా

—కొరవ 11 వ పేజీలో

SUDARSAN CHIT FUNDS SCF

సుదర్శన్ చిట్‌ఫండ్స్

(సుదర్శన్ ట్రేడింగు కంపెని లిమిటెడ్‌వారిశాఖ)

రిజిష్టర్డు ఆఫీసు: కాలికట్-2.

ఇండియాలోకెల్ల పెద్ద చిట్‌ఫండ్ సంస్థ

— త్వరలో —

17/272/ఇ1 ట్రంకురోడ్డు - నెల్లూరులో

తమ బ్రాంచిని ప్రారంభిస్తున్నామని తెలుపుటకు సంతసిస్తున్నారు.

సెంట్రల్ ఆఫీసు:

సుదర్శన్ బిల్డింగ్, బ్రైట్స్‌రోడ్ - మద్రాసు-14.

జమ్మివారి లివర్‌కూర్

పిల్లల లివర్, జైవిన్ వ్యాధులకు

పిల్లల లివరు వ్యాధులకు నమ్మకమైన ఔషధము.

జమ్మివారి "లివర్‌కూర్"

★ లివరు దోషములను నివారించును.
★ ఇన్ఫెక్టివ్ హెపటైటిస్ కేసులలో ఉపయోగపడును.
★ మానిక్కువలె పనిచేయును.
★ బిడ్డలు ఎదుగుటకు, సరుకుగా వుండుటకు తోడ్పడును.

వివరములకు క్రిందివారికి వ్రాయండి:—

జమ్మి వెంకటరమణయ్య అండ్ సన్సు

1-8-522/18ఎ. చిక్కడపల్లి (స్వరాజ్ హోటలు వెనుక)

ముషీరాబాద్ (పోస్టు) హైదరాబాద్-20 (ఆం. ప్ర.)

జమ్మివారి క్రింది ఔషధములను వాడండి:

మిల్క్ ఆఫ్ మెగ్నీషియా: గ్యాసునుపోగొట్టి సుఖవిరేచనమునిస్తుంది.

హూకో: కక్కాయి దగ్గులకు.

న్యూట్రిటోన్: అరలిని పెంపొందించి, వీర్యశక్తినిచ్చు టానిక్.


తయారుచేయువారు:- జమ్మి ఫార్మాస్యూటికల్ ఫ్యాక్టరీ-మద్రాసు-26.

నెల్లూరు వుబ్బలట్లకు వినోదకుడు

మరణాలు

విజవలూరు కళాశాల దాత శ్రీ పొన్నలూరు రామచంద్రారెడ్డి 10 వేది రాత్రి మద్రాసులోని ఒక నర్సింగ్‌హోంలో మరణించారు. రామచంద్రారెడ్డిగారు పక్షవాతంతో గతకొంతకాలంగా అస్వస్థులుగా వుంటున్నారు. వారివయస్సు 58 సంవత్సరాలు. భార్య ఇద్దరు కుమారులువున్నారు.

శ్రీ రామచంద్రారెడ్డి బహుముఖ ప్రతిభ యల పెద్దదాత. ప్రకటనలు, ప్రచారాలు లేకుండా ఎన్నోసంస్థలకు వేలు లక్షలు విరాళాలిచ్చారు. విజవలూరు కాలేజి స్థాపకుడాయన; 2 లక్షలు ఇచ్చారు. అప్పుల్లోనే హాస్పిటల్‌కు 40 వేలు, పశువు



విజవలూరు కాలేజి దాత స్వర్గీయ పొన్నలూరు రామచంద్రారెడ్డి

లాస్పత్రికి 15 వేలు, హైస్కూల్లో ఒక గదికి 6 వేలు...ఈవిధంగా ఎన్నోదానాలు చేశారు. విజవలూరు ఒక గొప్పదాతను కోల్పోయింది. వారి కుమారులు తండ్రి అస్తిపేకుండా, వదాన్యతకుకూడా వారసులు కావాలని కోరుతున్నాము. రామచంద్రారెడ్డిగారి కుటుంబానికి మా సానుభూతి.

* * *

వెంకటాచలం సమితి అధ్యక్షుడు శ్రీ రామిరెడ్డి దశరధరామరెడ్డిగారి తండ్రి శ్రీ వెంచురామరెడ్డి తన 75వ ఏట 7వేది కాలధర్మంచెందారు.

వెంచురామరెడ్డిగారు ఆడితప్పని పెద్దమనిషి అనిపేరు. ఈ విమర్శకుడు అయన్ను 1952 ఎన్నికల సందర్భంలో చూడడం తటస్థించింది. అయన వెజవాడ రామచంద్రారెడ్డిగారికి మాట ఇచ్చాడు; తన కొడుకు దశరధరామరెడ్డి కాంగ్రెస్‌కు, అంచే వెన్నెలకంటి రాఘవయ్యగారికి, పని చేస్తున్నాడు. వెంచురామరెడ్డిపెద్ద ఎన్నో పత్తిడులు వచ్చాయి; నిబ్బరంగా నిశ్చలంగా ఒంటరిగా రామచంద్రారెడ్డిగారికే చేశాడాయన ధాన్యానికి కంట్రోలువుండి, వీకట్లో రెట్టింపుధర అమ్ముతుండిన రోజుల్లో, అధికధరకు ప్రలోభపడకుండా, ప్రతి గింజ కంట్రోలు ధరకు అమ్మిన నిజాయితీ పరుడాయన. పార్టీలు వివాదాలు, ఈర్ష్యలు అసూయలు వీమీలేకుండా, అజాత శత్రువుగా గౌరవం పొందిన వ్యక్తి అయన. 'జమీందారైతు' స్థాపనాది పాపకుడు; కార్డు పోకముందే చందా చెల్లిస్తుండిన అదర్శ చందాదారుడు.

తండ్రిని కోల్పోయిన దశరథ్యకు, వారి సన్నిహిత బంధువులకు మా సానుభూతి తెలియజేస్తున్నాము.

* * *

కుల్లూరుపాసి, ప్రౌఢకవి శ్రీధరిమడుగు కామయ్య 4 వేది దివంగతుడైనాడు. కామయ్యగారి 'భారవి' కావ్యం ప్రసిద్ధి పొందింది. కామయ్యగారి కవిత్వం సహజంగా సుందరంగా గంభీరంగా వుంటుంది.

సోమశిల– శాసనసభలో ప్రశ్నోత్తరావళి

సోమశిల విషయం శాసనసభలో ప్రస్తావనకు వచ్చింది. వెజవాడ పాపిరెడ్డిగారడిగారు: సోమశిల నిర్మాణాన్ని ఎవ్వరు ప్యారంటిస్తారు? దానికయ్యే ఖర్చెంత? ఎవ్వరు పూర్తి అవుతుంది? అదనంగా ఎన్ని ఎకరాలు ఆయకట్టుక్రిందకొస్తుంది? డ్యాం ఎత్తు ఎంత? గూడూరు, సూళ్లూరుపేట, వెంకటగిరి, రాపూరు, ఆత్మకూరు, కావలి తాలూకాలు ఈ స్కీము లో చేర్చబడినాయా? –ఇవి పాపిరెడ్డిగారి ప్రశ్నలు. వీటన్నిటికి ఇరిగేషన్ మంత్రి శ్రీ సిద్ధారెడ్డి గారి జవాబు ఒక్కటే - ఇది ఇన్వెస్టిగేషన్‌లో వుంది; అది పూర్తికానిదే ఏ వివరము చెప్పలేము– ఇదీ అయన జవాబు.

రావిపాటి మహానంద, అన్నదాత మాధవరావు, ధనెంకుల నరసింహం, స్వర్ణ వేమయ్య, సి. వి. కె. రావు, ఆర్. రాఘగోపాలరెడ్డి గారలుకూడా సోమశిల విషయమై మంత్రిగారిని తగులుకున్నారు. ఉ. వ. చేర్మెన్ సోమశిలకోసం స్పెషల్ రైలులో 500 మంది రైతులను ఢిల్లీకి రాయబారం తీసుకపోతున్నారుగదా, మీరూ వారితోబోయి ప్రధానికి చెప్పకూడదా అని సిద్దారెడ్డిగారిని అడిగారు. ఇదివరకు చెప్పిచెప్పాను; మీ ప్లాను పరిమితిలో ఇరిగేషన్ క్రింద చేసుకుంటే చేసుకోండి అని చెప్పారు అని సిద్దారెడ్డిగారి జవాబు.

ప్రశ్నోత్తరావళి వివరాలు మరువారం. సిద్దారెడ్డిగారి మాటల ధోరణిచూస్తే నాలుగో ప్రణాళికలోకూడా మోక్షం వున్నట్లులేదు. రేబాల దశరధరామరెడ్డి, పెళ్లకూరు రామచంద్రారెడ్డిగారలు ఢిల్లీలో కె ఎల్. రావు గారిని కలసుకుంటే, మీరు రాష్ట్రప్రభుత్వం చేత 'యస్'అనిపించండి; మేమూ 'యస్' అంటాం; రాష్ట్ర ప్రభుత్వ అనుమతి పొందకుండా, ఢిల్లీకి రాయబారం రావడం దండగ అన్నారట. సిద్దారెడ్డిగారు శాసనసభలో చెప్పినదానికి, ఇన్వెస్టిగేషన్ వృత్తరువులకు వ్యత్యాసమున్నదంటారు. సోమశిలకు పట్టినతిప్పలు చూస్తుంటే విచారమేస్తుంది. సోమశిల రాయబారం వారు ముందు హైదరాబాదులో అన్ని వివరాలు తెల్సుకోవడం మంచిది.

శ్రీ గోయల్

స్టేట్‌బ్యాంకి డిప్యూటీ సెక్రెటరీ, ట్రెజరరు అయిన శ్రీ ఆర్. పి. గోయల్ నెల్లూరు, గూడూరులను సందర్శించారు. నెల్లూరులో లయన్సుపారిశ్రామికులు– అభ్యుదయ కర్షకులు ఆర్. ఎల్. రెడ్డిగారి అధ్యక్షతన ఒక సమావేశం జరిపి అయన్ను కలసుకొని, సాధకబాధకాలు వివరించుకున్నారు. ఉ. వ. చేర్మెన్ సోమశిలకు, విద్యుచ్ఛక్తికి స్టేట్‌బ్యాంకి సహాయాన్ని కోరారు. గోయల్‌గారు లౌక్యంకుండా మాట్లాడారు– ఒక్క సోమశిల విషయంలో తప్ప, ఇంక ఏ విషయంలోనూ 'కమిట్' కాలేదు; అడిగినవారిని అసంతృప్తి పరచలేదు. సోమశిల కు మాత్రం సహాయపడడం సాధ్యంకాదని చెప్పివేశారు.

నెల్లూరు బజారు

మొలగొలుకులు	పుట్టి	670-00
జి. ఇ. వి. 24		510-00
దొంగనంబర్లు	,,	510-00
సజ్జలు (దేశ, హైబ్రిడ్)		560-00
రాగులు	,,	690-00

టి. వి. యస్. శర్మ

(మొదటిపేజీ కొరవ)

చిత్రం (టాకీ) వాంది నుండీ నాకున్న సంబంధం– అది నాకుంచె చేసిన భాగ్యం. అప్పటినుండి శ్రీ శర్మగారు నూరు చిత్రాలకుపైగా కళాదర్శకత్వం వహించి వుంటారు. మొన్న మొన్నటివరకు చిత్రకళాదర్శకుడంటే శర్మగారనే అందరి అభిప్రాయం. ముఖ్యంగా పౌరాణిక చిత్రాల్లో, పౌరాణికపాత్రల్లో శర్మగారి ప్రజ్ఞ అసాధారణమైనవంటారు. శర్మగారు ఎంతో పేరు సంపాదించారు; నర్తనశాల ద్వారా అంతర్జాతీయ ఖ్యాతినిపొందారు; ఎందరికో గురుతుల్యులయ్యారు; అయినా ఎంతో నిగర్వంగా. నిరాడంబరంగా వుండేవారు. తాను కళాదర్శకుడయ్యేందుకు 'అనలు సినలు వునాదులు – బంగారు వునాదులు – వేసినవారు' పి. పుల్లయ్య గారని శర్మగారంటారు. హరిశ్చంద్రుని కిరీటం నేర్పినవారు (1935 లో) కాజురావ్ పెయింటర్ అని, తాను సెట్స్ వేయడం మొదట నేర్పుకున్నది గణపతిరావు వద్ద అని; తాను 'స్వంతంగా స్వతంత్ర హోదాలో' కళాదర్శకత్వం వహించింది శ్రీరామ ఫిలింవారి సతీతులసీలోనని (1936) శ్రీ శర్మ ఎంతో కృతజ్ఞతా ధోరణిలో స్మరించారు ఒక వ్యాసంలో.

"నిరంతర శ్రమ, జ్ఞానతృష్ణ, కాల్పనికశక్తి, సర్వసమగ్ర విజ్ఞానాసక్తి, పరిశీలన, పరిశోధన కళాదర్శకుని ముఖ్యాంగాల"ని శర్మగారి అభిప్రాయం. నలభై విద్య కళాతపస్సుచేసిన శ్రీ శర్మ తన పరిజ్ఞానం అల్పమని అభిప్రాయపడేవాడు. ఇంకా అధునాతన పరిజ్ఞానాన్ని సంపాదించి, తెలుగు చిత్ర కళారంగాన్ని మరింత సహజంగా సుందరంగా తీర్చిదిద్దాలని కలలుకనేవాడు. అందుకే అయనంటాడు: "అంతర్జాతీయ అవార్డు పొందాననేకాని, నేనింకా నేర్చుకోవలసింది ఎంతైనావుంది... పెద్దపెద్ద ఆర్టు డైరెక్టర్లవద్ద రంగుసెట్లు అమర్చేపద్ధతి నేర్చుకోవాలని అభిలషిస్తున్నాను. విదేశాలుసందర్శించి, మన పురాణ చిత్రాల సెట్స్‌మోడ్లులు, దుస్తులు వారి పరికరాలతో నిర్మించి, ఇచ్చట మనవనికి, అచ్చట వారి పనికి వుండగల వ్యత్యాసం పరిశీలించాలని కలలుగంటున్నాను" అన్నారు శర్మ. ఈ కలలు నెరవేరాయో లేదోకాని, శర్మగారుమాత్రం కాలగర్భంలో కలసిపోయారు.

శర్మగారికి నెల్లూరంటే మితిమీరిన అభిమానం; 'జమీందారైతు' అంటే ప్రత్యేకాభిమానం. జమీందారైతు ఉగాది సందికలకు శర్మగారు ఎన్నిసార్లు ఎన్ని ముచ్చటైన ముఖచిత్రాలు వ్రాసిచ్చారో చెప్పలేము. శర్మగారికి ఆలస్యంగా సంతానం కలిగింది. మొదటిబిడ్డ జన్మించినపుడు జమీందారైతుకు కాన్కపంపాడు. అంత ప్రేమాభిమానాలుండేవి. కనపడితే ఎంతో ఆప్యాయంగా మాట్లాడేవారు. శర్మగారి మృతితో 'జమీందారైతు' ఒక శ్రేయోభిలాషిని కోల్పోయింది. శర్మగారి కుటుంబానికి, తెలుగు చిత్రకళారంగానికి మా గాఢ సానుభూతి.

ఒంగోలు

(మొదటిపేజీ కొరవ)

హోజరైనారు. రొండా నారపరెడ్డి, ఒంగోలు ము. చే. బి. ఎల్. ఎన్. స్వామి, దాసరి వ్యకాశం, బెంజిమన్, దార్లెస్, డాక్టరు ఆశీర్వాదం ప్రభృతులంతా ప్రసంగాలు గావించారు.

కె. బిట్రగుంట కరణం

మొన్న 26 వేది కలికవాయి బిట్రగుంటలో ఒంగోలు డి. ఆర్. ఓ. శ్రీ అహమ్మద్‌అలీఖాగారు గ్రామకరణం రికార్డు తనిఖి చేసారు. ఎందుకొచ్చిందో ఆయనకు అనుమానంవేసి దిగ్గాబోహసి సర్వేనెంబరు



విద్యానగర్ రోటరీక్లబ్ అధ్యక్షుడు శ్రీ ఎ. జనార్దనరెడ్డి, రోటరీ గవర్నర్ శ్రీ రమేష్‌పాయినుండి 'డార్టర్' స్వీకరించి, అయనతో కరచాలనం చేస్తున్నాడు.

488 ఎక్కడుందో చూపించమన్నాడట. కరణంగారు తకవికలాడిపోయాడట. పోని ఈవూరి పంటచెరువుకు తూము లెన్ని అని అడిగాడట. ఎనిమిదిఅని నమాధానం చెప్పాడట (తూములుంచేది నాలుగేనట!)

వెంటనే డి. ఆర్. ఓ. గారు బార్డిమెమో ఇప్పించారట. ఈయన పిడెనిమిది సంవత్సరాలనుండి పేరుకు కరణంగా పనిజేస్తున్నాడు. ఈయన పేరుతో ఈయన సోదరులు (శీలం పెదఅప్పయ్య –వీరు ఈవూరుకు గ్రామ మున్సబుగూడా) ఆ వ్యవహారాలుకూడామాస్తుంటారట. వీరిది అనలు ఆ వూరుకాదట. సోమరాజుపల్లెగ్రామవాసులట. ఆ బార్డి మెమోతర్వాత ఏమవుతుందో చూద్దాం.

రైల్వే కేసులు శిక్షలు

కందుకూరు జుడిషియల్ ఫస్ట్‌క్లాస్ మేజిస్ట్రేటు శ్రీ వెంకన్నపంతులుగారు రైల్వేఆస్తి అక్రమస్వాధీన చట్టంక్రింద కందుకూరుతాలూకా శానమంపూడి గ్రామస్తులు మందలపు వెంకయ్య, మందలపు శ్రీరాములకు–రైల్వే డైనమోబెల్టులు దొంగిలించినందుకు వొక్కొక్కరికి రు 500 లు జరిమానా విధించారు.

జనవాణి

(2 వ పేజీకొరవ)

యెడల మెట్టతాలూకాలకు తీరనినష్టమును తలపెట్టిన స్వార్థపరులుగా పరిగణించబడుదురు. ఈ నాటికిగూడా యిప్రాజెక్టుపై మెట్టతాలూకాలు పెట్టుకున్న కొద్ది పాటి ఆశగూడ నశింపచేసిన వారగుదురు. మన జిల్లా నాయకులు విశాలహృదయులై తక్కిన మెట్టతాలూకాల తరపున గూడ పోట్లాడవలసినదిగా హృదయపూర్వకముగా కోరుచున్నాను.

నెల్లూరు. —జి. వెంకయ్యనాయుడు
బి. ఎ., బి. ఎల్.

▲

నేను నగ్జలైట్‌ను కాదు

1952 నుండి 1957 వరకు నేను భారత కమ్యూనిస్టుపార్టీ సభ్యుడుగా వుండినాను. 1957 జనరల్ ఎన్నికల తర్వాత 1967 వరకు ఏ రాజకీయపార్టీకి సంబంధంలేకుండ నా కుటుంబ విషయాలు చూసుకుంటుండినాను. 1967 ఎన్నికలలో మార్క్సిస్టు అభ్యర్థికి పనిచేశాను. తర్వాత రాజకీయరంగంలో వచ్చిన గందరగోళంలో నేను ఏ పార్టీకి చెందకుండా తటస్థంగావుంటూ; గ్రామస్థాయిలో మా గ్రామ ధనిక తూస్వామి అయిన చలమల బాలకోటారెడ్డిగారి అక్రమచర్యలకు వ్యతిరేకంగా పనిచేస్తున్నాను. నేను నగ్జలైట్‌ను కాదు, మార్క్సిస్టునుకాదు. నన్ను నగ్జలైట్‌గానో, లేక వారి అభిమానిగానో కాక, భారత పౌరుడుగానే భావించవలసిందిగా పోలీస్ అధికారులను కోరుతున్నాను.

చొక్కచర్ల. —కె. వెంకటసుబ్బయ్య.

మీ ఇష్టదైవముతో సంభాషించండి.

వివరములకు :

శ్రీ యస్. లక్ష్మినాయణ

బి. ఇ. (ఆనర్సు), ఎ. ఎం. ఐ. ఇ.
కన్సల్టింగ్ ఇంజనీరు
మచిలీపట్నం

C/o. **శ్రీ యస్. సోమయాజులు**
బి. ఇ.,
సివిల్ ఇంజనీర్,
పానల్ ఆర్కిటెక్టు (L I C.)
అపూర్వ వాల్యూయర్ (వెల్లుబాక్సు)
పాగతోట పోస్టాఫీసు ఎదుట, నెల్లూరు.
టెలిఫోన్ : 393.

తేదీలు 12 నుండి 15-12-70.

నెల్లూరుజిల్లా గ్రామ స్వరాజ్య సంఘం కందుకూరు (ఒంగోలుజిల్లా)

నెల్లూరునుండి 3వ తేది రాత్రి కాకినాడ తిరుపతి ప్యాసింజరులో 2వ క్లాసు కంపార్టుమెంటులో తిరుపతికి ప్రయాణము చేయుచుంటిని. మా ఆఫీసుకు సంబంధించిన ప్రైల్సు వగైరాకాగితాలు లెదర్ బ్యాగ్‌లో యుంచి పండుకొనినాను. గూడూరులో చూచుసరికి కన్పించలేదు. రాత్రివూట ఎవరో సదరు బ్యాగును అపహరించినారు ఎవరికైన దొరికినయెడల ఈ క్రింది అడ్రసుకు తెలిపిన లేక స్వయముగ తెచ్చియిచ్చిన వారికి బహుమతిగ రు. 25/- లు, మరియు బార్డిలం యివ్వగలము.

-జె. యస్. క్రిష్ణయ్య,

కార్యదర్శి, నెల్లూరుజిల్లా గ్రామస్వరాజ్య సంఘం, కందుకూరు, ఒంగోలుజిల్లా.

ప్రొద్దుటూరు డి॥ము॥ కోర్టులో

O. P. No. 26 of 70

నూర్ మహమ్మద్‌హుసేనీ—పిటీషనరు
నూర్ మహమ్మద్ అబ్దుల్‌షకీవ్ వగైరా
—రెస్పాండెంట్లు.

పిటీషనరుతర్ఫ న లేటు నూర్‌మహమ్మద్ ఫకురుద్దీన్ ఆంధ్ర కాటన్‌మిల్లు, మొయ్యిగనూరు, తిరుపతి కాటన్ మిల్లులలో కట్టివుండి షేర్ మొత్తములు రూ 1250 లు. రాబట్టుకొనుటకు సక్షషన్ సర్టిఫికేటు కావలెనని పిటీషన్‌తో దాఖలుచేసివున్నది. రెస్పాండెంట్లకైనా అభ్యంతరమున్న 21–12–70 తేది కోర్టుకు హాజరై తెలుపుకోవలెను. లేనంతట ఎక్‌పార్టీగా తీర్మానించబడును.

—ఎ. వెంకటరెడ్డి, అడ్వకేటు.

పల్లెల వార్తావళి

జీవచ్ఛవంగా మారిన పంచాయితీరాజ్ వ్యవస్థ!

ఎన్. సి. విమర్శ – పిడతల రంగారెడ్డి పర్యటన

కలెక్టరు కార్యక్రమం

కలెక్టరు శ్రీ ఎం. ఎస్. వీరరాఘవన్ డిసెంబరు నెల కార్యక్రమం—

10 తేది నెల్లూరు తాలూకాలోని కొన్ని గ్రామాలలో తెనుగ్ల పరిశీలన; 14 నెల్లూరు రివిన్యూఆఫీసర్ల సమావేశం; 15 వెంకటగిరి; 16 గూడూరు; 17 రాపూరు; 18 ఆత్మకూరు- ఈ అన్నిచోట్ల కరవు పరిస్థితుల పరిశీలన; 19 నెల్లూరు.

పిడతల రంగారెడ్డి

శాసనమండలి అధ్యక్షుడు శ్రీ పిడతల రంగారెడ్డి 1, 2 తేదులలో కోట, ఓడూరు, సూళ్లూరుపేట కార్యక్రమాలలో పాల్గొన్నారు. కోట సమితివారి శ్రీ శ్రీనివాసులు రెడ్డిగారి ఆహ్వానంపై శ్రీ రంగారెడ్డిగారు వచ్చారు.

1 తేది కోటసమితి కార్యాలయంలో సభ జరిగింది. శ్రీ నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి స్వాగతంచెప్తూ సమితి ప్రెసిడెంట్లగోడును వివరించారు. సమితి అధ్యక్షులు ప్రజలకు ఏమీ చెప్పలేనిస్థితి వచ్చిందని, కడకు సిబ్బందికి జీతాలు ఇవ్వలేకుండా వచ్చామని, కనీసం ఉపాధ్యాయుల బదిలీలకుకూడా అధికారాలులేవని వెలిబుచ్చారు. పంచాయితీరాజ్‌పై ప్రభుత్వం సీత కన్ను వేసిందన్నారు.

నల్లపరెడ్డి చంద్రశేఖరరెడ్డిగారు వుపన్యసిస్తూ, రంగారెడ్డిగారి హయాంలో పంచాయితీరాజ్‌శాఖ మూడుపూలు ఆరు కాయలుగా వికసించిందని; అది క్రమేణా ఆ శాఖను చేపట్టినవారి స్వభావసమర్థతలను బట్టి మారుతూ, నేడు జీవచ్ఛవంగా మారిందని విమర్శించారు. పద్మశ్రీ నేదురుమల్లి బాలకృష్ణారెడ్డికూడా మాట్లాడారు.

రంగారెడ్డిగారు ప్రసంగిస్తూ, అనధికారులు రాష్ట్రస్థాయిలో మంత్రులైనప్పుడు, జి. ప. ఛేర్మెన్లు, సమితి ప్రెసిడెంట్ల సమర్థతపై విశ్వాసముంచి, వారికి అన్ని అధికారాలు ఇచ్చినప్పుడే పంచాయితీరాజ్ వికాసం చెందగలదన్నారు. ఎక్కడో ఎప్పుడో ఎవరివల్లనో ఏదో లోటుపాటు జరిగిందని అధికారాలు తీసివేయడం తగదన్నారు. గ్రామాల్లో పంచాయితీ, పాఠశాల, సహకారసంఘం సక్రమంగా పని చేయ గలిగినప్పుడే పంచాయితీ రాజ్యం సరైన మార్గంలో నడువగలదన్నారు. సిబ్బందికి జీతాలులేని శోచనీయస్థితిని ప్రస్తావించి, శ్రీ రంగారెడ్డి, ప్రభుత్వం తగిన నిధులు చేకూర్చాలన్నారు.

రంగారెడ్డిగారు కోట సభకు ముందు వాకాడు, విద్యానగర్ సంస్థలను సందర్శించారు. 1960 లో తాను చూచినప్పటికి ఇప్పటికి పోల్చుకోలేనంత అభివృద్ధి జరిగిందని చెప్తూ, ఈ మహత్తరకృషికి బాలకృష్ణారెడ్డి - జనార్దనరెడ్డిగార్లను రంగారెడ్డిగారు అభినందించారు.

1 తేది రాత్రి శ్రీ రంగారెడ్డిగారు ఓడూరు పిది విద్యుద్దీపాల ప్రకాశోత్సవం జరిపారు. నూటికి నూరు గ్రామాలు విద్యుచ్ఛక్తి పొందిన హర్యానా, అత్యధిక గ్రామాలకు విద్యుత్ సౌకర్యాన్ని పొందిన మద్రాసు కేరళ పంజాబ్‌లతో పోల్చుకుంటే మన ఆంధ్ర ఎక్కడో అడుగున వున్నదని శ్రీ రంగారెడ్డి నిర్వేదం వ్యక్తంచేశారు. విద్యుచ్ఛక్తిని ఎక్కువగా వ్యవసాయానికి వినియోగించుకోవాలని, గ్రామాలలో పరిశ్రమలను నెలకొల్పుకుంటే విద్యుచ్ఛక్తిని విరివిగా వుపయోగించుకోవచ్చునని అన్నారు. విద్యుచ్ఛక్తిబోర్డు సభ్యత్వం పొందిన శ్రీ చంద్రశేఖరరెడ్డిని అభినందిస్తూ, యూనిట్ రేటు పెరగకుండా చూడవలసిందిగా కోరారు. యువకుడు, వుత్సాహవంతుడు చంద్రశేఖరరెడ్డి జి. ప. పాలనను 'న్యాయంగా, ఉదాత్తంగా, పక్షపాత రహితంగా' నిర్వహించాడని; జిల్లా అభివృద్ధికి ఎంతో కృషిచేశాడని ప్రశంసించారు.

చంద్రశేఖరరెడ్డిగారు సోమశిల గూడూరు డివిజనుకు తప్పక వుపయోగపడాలన్నారు. శ్రీనివాసులురెడ్డి నెల్లూరును రాయలసీమ బోర్డులో చేర్పించవలసిందిగా రంగారెడ్డిగారిని కోరారు. నెల్లూరు స్పిన్నింగ్ మిల్లులోని వుద్యోగాలు కొందికేవలకే పరిమితం కాగూడదన్నాడు. శ్రీయుతులు ముప్పాళ్ళ రాఘవరాజు, ఈదూరు శ్రీహరినాయుడు, ఎద్దల వేణుగోపాలరెడ్డి, తూపిలి రామరాఘవరెడ్డి గార్లుగూడా మాట్లాడారు.

ఈ సందర్భంలో శ్రీ జక్కంరెడ్డి జయరామరెడ్డిగారు 3½ ఎకరాల భూమిని ఇండ్లస్థలాలకు పేదలకు దానంచేశారు.

2 తేది వుదయం సూళ్ళూరుపేటలో రైతుసభ జరిగింది. చంద్రశేఖరరెడ్డిగారు అధ్యక్షత వహించారు. బద్దెవూడి పేరారెడ్డి, పిట్ల వెంకటసుబ్బయ్య, మారంరెడ్డి రంగారెడ్డి, నల్లపరెడ్డి శ్రీనివాసులురెడ్డి ప్రభృతులు వుపన్యసించారు.

రంగారెడ్డిగారు సమితి సమావేశంలో కూడా మాట్లాడారు.

విద్యానగర్ ఎన్. సి. సి

ఎన్. సి. సి. దినోత్సవం నేత్రపర్వంగా జరిగింది. ఆఫీసరు శ్రీ వెంకటసుబ్బయ్య టీకుటాగ్గా పెరేడ్ జరిపించారు. కళాశాల స్థాపకులు పద్మశ్రీ బాలకృష్ణారెడ్డి వందన స్వీకారంచేసి; మంచినడవడి, క్రమశిక్షణ నలవరచుకోవలసిందిగా క్యాడెట్లకు హితవు చెప్పారు.

వెంకటగిరి విశ్వోదయ

వెంకటగిరి విశ్వోదయకళాశాలవారు 29 నుండి 2 తేది వరకు నాలుగురోజుల పాటు సాంస్కృతికోత్సవాలు జరిపారు. హేమాహేమీలైన రచయితలచేత గంభీరమైన వుపన్యాసాలిప్పించారు. ఆ నాలుగు రోజులు వెంకటగిరిలో వసంతోత్సవంగా వున్నింది.

మొదటిరోజుసభకు కుమారరాజాగారు అధ్యక్షతవహిస్తూ విజ్ఞానంతోబాటు వివేకాన్ని పెంచుకొని సత్పౌరులై సంస్కృతిని కాపాడాలని విద్యార్థులకు సలహాచెప్పారు. జి. ప. ఛేర్మెన్ శ్రీ మేనకూరు గోపాకృష్ణారెడ్డి విద్యకే కాక తాలూకా అభివృద్ధికికూడా కళాశాలపాలకవర్గం చేస్తున్న కృషిని ప్రశంసించారు.

రెండవరోజు రావికొండలరావు, భూశిపాళ, చంద్రమోహన్; మూడవరోజు భుజంగరాయశర్మ, కొడవటిగంటి కుటుంబరావు, శ్రీమతి లత; నాల్గవరోజు విడవలూరు ప్రిన్సిపాల్ శ్రీ ఆర్. ఎస్. సుదర్శనంగార్లు పాల్గొని వుపన్యసించారు.

దొడ్ల సుబ్బారెడ్డి వర్ధంతి

నెరదాత దొడ్ల సుబ్బారెడ్డిగారి నాల్గవ వర్ధంతి 18 వ తేది మహమ్మదాపురంలో జరుగుతుంది. అన్నదానం, మోచర్ల రామకృష్ణ కవికి సన్మానం వగైరా కార్యక్రమం కోటంతావుంది. సుబ్బారెడ్డిగారి దాతృత్వానికి అత్యంతంగా పాత్రమైన నెల్లూర్లో వారి సంస్మరణ లేదా?

సూళ్లూరుపేట జాబు

డి. ఎం. కె. కన్వీనరు బి. ఎం. రెడ్డి, జాబు వ్రాశారు; కరపత్రాలు కొన్ని పంపారు. సూళ్లూరుపేట డి. ఎం. కె. ఇప్పుడు వెలిసిందికాదు, 1968 లోనే పుట్టి పనిచేస్తున్నది అనేదానికి దాఖలాలుగా కరపత్రాలు పంపినట్లుంది.

అవి - ఇవి

● అనంతసాగరం హైస్కూలు లెక్కల క్లబ్‌కు డాక్టరు పి. శౌరి ప్రారంభోత్సవం జరిపారు. హెడ్మాస్టరు ఎం. మహబూబ్, ఎం. రామకృష్ణారెడ్డి, బి. రంజిత్ సింగ్, టి. వెంకటయ్యగార్లు వుపన్యసించారు. సెక్రెటరీ ఎం. ఎస్. జనార్దనవర్మ వందనాలు చెప్పారు.

● 76 మంది విద్యార్థులచేత పొదుపు అకౌంట్లు ప్రారంభింప చేయడంద్వారా, కొండపి సమితివారు బాలల దినోత్సవాన్ని ప్రయోజనకరంగా జరిపారు. బి. డి. ఓ. శ్రీ థామస్ అధ్యక్షించినసభలో కె. వేణుగోపాలరావు, వై. వి. రత్నం, కుమారి సీతామహాలక్ష్మమ్మ గార్లు మాట్లాడారు. కందుకూరులో స్నేహాపేరుజెప్పి 18 మంది పేదపిల్లలకు వస్త్రదానం జరిగింది.

● కోవూరు తాలూకా దామవరం బ్రాంచిపోస్టాఫీసు సబ్ పోస్టాఫీసై; గత 23 తేది పోస్టల్ సూపరింటెండెంటు శ్రీ పి. ఎం. మస్కేరి గారిచే ప్రారంభోత్సవం జరుపబడింది.

● పాపం! నాగిరెడ్డిపల్లె ప్రాథమిక ఆరోగ్యకేంద్రం సిబ్బందికి ఆగస్టు నుండి జీతాలులేవట. ఆరోగ్యశాఖవాళ్లు నిధులు పంపక పోవడమే దీనికి కారణమట. నాలుగునెలలు జీతాలు రాకుంటే వాళ్ళు ఏమితిని బ్రతకాల? ఎట్లాపనిచేయాల? జిల్లా ఆరోగ్యశాఖాధికారి వీరి గోడు వినగలరని ఆశిస్తాము.

● కందుకూరు క్రాఫ్ట్ అండ్ ఆర్ట్స్ మాస్టర్స్ అసోసియేషన్ సమావేశం గత 29 తేది జరిగింది. శ్రీ పి. ఆదినారాయణ సమావేశ వుద్దేశ్యాన్ని వివరించారు. సంఘ అధ్యక్షుడుగ పి. తులసీరాం(పొన్నలూరు), కార్యదర్శిగ టి. ఎల్. నరసింహం (కందుకూరు) ఎన్నుకోబడినారు.

● పిడతాపోలూరులో తప్పించుకవచ్చిన ఎద్దు బకటున్నదట. కారణం-ఎ. రామసుబ్బయ్యను కలసుకోండి.

● విద్యానగర్ కళాశాల అధ్యాపకులు, విద్యార్థులు సమావేశమై, సి. వి. రామన్ మృతికి సంతాపం ప్రకటించారు.

● బుచ్చిసమితిలో 11 మంది టీచర్లను నిలువునా బదలీ చేశాడట బాలయ్య. భార్యాభర్తలనుకూడా వేరుచేశాడట. పాపిరెడ్డి మనుషులని ఈ విధంగా చేశాడని ఆరోపణ. ఎందుకు, అరణ్యరోదనం!

హైదరాబాదు లేఖ

(మొదటిపేజీకొరవ)

మాజీ రెవిన్యూమంత్రి, ప్రస్తుతం ప్రతిపక్ష నాయకుడు నూకల రామచంద్రారెడ్డిగారు ఈ బిల్లు కౌలుదార్ల రక్షణబిల్లు కాదు, భూస్వాముల రక్షణబిల్లు అన్నారు. వావిలాలగారి విషయం చెప్పనే అక్కరలేదు. విశాలాంధ్ర వస్తే తెలంగాణాలోని అభ్యుదయకరమైన భూసంస్కరణలు ఆంధ్రలోకూడా వస్తాయనుకున్న ఆశ అడియాశ అయిందని ఆయన వాపోయారు. అందరికంటే ఘనంగా వ్యంగం ఏమిటంటే బుల్లిబాబు (రాజా వత్సవాయి కృష్ణంరాజు బహదూర్) గారిది. ఆయన సోషలిజమే ప్రధాన ఆశయంగా గల అధికారకాంగ్రెస్ సభ్యుడు. ఈబిల్లును, కేవలం తాముకూడా సోషలిస్టులమేనని రుజువుచేసుకొనడానికై ప్రభుత్వం తెచ్చిందని ఆయన శాసనసభలో ఆరోపించారు– ఇందులో సోషలిజమెక్కడవుందో కనిపించక పోయినప్పటికీ, ఈ బిల్లు మూలంగా ప్రతిగ్రామంలోను ప్రతిసూర్పిడికళ్ళంలోను ఘర్షణ యుద్ధం జరుగుతుందని ఆయన హెచ్చరించారు.

బుల్లిబాబుగారు కౌలుదారీ చట్టాలను మొదటినుంచీ వ్యతిరేకిస్తూనే వున్నారు. ఆయన కమతాలపైన పరిమితులను వ్యతిరేకించారు. నిజానికి వ్యక్తిగత ఆశయం విశ్వాసం దృష్టితోచూస్తే మొత్తం కాంగ్రెస్ పార్టీలో ఆయన కంటే నిజాయితీ పరుడు మరొకరు కనిపించరు. ఒక్క బుల్లిబాబుగారే కాంగ్రెస్‌పార్టీ నుంచి ఈ బిల్లును విమర్శించినా, నిజానికి కాంగ్రెస్‌పార్టీలో అత్యధిక సంఖ్యాకులు బుల్లిబాబుగారితో ఏకీభవిస్తారు. ప్రైవేటుగా వారా విషయాన్ని ఒప్పుకుంటారుకూడా. ఐతే ఎన్నికలు వస్తున్నాయి. తామూ సోషలిస్టులమని చెప్పకొనకపోతే కాంగ్రెసులో తమకు స్థానముండదు, ప్రజలు వోట్లు ఇవ్వక పోవచ్చును. పైగా బ్రహ్మానందరెడ్డిగారు ఈ బిల్లును చట్టం చేయవలసిందేనంటున్నారు. కనుక వారుకూడా సమర్థిస్తున్నారు. ఐతే వారికి తెలుసు, చట్టం చేసినంతమాత్రాన ఏమీకాదని. అమలు చేయడం చేయించక పోవడం తమ చేతుల్లో వుందని వారి నమ్మకం.

★ ★ ★

ప్రస్తుత శాసనసభా సమావేశాల్లో కౌలుదారీబిల్లు ఒకటే ప్రధానమైన చర్చనీయాంశము. దాని ఆమోదం జరిగిన తరువాత వచ్చే వారానికి వాయిదా పడవచ్చును. ఆ తరువాత మళ్లీ యథాప్రకారం మంత్రివర్గ విస్తరణ ఎవరెవరు కొత్త మంత్రులు మొదలైన విషయాలగూర్చి ఊహాగానాలు మొదలవుతాయి.

కాంగ్రెస్ వాదుల్లోను ఇతర శాసనసభ్యుల్లోనుకూడా ఎన్నికల జ్వరం కనిపిస్తున్నది. సార్వత్రిక ఎన్నికలు సమీపిస్తున్నాయి. తమ విజయావకాశాలను పదిలపరచుకొనడమెలాగా అన్న ఆలోచన, భయం వారిలో కనిపిస్తున్నది.

ఈ భయం తెలంగాణా కాంగ్రెస్ వాదుల్లోను, ఆంధ్ర కాంగ్రెస్ వాదుల్లోను సమంగా కనిపిస్తున్నది ప్రజల్లో తమ స్థాయిని పెంచుకొనడమెలా, తమకు వ్యతిరేకులుగా వుండబోతున్నవారిని తట్టుకొనడమెలా అని వారి ఆలోచన. తెలంగాణాలో సరేసరి. తెలంగాణా ప్రజాసమితి సింహ స్వప్నంగా తయారైంది.

అందుకే ఎన్నడూ లేనిది, శాసనసభ కాంగ్రెస్ పార్టీ మొట్టమొదటిసారిగా రాష్ట్ర రాజకీయాల పరిశీలన చేయబోతున్నది. రెండురోజులు ఈ చర్చలు జరుగుతాయి.

కాంగ్రెస్‌వాదులు చేయవలసిన పరిశీలన అధ్యయనం ఆత్మపరిశీలన చాలావుందని వేరే చెప్పనక్కరలేదు.

తెలుగు ప్రజలను, తెలుగు దేశాన్ని సమైక్యంచేసిన ఖ్యాతి కీర్తి పై తరం నాయకులైన ప్రకాశం పట్టాభి దక్కించుకుంటే, ఈ తరం నాయకులు తద్భిన్నమైన ఖ్యాతినో అపఖ్యాతినో పొందవచ్చును.

యూత్ కారమ్స్ క్లబ్

కోవూరు - నెల్లూరుజిల్లా

సంక్రాంతి పండుగ సందర్భముగా జిల్లాస్థాయిలో కారమ్స్ (సింగిల్సు మరియు డబుల్స్) పోటీలు 7-1-71 తేదినుండి 18-1-71 తేదివరకు యూత్ కారమ్స్‌క్లబ్ ఆధ్వర్యమున నిర్వహించబడును. ఈ పోటీలలో చేరగోరువారు వాటికి నిర్ణయించబడిన ప్రవేశరుసుము 30-12-70 తేదిలోగా పి. చెంచురెడ్డివారికి, బ్రాంచి లైబ్రరియన్, కోవూరు చెల్లించి పోటీలకుకావలసిన వివరములను పొందవచ్చును.

ప్రవేశరుసుము:

1) కారమ్స్ సింగిల్స్ రూ. 2-00

2) కారమ్స్ డబుల్స్ రూ. 4-00

యమ్. రాజేశ్వరరావు,
సెక్రటరీ,
యూత్ కారమ్స్ క్లబ్.

అంగడికొట్లు విడివిడిగా అమ్మబడును

4 సినిమాహాల్సుకు దగ్గర, నెల్లూరు సుబేదారుపేటరోడ్డు నెం. 16/96 గల స్థలము, 4 అంగడికొట్లు 22 అంకణములు ఇంజనీరింగు, ఆటోమొబైలు సామానులు, హోటలు వ్యాపారములు జరుగుచున్న మంచి బజారులో. వివరములకు:—

పి. ఆనంద్,
58, త్యాగరాయరోడ్డు, టి. నగర్,
మద్రాసు-17.

నెల్లూరు మకాం: ఈనెల 12 నుండి 15 తేది వరకు ఆటోటనేవుండు ఉమ్మాపింటర్సు నందు కనుక్కోండి.

ముత్తుకూరు కో-ఆపరేటివ్ లోన్ అండ్ సేల్ సొసైటీ లిమిటెడ్.

నిడుగుంటపాళెంలో యీ సంఘము యొక్క ధాన్యపుగిడ్డంగులు యం 0-22 ట్లు కాలీస్థలము విక్రయించబడును. కొనదలచినవారు 15-12-70 తేది ముత్తుకూరు ఆఫీసులో, టెండరు వ్రాసియివ్వవలసినదిగా కోరడమైనది. ఇందులకు రూ. 250 దరావత్తు చెల్లించవలెను.

దువ్వూరు వీరరాఘవరెడ్డి,
ప్రెసిడెంటు.

గొల్లపల్లి గ్రామపంచాయితి టెండరు నోటీసు

ఈ దిగువనుదహరించిన పనిచేయుటకుగాను 18-12-70 తేది వుదయం 10 గం. వరకు గొల్లపల్లిపంచాయితి కార్యాలయమునందు సీలువేసిన టెండర్లు గ్రూపు ఎగ్జిక్యూటివు ఆఫీసరుగారిచే తీసికొనబడును. అదేరోజు ఉదయం 11 గంటలకు హాజరైన టెండరుదారుల సమక్షములో టెండర్లు పరిశీలించబడును. మిగత వివరములు పంచాయితి ఆఫీసు పనిచేయుకాలములో తెలుసుకొనవచ్చును.

1. గొల్లపల్లి గ్రామంలో కోదండరామస్వామి దేవాలయమువద్దనుండి పాఠశాలకు పోవు మార్గమును, మెంటా నారాయణయింటివద్దనుండి పాఠశాలవరకు గ్రావెలు రోడ్డును నిర్మించుట (మధ్యలో పంపుకో డామ్ కట్టుటతోసహా). ఎస్టిమేటు విలువ: రూ. 1600, ధరావత్తు: రూ. 80, పని పూర్తిచేయుకాలము: 3 నెలలు.

బి. వెంకటరమణయ్య,
గ్రూపు ఎగ్జిక్యూటివ్ ఆఫీసరు - కోవూరు.

చిత్తూరు డి॥ ము॥ కోర్టులో

O.E P. 158 of 70 O.S. 204 of 69

జి. వాసుదేవనాయుడు –ఎక్సు పిటీషనరు. (డిక్రీహోల్డరు)

1. షేక్ అసఫ్‌సాహెబు, 2. పి. బాషా సాహెబు —రెస్పాండెంట్లు (జె. డి. లం).

పైనెంబరు డిక్రీకాకీగాము ప్రతివాద్దు (జె. డి. లం) స్థావరసొత్తులు కోర్టువారు 21-12-70 తేదిన వేలము నిర్ణయించినారు వేలముదినము 10-30 గంటలు మొదలు వేలము జరుగును. కొనగోరువారు వేలము షరత్తులు కోర్టులో తెలుసుకొని వేలంలో పిడ్‌చేసి సొత్తులు వేలంలో ఎ ట్లొన వచ్చును. ఇందుమూలంగా తెలియచేయడమైనది.

—: షెడ్యూలు :—

చిత్తూరు తాలూకా నెం. 45, కొత్తపల్లె గ్రామంమజరా చిన్నకాంపల్లె గ్రామంలో యున్న కారకాంపల్లె గ్రామంలో ప్రతివాదులకు కాధ్యపడిన భూములు: (1) సర్కారు పుంజ సర్వే నెం. 19 య 1-97 ట్లు లేక 3-73 ఇందులో ½ భాగంలో ఎ 0-65 3/4 0-266 హె. యిందులోయున్న బావిలో ⅓ భాగం. (2) సర్కారు నంజ సర్వే నెం. 11/2ఎ య 0-10 ట్లు, 0-40 హె. (3) సర్కారు నంజ సర్వే నెం. 11/5ఎ య 0-47 ట్లు 0-190 హె.

—సి. భక్తవత్సలు, అడ్వకేటు,

కందుకూరు డి॥ ము॥ కోర్టులో

E. P. 37 of 70 O. S. 75 of 69

కావూరి కొండయ్య —వాది.

అత్తంటి వెంకటసుబ్బయ్య, అ. దిన్న బ్బి —ప్రతివాద్దు.

పై నెంబరులో ప్రతివాదులు తాలూకు జప్తుకాబడిన స్థిరాస్తిని పైకోర్టువారియిదుట 18-1-71 వేలం చేయబడును. వేలంలో పాల్గొని కొనుగోలుచేయవచ్చును-

షెడ్యూలు: 1. కందుకూరు తాలూకా దూబగుంట గ్రామంలో నె 428 రు పట్టా దాఖలా సర్వె నెం. 102/1ఎ య 0-81 ట్లు మెట్టచేను క్రయం రూ. 500.

2. దిబో గ్రామంలో నె 615 రు పట్టా సర్వె నెం. 5, ఎ 99-15 ట్లులో ఎ 6-10 ట్లు వారణాసి కండ్రిక క్రయం రూ 3000 లు.

3. దిబో గ్రా మములో నె 325 రు, పట్టాదాఖలా సర్వె నె 100 రు య 7-19 ట్లులో య 3-25 ట్లు వాగుచేను క్రయం రూ. 2000 లు.

4. దిబో గ్రా మములో నె 623 రు పట్టాదాఖలా సర్వె నెం. 4, య 178-00 లో య 4-00 లు గుండ్లవారిచేను క్రయం రూ. 1875 లు.

(2) అయిటములో య 1-56 ట్లు 14-9-68 తేదిన రూ. 3000 లకు ప్రతివాదులు మూలె క్రిష్ణయ్య వగైరాలకు పరాధీనముజేసినట్లు తెలియుచున్నది.

(3) అయిటం య 3-25 ట్లులో 0-85 ట్లు 29-3-68 తేది రూ. 8000 లకు ప్రతివాదులు ఒంగోలు-గుంటూరు డి. పొగాకు వుత్పత్తి సహకార సొసయిటీకి పెట్టినట్లు తెలియుచున్నది.

(4) అ యి టం లో య 1-50 ట్లు 24-2-65 తేదిన ప్రతివాదులు మర్రిపూడి కోటయ్యకు రూ 2500 లు పరాధీనము చేసినట్లు తెలియుచున్నది.

—పి. వి. రామరాజు, వాది అడ్వకేటు.

పసిరికలు-
-కామెర్లు
భయపడపనిలేదు
డాక్టర్ సి. రామయ్యంగార్
రంగనాయకులపేట – నెల్లూరు.

శివారెడ్డి పద్యాలు

సోమశిల రాయబారం

ఎంతమందివార్త! ఎక్కి రేపోమాపో
రైలుబండ్లో, కలసి రైతులెల్ల
హస్తినాపురాన్ని ఆక్టి వూపేస్తారు
సోమశిలను దెచ్చి చూపుతారు!

ఆ చిచ్చి సామ్రాజ్యము
చూడాలనివుంది కాని దోటుంబుందా
యీడికి రైల్లో, వుంటే
మూతొందలు ఎవరికొంపముంది తెత్తురా!

భూకామందు దలిస్తే,
తారన్నుదెంజెస్తె రైతు, తరవికలా సి
లోకము, పాలకవర్గము
అసు అలము మేసిపోదా? అది మర్యాదా?

రైతులేకపోతె రాజ్యమ్ము పూజ్యమ్ము,
రైతు బగతికెల్ల రక్షకుండు,
పైన దొరతనమ్ము వట్టించుకోబోదు
రైతుమాటదెపితె రాదుచెవికి!

వట్టండి యిందిరమ్మను
గట్టిగ, పదిమందిగూడి గలభాజేస్తే
ఎట్టైన వొవ్వుకుంటది
కట్టకడకు ఆమెమనసు కరగకపోద్దా!

సోమశిలనుగూర్చి వీమేమువ్రాశారు
అనగొలిపినారు అంతె, మేన
కూరు! సివిధంగ కొంగ్రొత్త మార్గమ్ము
ద్రొక్కినారుగారు వొక్కరేని!

ఖిల్లచేరుమేను! ధిల్లికిరాలేను,
గాందితాత రాజఘాటువద్ద
చెలిసినాడు సివువెళ్ళి యీ కవిపేర
మాలవెయ్యి ఆ సమాధిమీద.

లేగుంటపాడుపశువులాసుపత్రి

పశువులాసుపత్రి వంతానికొచ్చింది
కలిసిరాదెందు కావుదనము,
వీడికారణమ్మో వీమి సందేహమ్మో
ఆ రహస్యమేందొ అంతురాల!

మంచోడె పశుల డాక్టరు
మందిది కార్యమ్ముగూడ, మచ్చున్నదిరా
యించుక లేగనపాటికి
అంచేతనె పేరుబడ్డదాలిండ్యాలో!

కోవూరు సమితిరాజా!
యేవేవో మందివసులు యెన్నో చేస్తు
న్నావీవు చిన్నవల్లెలు
నివల్ల మరింతశోభించెదు భళిరా!

కొల్లుకుదురు సైర కొడుకు స్మృత్యర్థమ్ము
అసుపత్రికొబరు అంతొయింతొ
దానధర్మమివ్వ దామందుకొచ్చిన
ట్టిన్న, సార్థకమ్ము వున్నందుకు!

డాక్టర్ జయప్రద

అమ్మ జయప్రద! తియ్యని
కమ్మని సి జీవితాన్ని కాలరాచి ద్రె
వమ్మెంత క్రూరభర్తుడా
ముష్టరమగు దుఃఖవార్ధిముంచె నయ్యయో!

మూడుముళ్లనాటి ముచ్చట్లుమురిపాలు
తీరలేదు, ఎంత ఘోరమైన
దావునిది రామచంద్రయ్య! అర్ధాంగి
గొంతుగోసి వనితె యింతలోన!

పతులేణ్లో, సతులేణ్లో,
సుతులేణ్లో, మిత్రులేణ్లో, చుట్టాలేణ్లో
అతుకుల బొంతొకగారడి
యితిహాసము జీవితమ్ము యిది నిజమమ్మా!

డి. కె. డబ్ల్యూ. కాలేజి

అందలు ఎమ్మెస్సీలే
అందలు బంగారు ప్రతిమ లవివాహితలే
ఎందలు పాసొతారో
ముందుకుజాడాలె, నోరుమూయరాపజీ!

నెల్లూరో ఎఱ.సి.సి.

(8వ పేజి కొరవ)

టి. పార్థసారథి, వి. సరోజసిదేవి; జెస్ట్ టరన్డబాట్ క్యాడెట్లు – ఎస్. నాగరాజు, కె. చంద్రశేఖరం, ఇ. వినోద్‌కుమార్, జి. పరమేశ్వరరావు; జూనియర్ డివిజన్-సాయికుమారరెడ్డి, వి. వెంకయ్య, పుండరీకాక్షరాజు, నళినీకాంతరావు, యు. రామచంద్రరావు.

వీళ్లందరూ వివిధ కాలేజిలు, హైస్కూళ్లకు చెందినవారు.

—

రైతులోకం

(4 వ పేజీకొరవ)

శాతము డిడిటి+బిహెచ్‌సి మిశ్రమమును 50:50 నిష్పత్తిలో కలిపి చాడాలి. కొబ్బరి చెట్లు దిబిదాడిబి దివ్వముగా లోనైనప్పుడు ఆకులను కత్తిరించి, వా టి ని తగులబెట్టి వేయాలి. ఈ పురుగులు ఆకులక్రింది భాగములోని గూళ్ళలో వుండుటచే, ఈ గూళ్ళు బాగా తడియునట్లు ఆకులక్రింది భాగములో మందు చల్లాలి. దీనిని అరి కట్టుటకు 0.05 మేలాథియాన్ కూడా బాగా ఉపయోగించినట్లు కనుగొనబడింది. మేలాథియాన్‌ను ఉపయోగించుటవలన సహజముగా పంటకు ఉపయోగించే ఇతర జీవులకు, కీటకములకు హానివుండదు.

—

లోకవృత్తం

(3 వ పేజీకొరవ)

లైనవి. కాని, పవర్ మాత్రం చిటికి దూరంగానే వున్నది.

ఇదిట్టా వుండగా దక్షిణమెరికాలో గెవారా గొరిల్లా కలాపంక్యూబా నమూనా వగైరాలద్వారా ఎర్రటివారికి పవర్ వశం కావలసివుండగా గబుక్కున చిలీ అనే సీమలో అలాండే అనే మార్క్సిస్ట్ మహాశయునికి అది వశమైనది. అలాండే కమ్యూనిస్టుపార్టీ సభ్యుడుకాడు, కాకున్నా ఇంత పని జరిగింది.

అనగా పూర్వం జర్మనీలో వస్తుందనుకున్న విప్లవం రష్యాలో వచ్చినట్లుగా, యూరప్‌లో వస్తుందనుకున్న పవర్ ఎర్రటివారికి దక్షిణమెరికాలో చేతికివచ్చింది! అంతట డోలాయనం బయలుదేరింది. అకాడికి యూరప్‌లోనే అటువంటిస్థితి సంభవమేల కారాదు? అనే ప్రశ్న వచ్చింది.

ఇటలీలో ఆ ప్రశ్నకు సమాధానం దొరుకుతుందని అంటున్నారు. కమ్యూనిస్టు పార్టీని ఆ సీమలో కీ. శే. తోగ్లియాతి నిర్మించాడు. దాని ప్రభావం అయన సజీవంగా వున్నప్పటికంటె ఎక్కువైనది దానికి ముఖ్యకారణం అది కృశ్చేవ్ బాపతు-కోసిగిట్ట బాపతు లేక మావో బాపతు పార్టీగా వుండలేదు. స్వతంత్రమైన ఇటలీ కమ్యూనిస్టు పార్టీగా వ్యవహరించింది. ఎర్రటి రాజ్యాలలో యుగొస్లావియావలె ఎర్రటి పార్టీలలో ఇటలీపార్టీ స్వతంత్రంగా ఇటలీపార్టీవలె ప్రవర్తించింది.

ఇప్పుడు దీనితో సంప్రదించకుండా దేశంలోని ఇతర రాజకీయ పక్షాలేమీ చేయలేనిస్థితి వచ్చింది. దీనితో ఒకరకమైన పొత్తు గల్పుకుంటే మందిదిగదా అనే అభిప్రాయం వచ్చింది. కాని భయంలేక పోలేదు. పవర్ లేనవుడు ప్రదర్శించే ప్రజాస్వామిక చిత్రవృత్తి, పవర్ తిరిగి హస్తగతమైన తర్వాత నిలకడగా వుంటుందా, ఇటలీ రాజ్యవద్ధతి-సభ్యత మారిపోదా అనే సంశయం బాధిస్తున్నది. కాని, మనదేశంలో ఒక పెద్ద పార్టీని చీల్చినవర్గం ఎర్రటివారితో పొత్తుకు చిరి లేక పోలేదా? అట్టే ఇటలీలో అవుతుందనుకోండి. అయితే, చిలీ సీమతోబాటు, చరిత్ర భారతదేశాన్నికూడా ఈ సందర్భ వివరణలో గుర్తుకు తెచ్చుకుంటుంది.



గత 22 తేది దివంగతుడైన ప్రజాకారంజకుడైన గూడూరు డాక్టరు సుందర రామచంద్రరావు అంతిమయాత్ర– వేలాది ప్రజలతో.

ఐతే మనకూ ఇటలీకి ఒకతేడా వున్నది. అక్కడ క. పార్టీ నిజంగా బలవడి ఇతర పార్టీలను తనవైవుకు వంచకవస్తున్నది. ఇక్కడ క-పార్టీ చిలవలు పలవలైకూడా, అవలి పెద్దపార్టీ చీలిన అవకాశాన్ని అది సద్వినియోగం జేసుకున్నది; ఐనప్పటికి తనకీ పరిస్థితి కలిసి వస్తున్నది గనక దీనికి ఆ పెద్దపార్టీలోనుంచి చీలినవర్గం స్వాగతం వల్కుతున్నది; దరిమిలాన దానిని కంట్రోల్ చేయగలననే విశ్వాసం ఈ వర్గానికున్నది.

• • •

ఇందాక పడమటి యూరప్ సంగతి ప్రస్తావించాము. ఆ భాగానికి తూర్పున వున్న ఎర్రటి సీమలతో కల్సి, ఒక సమష్టి రక్షణ పథకం ఏర్పాటు కావలెనని రష్యా కోరింది. ఆకోర్కె పెల్లడియైన తదుపరి దాలకధ నడిచింది. అది ఒక 'పీడకల'గా భావించి భాయీధాయి గా వుండావని తూర్పు పడమరలవారనుకోవాలనే అభిప్రాయం ప్రబలింది.

రష్యా – పశ్చిమజర్మనీ, పోలాండ్–పశ్చిమజర్మనీ సంధిపత్రాలు శాంతికీ, సరిహద్దులకూ వ్యామకోవడంతో, తూర్పు జర్మనీ ఎర్రటి అధిపతికి అంతా అయోమయంగా తోచింది. "ఏమిటి మీరుచేసే పని, ఎర్రటి రాజ్యాల సమైక్యధోరణి గంగలో కలిసిందా? ఇందుకేనా అంచరం కలిసి జెకోస్లేమలో ప్రవర్తిందింది? అసలుకు ఎర్రటి ప్రపంచం వున్నదా, లేదా?" అని ఆయన గట్టిగా ప్రశ్నించాడు.

ఆయనను సంతృప్తి పరచడంకోసం ఆయన రాజధానిలోనే ఎర్రటి రాజ్యాలు కూడి సమైక్యభావాలను మళ్ళీ కూడబలుకొని మెళ్లినవి. సారాంశం: తూర్పుజర్మనీ సమ్మతిలేకుండా, పశ్చిమ జర్మనీతో హఠాత్తుగా ఎర్రటి రాజ్యమేదీ ఎట్టి ఒప్పందాలకు రావోదని హామీ ఇవ్వబడింది.

తూర్పుజర్మనిని ముఖ్యంగా బాధించేది బెర్లిన్ సమస్య. తూర్పు బెర్లిన్ తన రాజధాని. పశ్చిమ జర్మనీకి బాన్ రాజధానిగా వుండగా పశ్చిమబెర్లిన్‌లో మాటిమాటికి రాజకీయ సభలు–సంరంభాలు జరిపి తన మనస్థాంతికి భంగంకలిగించడమెందుకు?- బెర్లిన్‌లో గోడకట్టినా ఉపయోగం లేక పోతే ఎట్లా?- అనే ఆవేదన తూర్పుజర్మనికి కలిగింది.

ఎర్రటి కూటమి తూర్పుబెర్లిన్‌లో సమావేశమైన సమయంలోనే చెల్లటికూటమి బెల్జియం రాజధానియైన బ్రెస్సెల్స్‌లోకలిసి (కూడినవారంతా రక్షణశాఖామాత్యులు) పశ్చిమ బెర్లిన్ స్థితిని రాజకీయంగా భద్రపరచకపోతే, సమిష్టి రక్షణపథకంకోసం సంప్రదింపు కల్ల అని తేల్చింది. ఇంతలో నిగ్సన్ తన సేనలను యూరప్‌లో గట్టిగా సమీకరించి వుంచుతానని చెల్లటి రాజ్యాలకు చెల్పినాడు. అవిధంగా ఆదేశం వెల్లింది.

పరిస్థితి మహానాటకంగా వున్నది. ఐతే రష్యా నాయకులు అవివేకులేమీకారు. తక్కాలంగా తలవొగ్గి, తూర్పు జర్మనీ సోదరుణ్ణి మెడలువిరిచి ఒప్పించి కార్య సాధన చేయగలరు.

• • •

గమనించారా? సైగాన్ (దక్షిణ వీత్నాం) లో పశ్చిమత్వ సిబ్బందిలో రహస్యంగా ఎర్రటివారు చేరివున్నట్లు తెలిసింది. అమెరికన్ సేనలు, గూఢచారులు వైదొలగితే సైగాన్ అకరు కేమవుతుందోననే తాపత్రయం కొందరికి కలిగింది. సైగాన్ స్వయంశక్తిని పెంచుకోవంతవరకు ఇదేస్థితి. ఆత్మవిశ్వాసం దానికి కలిగితే, ఎర్రటిశక్తి దానిని ఏమిచేయలేదు.

• • •

పాకిస్తాన్‌లో 75 కోట్ల రూపాయల విలువగల యుద్ధసామగ్రి రహస్యంగా చేరివున్నది. ఈ సామగ్రిపై రష్యా, చైనా, జెకోసీమ, బెల్జియం, ఫ్రాన్స్ వగైరాదేశాల ముద్రలున్నవి. అనగా సమదృష్టితో ఆయారాజ్యాల యుద్ధసామగ్రి వేరగాండ్లు అడిగినవారికల్లా ఆయుధాలు సప్లయి చేశారు. కొండజాతులవారికి రహస్యంగా సప్లయిచేయడానికి వర్తకులు కొందరు అనేక విసామి విలాసాలపై ఆయుధాలను తెప్పించారని అంటున్నారు. వ్యక్తుత్వవు సంజ్ఞలేనిది ఇది సాధ్యమా అని మొలానా భాషాని, భుట్టో వంటి నాయకులు ప్రశ్నించారు.

—

అకౌంటెంటు
కావాలి
లెక్కలు, కరెస్పాండెన్సు మున్నగు నవి అంతా ఇంగ్లీషులో జరుపుటకు మంచి అనుభవంగలిగిన అకౌంటెంటు కావాలి.
ఆంధ్రా ఫార్మా
డిస్ట్రిబ్యూటర్స్,
బ్రుంకురోడ్డు – నెల్లూరు.

'శ్రీకృష్ణ విజయం'లో కొన్ని అద్భుత ఘట్టాలు

వినడానికే ఎంతో సొంపుగా వున్నాయి— చూడడానికి ఎంత గిలిగింతలుగా వుండబోతాయో!

శ్రీ ఎం. ఎస్. రెడ్డి నిర్మిస్తున్న 'శ్రీకృష్ణ విజయము' చిత్రం చాలావరకు పూర్తి అయింది. జనవరి 11 వ తేదీన విడుదల చేసేందుకు సర్వసన్నాహాలూ పూర్తిచేస్తున్నారు. ఈ చిత్రంలోని కథా భాగాలు మీకు యింతకుముందు పరిచితమైనవి కావని, కొత్తవిశేషాలెన్నో వున్నాయని యింతకుముందు తెలియచేసానుకదూ!

ఆ కొత్త విషయాలేమిటో తెలియచేయవలసింది అంటూ చాలామంది ప్రశ్నల్లో గాని, ఉత్తరాల్లోగాని నాకురాస్తున్నారు. అయితే చిత్రం ప్రొదర్శనలో ఉండగానే ఆ అంశాలను మీకుతెలియచేయటం భావ్యం కాదు కాబట్టి ఎంతఅడిగినా నేను రాయలేదు. ఇప్పుడు పూర్తి అయింది. విడుదలకు సిద్ధంగా ఉందికాబట్టి మీరు తెలుసుకోటం కూడా మంచిదే. అవసరంకూడాను.

శ్రీకృష్ణుడు దేవుడేకాదని, సాధారణ యాదవుడని నమ్మేవాడు కాలయవనుడు. అతని సోదరుడు మహోదరుడు. ఈ కాలయవనుణ్ణి శ్రీకృష్ణుడు సంహరిస్తాడు. సోదరుడు మహోదరుడు ఉగ్రుడైపోతాడు. శ్రీకృష్ణుని అంతం చూస్తానంటాడు.

ఒకనాడు మహోదరుడు ఆకాశంలో వస్తూ ఒక చిన్నారిని చూస్తాడు, భూలోకంలో. విమానాన్ని క్రిందికిదింపి అమెను చలంచరించి తొలిచూపులోనే అమెను ప్రేమిస్తాడు. అమెకూడా ప్రేమిస్తుంది. ఆ అందాలరాసిపేరు వసుంధర. అమెను పెళ్లి చేసుకుంటానంటే, నాన్నగారి సలహా అంటుందామె. ''సీ జనకుడు రాగానేచెప్పి, వెంటనే నాగృహం పావనం చెయ్యమన్నా పని. అన్నీ నేచూచుకుంటా'' అని మహోదరుడు వెళ్ళిపోతాడు.

చిత్రజగత్

కొలను బ్రహ్మానందరావు

నిజానికి—ఆ వసుంధరకు తండ్రి నారదుడు. ఆమె ఒకమాయ. మహోదరుడు వరప్రసాది కాబట్టి అతన్ని సంహరించేందుకు వసుంధర సృష్టించబడి, ఆ బాధ్యత నారదుడిపైబడింది.

నారదుడు మహోదరుడు దగ్గరికి వెళ్ళాడు. మహోదరుడు తన అభిష్టాన్ని తెలియచేయగా 'ఆ పిల్ల నిన్ను మోసగించింది.' అంటాడు. ఆమె ఎక్కడుందో వెదకి చెప్పగించే బాధ్యతనుకూడా నారదునిపైనే వేశాడు మహోదరుడు.

నారదుడు కొన్నాళ్ళకు తిరిగి మహోదరుని దర్శించి వసుంధరను శ్రీకృష్ణుడు తెత్తుకుపోయాడనిచెప్పగా 'సర్వసైన్యంతో వెళ్ళి ఆ కృష్ణుని హతమార్చి నా మనోమోహినిని రక్షించుకుంటాను' అంటాడు మహోదరుడు.

'మహోదరా! ఇలా అర్భాటంగా వెళ్లితే శ్రీకృష్ణుడు సిరాక వసిగట్టి వసుంధరను అక్కడనుండి దాటవేయవచ్చు' అంటాడు నారదుడు.

'అ దాటవేస్తాడా?'

'కాకపోతే తీసుకెళ్ళి పెళ్లాడమని సికప్పగిస్తాడా!.. ఇదిగో చూడు. నీకు దివ్యవిమానం కలదుగా. అర్ధరాత్రిపూట అంతా నిద్రలోవుండగా వెళ్ళి చడీచప్పుడు లేకుండా వసి చక్కదెట్టుకురా' అని సలహా యిచ్చాడు నారదుడు.

మహోదరుడు ఈ ఉపాయానికి సంతసించి విమానంలో బయలుదేరాడు. శ్రీకృష్ణుని అంతఃపుర ఉద్యానవనంలోకి దిగాడు. అక్కడ ఒక వృద్ధుడు విడుస్తూ కన్పిస్తాడు. మహోదరుడు ఎందుకు విడుస్తున్నావని అడుగుతాడు.

—కొరవ 10 వ పేజీలో

ప్రశ్నోత్తరావళి

దర్శకనిర్మాత లేంచెప్తారు?

మున్గురు పాఠకులు కానిన మూడు పాయింట్లను వేస్తున్నాను. ఇవి విజ్ఞాల్లోని అనుబంధాలని వారు అంటున్నారు. వీటికి సమాధానాలు చెప్పాల్సింది ఆ చిత్రాలను చూడని నేనుకారు. ఆ దర్శకులో, నిర్మాతలో వీటికి సమాధానాలు చెప్పాలి. లేదా ప్రేక్షకులు తెలివిమీరిపోతున్నారని సరిపెట్టుకోవాలి.

❶ మొగల్తూరునుండి 'మామ' అనే ఆయన ఇట్లా వ్రాస్తున్నాడు: 'రైతేరాజు'లో రాజా తన కుమార్తె (స్వర్ణ) జన్మదినోత్సవం జరుపుతూ 18 వింద్లు నిండినట్లు చెప్పారు. మరి రైతు సింగారితో మాట్లాడ్తూ 18 వింద్లు కల్సి వుండి నా వీడు చేయలేకపోయినట్లు వాపోతాడు. సింగారి కలిసేటప్పటికే రైతుబిడ్డకు పుమారు 7 సంవత్సరాలు కదా. ఇదెట్లా సాధ్యం?

❷ కనుమూరు నుండి ఎన్. ఎ. రవూఫ్ ఇట్లా అంటున్నాడు: 'కోడలుదిద్దిన కాపురం'లో దొంగలు దొంగతనం చేసివెళ్తూ చెట్లలో అద్దం వచ్చిన వాణిశ్రీని పట్టుకుని వెళ్తుండే, ఎన్టీఆర్ వాళ్ల వెంటవెళ్తూ కారులోనుంచే దర్జాగా పోలిస్టేషన్‌కు ఫోన్ చేస్తాడు. పోలిస్టేషన్‌కూ కార్‌కూ కనెక్షన్ ఎక్కడుంటుంది? మనదేం బిపాస్ దేశం అనుకున్నారా?

❸ నెల్లూరునుండి డి. చెంచయ్య ఇట్లా వ్రాస్తున్నాడు: పుటపర్తి సాయిబాబా క్రాగినట్లు, దొంగతనం చేసినట్లు, ఫోజు పెట్టుకున్నట్లు రామారావుగారు చూపించారే? మామూలు ప్రజల దగ్గరనుంచి మహా మహా సైంటిస్టులు అయన్ను పూజిస్తుంటే ఇది చూచిన తర్వాత ఎన్టీఆర్‌కు, సాయిబాబాగారికి ఏమైనా తగాదావుందా అని అనిపించడంలేదూ?

పి. కోటయ్య నెల్లూరు

ప్ర: దేవదాసు, పల్లెటూరిపిల్ల, లైలామజ్ను వగైరా సినిమాలను సరికొత్తకాపీలుతీసి రిలీజ్ చేస్తున్నారేగాని నాగయ్య నటించిన పోతన, త్యాగయ్యలకు కొత్త కాపీలుతీసి విడుదల చేయకూడదా?

జ: ఆ చిత్రాలు కొన్నవెవరో— వారికి ఆలోచన వచ్చినట్లు లేదుమరి!

ప్రశ్నోత్తరాలు

పాఠకుల ప్రశ్నలను ఈ క్రింది అడ్రసుకు పంపాలె

కొలను బ్రహ్మానందరావు,
7—నాగేశ్వరరావు రోడ్డు,
టి. నగర్, మద్రాసు—17.

ఎన్. రాజ్ కావలి

ప్ర: పూర్వం దేవదాసుగనుక ఇప్పుడువస్తే అందులోని నటనకు నాగేశ్వరరావుకు భరత్ అవార్డు వచ్చివుండేదంటాను. మీరేమంటారు?

జ: అనండి, నిజమే. రసికుడు నాగేశ్వరరావైనా అలాంటి పాత్రలున్న చిత్రాన్నైనా ఎన్నుకోవాలి.

ప్ర: ఎఱ్ఱ. టి. ఆర్, వి. సరోజ నటించిన చిత్రాల్లో ఏ చిత్రమైనా బాగా సక్సెస్ అయిందా?

జ: మీరు 'కృష్ణార్జున యుద్ధం' బాగా చూళేదా!

పి. సత్యనారాయణ విడవలూరు

ప్ర: ఇద్దరమ్మాయిలులో అక్కినేని సోదరిగా నటించిందెవరు? లోగడ మరేచిత్రంలో నైనా నటించిందా?

జ: నీరజ. ఒక అసిస్టెంట్ డైరెక్టర్ కూతురట. ఇంతకుముందెప్పుడు నేను చూడలేదు.

టి. రాజేంద్రప్రసాద్ కావలి

ప్ర: ఈమధ్య రామారావు కుళ్లుబోతువాడని జమీకాగితంలో ప్రకటించారే. అందుకు నిదర్శనాలున్నాయంటారా?

జ: రామారావు కుళ్లువాడని నేననలేదు. ఒక పాఠకుడు అలారాస్తే దానికి సమాధానం యిచ్చాను. ప్రశ్నకూడా సరిగా పదవకుండా, నన్ను మళ్ళీ ప్రశ్నిస్తే ఎట్లా?

పి. ఆదినారాయణరెడ్డి మల్లాం

ప్ర: సినిమా విడుదలైనరోజే చూడాలనే తాపత్రయమెందుకు? తర్వాతచూస్తే ఏమైనా కట్టపుతుందని సందేహమా? మొదటిరోజు మొదటి ఆటకు బ్లాక్‌లో టికెట్‌కొనైనా వెళ్ళడం ఎందుకు?

జ: దాన్నే సినిమాపిచ్చి అంటారు.

అరబ్ జాన్ కుడితిపాళెం

ప్ర: నేటి మన చిత్రనిర్మాతలు ఇతర భాషా చిత్రాలనే ఎన్నుకుని తెలుగులో నిర్మిస్తున్నారెందువల్ల?

జ: కథను గురించి ఆలోచించేశక్తి తీరిక లేకపోవుటే కారణం. పరభాషలో సక్సెస్ అయినచిత్రాన్ని తీయటమంటే-రెడీమేడ్ చట్టు వేసుకున్నట్లేకదా!

వి.ఎన్. రెడ్డి టి.పి. గూడూరు

ప్ర: ఇటీవల పొదుపు పక్షోత్సవాలు జరిగినపుడు కొత్తగా యేర్పాటైన ఒంగోలు జిల్లాకుసైతం వచ్చిన ఎన్టీఆర్ నెల్లూరుకు రాలేదేం?

జ: నెల్లూరుజిల్లాలో పొదుపు చేసేవారు లేరనుకున్నారేమో అధికారులు!

ఆర్. సుధాకర్ గూడూరు

ప్ర: దసరాబుల్లోడు రిలీజు సందర్భంగా నిర్మాత - అభిమానసంఘాలు కల్సి మొత్తం 10 వేల రూపాయలు నెల్లూరులో వుత్సవం చేస్తారనీ, 60 అడుగుల నాగేశ్వరరావు బొమ్మ చెక్కిస్తారనీ అంటున్నారు. నిజమా?

జ: చేసినా ఆశ్చర్యంలేదు. అదంతా పబ్లిసిటీకి పనికివచ్చేదే!

డి. వెంకటేశ్వరరెడ్డి కావలి

ప్ర: మీరు దాదాపు 25 సంవత్సరాలనుండి ఫిలిం జర్నలిజంలో వున్నారుకదా. చిత్రసీమలోని మరోశాఖలో నైపుణ్యం లేదా? ఎందులోనూ నటించలేదా?

జ: నేను నటించేందుకు యిక్కడికిరాలేదు. అవున్న నైపుణ్యం జర్నలిజంలోనే వున్నదనుకుంటున్నాను.

ఎం. విజయకుమార్ నెల్లూరు

ప్ర: మళ్ళీ దేవదాసు తెలుగులో నిర్మిస్తున్నారటకదా పాత దేవదాసు కథ ఈ దేవదాసు కథ వొకటేనా?

జ: కాదు.

పి. అమీన్‌ఖాన్ ఖుచ్చి

ప్ర: డి. వి. ఎస్. రాజు తీసిన గండికోట రహస్యం హిందీలో తీస్తున్నారా?

జ: తెలుగుచిత్రాన్ని హిందీలోకి డబ్ చేశారు.

భాదర్‌హుస్సేన్ కావలి

ప్ర: కొన్నూర్ బోర్డులో మాలతీచందూర్ వంటి చిత్రమగృహిణి వుండికూడా వగసాధిస్తావంటి అసభ్యనృత్యాలున్న చిత్రాలను ఎసర్టిఫికేట్‌తో విడుదల చేయడం ఘోరంకదూ?

జ: ఒక్క మాలతిమాత్రం పించేస్తుంది. ఆమె చేయగలిగింది చేస్తూనేవుంది.

ప్ర: అచ్చయిన నవలల్ని ఆధారంగా తీసుకుని నిర్మించిన చిత్రాలు నవలల్లో వున్నంత రసవత్తరంగా రూపొందలేదు. ఇందుక్కారణం?

జ: కొన్ని నవలలు చదువుకోటానికి మాత్రమే తగుంటాయి. పిక్చరైజేషన్‌కు సాధ్యంకాకపోవచ్చు. అదీగాక, మన నిర్మాతలకు ప్రేక్షకులంటే ఒక అలర్జీవుంది. వారికి యిది నచ్చుతుందో నచ్చదోనని సినిమాటిక్ అంటూ కొంత మార్చేస్తుంటారు.

టి. బాలసుబ్బారెడ్డి వింజమూరు

ప్ర: ఈరోజుల్లో ఒకచిత్రం ఫెయిల్ కావడానికి కారణం నిర్మాతా? దర్శకుడా?

జ: ఈరోజుల్లో నిర్మాత నరానరి కధతానే మద్రాసుకు వస్తున్నాడు కాబట్టి ఎక్కువ బాధ్యత నిర్మాతదే.

భానుమూర్తి పూతుకూరు

ప్ర: నటులకు మాత్రం అభిమానసంఘాలుండి నటీమణులకు లేవెందువల్ల?

జ: మనకున్నది వీరపూజమాత్రమే.

కె. ఆంజనేయులు నెల్లూరు

ప్ర: హిందీ బ్రహ్మచారిని తెలుగులోకూడా తీస్తున్నారని విన్నాను. ఎవరు? విమాకథ?

జ: ఎ. వి. ఎం. వారు తమిళంలో తీశారు. వారే తెలుగులో నాగేశ్వరరావుతో తీస్తారట.

జి. శ్రీరాములు ఆత్మకూరు

ప్ర: భారతరాయబార కార్యాలయం వారి అధీనంలోవున్న బెగజ్జెట్టిలలో వొకరైన కన్నప్ప బయటపడ్డట్లు విన్నాను. మిగతా ఇద్దరు సంగతి?

జ: మిగతా యిద్దరూ వచ్చారు. ఈనాలుగో

—కొరవ 10 వ పేజీలో

ఆత్మకూరు డి. ము. కోర్టులో

స్మాలు 113/70

గుంజవర్తి కృష్ణయ్య —వాది.
బండారు కొండయ్య —ప్రతివాది.

ఈ నంబరున వాది పై కోర్టులో ప్రతివాదిపై దావావేసియున్నందున, ప్రతివాదికి నోటీసునిమిత్తం 21-12-70 తేది వాయిదా వేయబడియున్నది. సదరు తేదీన ప్రతివాది పై కోర్టులో స్వయముగాగాని, వకీలుద్వారాగాని వుదయం 10 గంటలకు హాజరయి తనకుగల అభ్యంతరాలు తెలుపుకొనవలసినది. లేకున్న దావా పరోక్షమున తీర్మానింపబడును.

—టి. కృష్ణయ్య, వాదివకీలు

కొవ్వూరు అడిషనల్ మునిసిఫ్ కోర్టులో

S. C 813/65 E. P. 553/69

మేడూరి సత్యనారాయణమూర్తి —వాది.
సాకి దొమ్మేరు. —వాది.
2 తూర్పుగంటితాతయ్య మైనరుగా అమ్మమ్మ దాసరి వెంకమ్మ వగైరాలు —ప్రతివాది

వాదితరపు దాఖాలుచేసిన నేలం ప్రకటనః— పశ్చిమగోదావరిజిల్లా కొవ్వూరుతాలూకా కొవ్వూరు సబ్‌డివిజన్లరులో చేరిన దొమ్మేరు గ్రామం ఖాతాకు ప్రతివాదులు ఖాతాకు పాతనెం 1 వ వార్డు డోర్‌నెం 3 రు అసెస్‌మెంట్ నెం 3 రు. యిప్పటి ప్రొపెంటుగా యున్న 7 వార్డులో వున్న పాతిస్థలంన్నూ యిందులోవున్న అసెస్‌మెంట్ నెం 736 రు డోర్ నెం 23 గల కాటియాకుల యింటికి హద్దులుః—

[తూ] కంచెపూడి వెంకన్నగారి స్థలం 12 గ. [ప] రాజవీధి [ద] పెండ్యాల వెంగప్రావుగారి మూళ్ళసాల 12 గ. [ప] నందుమార్గం 12 గజములు. ఇవి హద్దులు మధ్య చ. గ. 144 లు పాతిస్థలమున్నూ, యిందులో వున్న కాటియాకులయిల్లు తల్పులు ద్వారబంధములుసహా నవరాస్తి 17-12-70 తేది వుదయం 11 గంటలు లగాయితు వేలం వేయబడును.

వాది కిమ్మతు : రూ 600-00
అమినా కిమ్మతు : రూ 600-00

—టి.బి.వి.సదాశివరావు. అడ్వకేటు.

ఆత్మకూరు డిII ముII కోర్టులో

S. C. 85 of 70

మునగపాటి వెంకటసుబ్బరాజు —వాది.
పరిసిపోయిన వెంకటసుబ్బయ్య —ప్రతివాది

పరిసిపోయిన వెంకటసుబ్బరాజు s/o బొజ్జయ్య అనువారికిః— వాది పై నెంబరున ప్రాంసరినోటుబాకీ నిమిత్తం దావా వేసియున్నందున మీకు నోటీసు నిమిత్తం తేది 14-12-70 దికి వాయిదా అయివున్నది. ఆరోజు వగలు 11 గంటలకు పై కోర్టుకు హాజరై మీకుగల అభ్యంతరం తెలుపుకొనవలెను. లేకున్న ఎక్‌పార్టీచేసి నవరు విషయం మీ పరోక్షమందు తీర్మానింపబడును.

—కోట శ్రీరాములు, వాది అడ్వకేటు

కందుకూరు డిII ముII కోర్టులో

E.P 1 of 69 K.V. Sc 678 of 56

దూదిపల్లి కొండపనాయుడు —డి. హో. కార్డర్లపూడి వెంకంరాజు వగైరా-జెడిలు

ఈ క్రింది షెడ్యూలందాలలో 3-వ్యక్తి వాది ఖాతాకు అస్థిని 14-12-70 తేది వగలు 11 గంటలకు యీ కోర్టులో వేలం జరుపబడును.

షెడ్యూలు: కందుకూరు తా. తిమ్మవరం గ్రామంలో కోరుమాగాణి మజ్జా నెం. 62 దాఖలా సర్వే నెం. 311, యం 0-12 ట్లలో 0-61 ట్లు శేక 0-206కొ.కు హద్దులుః [తూ] కార్డర్లపూడి వెంకంరాజు భూమి [ద] చంద్రగిరి పెదఅంకయ్య భూమి [ప] దండె కాలయ్య భూమి [ఉ] దండె కోటయ్య భూమి. డి.హో.మార్కువా. 500, అమినా వాల్యూ రూ 1650 లు.

—పి. వి. బాలకృష్ణమూర్తి, డిస్ట్రిబ్యూటరు అడ్వకేటు.

విజయవాడ సబ్ కోర్టులో

A1 O S 57 of 59 E.P 12 of 67

చెన్నుపాటి సూర్యప్రకాశరావు –డి. హో. సూరెడ్డి నుంగాయమ్మ —జె. డి. ఆర్.

దిగువ స్థిరాస్తి 21-12-70 తేది పై కోర్టులో వేలంవేసెదరు. పాటపాడదలచిన వారు పాటపాడవచ్చును.

కృష్ణా డి. విజయవాడ సబ్ రిజిస్ట్రరు యి లా కా విజయవాడ మొగల్రాజపురం గ్రామంలోని విజయవాడ మునిసిపాలిటీలో చేరిన యీ నెంబరు జె. డి. ఆర్ యివ్వ వలసిన యీ డిక్రీకారక్రింద వేలంవేయు స్థిరాస్తి వివరం:

2-అయిబం: రివిన్యూవార్డు నెం. 10 మునిసిపల్ వార్డు 24 ఎఁ. బి. ఎస్. 368 డి. నెం. 104/1 యి 2-34 ట్లు, డి. నెం. 104/2, యి 2-79 ట్లు, డి. నెం. 105/2 యి 3-07 ట్లు, మొత్తం యి 8-20 ట్లు మెరకభూమి. విజయవాడ సబ్‌కోర్టు పైలు O. S 122 of 58 రూ. 45458-96 లనూ యింకను 6% వె ల్లు అయ్యే వడ్డీ కిన్ని యివ్వవలసిన బాకీకోండి డి. హో. వాల్యూ రూ 5000 లు. అ మీ నా వాల్యూ రూ 40000 లు.

—వి. రాధాకృష్ణమూర్తి, అడ్వకేటు

దర్శి డిఁ ముఁ కోర్టులో

తెనాలి సబ్‌కోర్టు పైలు

Sc. 100 of 68 E. P. 105 of 69

రామినేని సత్యనారాయణ–వాది(డి.హో.) గుంటా రామయ్య–ప్రతివాది (జె.డి.ఆర్.)

పైనెంబరు దావాలో డి. హో. డిక్రీబాకీ వసూలు నిమిత్తము జప్తిమొబుడెబ్బరు కాలాకు యీ దిగువ షెడ్యూలుదాఖలా స్థిరాస్తిని 23-12-70 తేది ఉదయము 11 గంటలనుండి పైకోర్టువారియెదట వేలము వేయబడును. కావలసినవారు వచ్చి వేలం పాట పాడవచ్చును.

షెడ్యూలు: ఒంగోలుజిల్లా, దర్శి తా. చందలూరు మజరా బశిరెడ్డిపల్లె గ్రామంలో పట్టా నెం. 237, సర్వే నెం. 268/1, యి 1-35 ట్లు లేక 0-54 హె. మెట్ట భూమికి హద్దులు: [తూ] వెన్కా కాశిరెడ్డి భూమి [ద] గుంటా వెంకటప్ప కుమారులు తిరిపేలు, నరసయ్యల భూమి [ప] సాని కొమ్ము నరిసిరెడ్డి కుమారుడు చిన కోటిరెడ్డి భూమి [ఉ] సానికొమ్ము కోటిరెడ్డి కుమారుడు చినకోటిరెడ్డి భూమి. సర్కారు పాట రూ 1000 లు.

(2) డిటో గ్రామములోగల పట్టా నెం. 250, సర్వే నెం. 318/3, యి 2-09 ట్లలో యి 1-30 ట్లు లేక 0-52 హె. మెట్ట భూమి, వాగువద్ద చేను. హద్దులు: [తూ] వల్లెపు గురవయ్య కుమారుడు బాల మూర్తి భూమి [ద] రెడ్డెం చినరామయ్య భూమి [ప] దారి [ఉ] ఈ సర్వే నెంబరులోని వెంకటస్వామి భూమి. సర్కారు పాట రూ 900 లు.

—సానికొమ్ము కోటిరెడ్డి, అడ్వకేటు.

తెనాలి అడిషనల్ సబ్‌కోర్టు

Sc. 189 of 70 I A. 958 of 70

సంకా శకుంతల —వాది పిటిషనరు.

అన్నె దిబ్‌ఫండ్ (ప్ర) రెప్ర జెం ఇండీ పైబ్రాంది మేనేజరు వి. వేదిమేఱ–ప్రతివాది, (రెస్పాండెంటు)

పైనెంబరు దావా, పిటీషనులో మీకు ఎన్ని సార్లు నోటీసులుచేసినను మీరు అందర వాయిదాలు పడుచున్నందున మీకు ఈ నోటీసుద్వారా హైకోర్టులో హాజరగుటకు గాను 23-12-70 తేదికి వాయిదా వేసినారు. కాబట్టి మీరు వాయిదారోజున పూర్వపుం 11 గంటలకు హైకోర్టులో హాజరు కానియెడల మీ పరోక్షమున విచారించబడునని యిందుమూలముగా తెలుపడ మైనది.

—యస్. మల్లిఖార్జునరావు, పిటిషనరు అడ్వకేటు.

వెంకటగిరి సంస్థాన సరస్వతీనిలయం

(9 వ పేజీకొరవ)

కొయ్యబీరువాల తలుపులంతా చెదలు, తాటాకుపుస్తకాలకు చెదలు, ఎక్కడ చూచినా చెదపురుగులు. ఇదీ నేను చూచిన అగది దృశ్యం.

మొదటి రెండుమూడు రోజులు అగది ప్రవేశయోగ్యం చేసుకోడానికే సరిపోయింది. అగదిలో నా పరిశోధనకు పనికొచ్చే సరుకేమిటో కనుక్కోవాలంటే మొత్తం ముద్రితాముద్రిత గ్రంథాలన్నింటికీ స్థూలంగా చిత్తుజాబితా అయినా తయారు చేస్తేకాని కుదరదనిపించింది. ఈ పనిలోనే ఈగ్రంథాలయ పురాతన విశిష్టత, వైభవం తెల్సివచ్చింది.

ముద్రితగ్రంథాల విషయమే ముందు నూద్దాం. క్రీ. శ. 1850 ప్రాంతాల్లోనూ, ఇంకా అంతకుముందూ ముద్రింపబడ్డ తెలుగు గ్రంథాలెన్నో ఈ గ్రంథాలయంలో వున్నాయి. సుప్రసిద్ధ భాషాపరిశోధకుడు, తెలుగువారికి వాఙ్మయ భిక్ష పెట్టిన సి. పి. బ్రౌన్ దొరగారి సహాయకులైన జాలారి అప్పయ్య వంతుల వ్యక్తిగత పత్రికతో 1844 లో వెలువడిన వసుచరిత్ర, శ్రీనివాస శారావళి, రామ పంచవింశత్యండం, యదువంశభూషణ శతకం–



గోపీనాథ వెంకయ్యశాస్త్రి

ఇవి అప్పయ్య పంతులుగారివే – మొదలైన గ్రంథాలెన్నో ఈ చెదపురుగులమధ్య ఇంకా పదిలంగావున్నాయి! అనాడు వెలువడిన అనేక గ్రంథాల తొలిముద్రణలు ఇక్కడ చాలామటుకు దొరుకుతాయి.

ఇవిపోతే వెంకటగిరి రాజులు చాలా గ్రంథాలు అంకితంతీసుకున్నారు; తామూ, తమవంశీయులూ అంకితంగొన్న గ్రంథాలలో అనేకం తామే స్వయంగా ముద్రించారు. ఎందరో కవుల గ్రంథముద్రణలకు సహాయంచేశారు. ఈ గ్రంథాల ప్రతులన్నీ పదులు, వందల సంఖ్యలో ఇక్కడ కన్పించాయి. గోపీనాథ వెంకయ్యశాస్త్రిగారి రామాయణం, శిశుపాలవధ మొదలైన గ్రంథాలు, విరుదురాజు శేషాద్రిరాజు, కవికనేని రామయకవి, రత్నాకరం సుబ్బరాజకవి, మండపాక పార్వతీశ్వరకవి మొదలైనవాటి నెన్నింటినో వెంకటగిరివారే స్వయంగా ముద్రించారు. ఇవన్నీ సర్వజ్ఞ కుమార యాచేంద్ర, రాజగోపాలకృష్ణ యాచేంద్ర మొదలైనవారి ముద్రితాముద్రిత మైన గ్రంథాలసరసనే పడివున్నాయి.

పోతే, ఈ గ్రంథాలయం వొక్క తెలుగుకే పరిమితంకాదు. ఇంగ్లీషు-హిందీ-సంస్కృతం-తమిళం-పర్షియన్ పుస్తకాలెన్నో ఇక్కడ వున్నాయి. ఇంపీరియల్ గెజిటీర్ అఫ్ ఇండియా వాల్యూములు, షేక్స్పియర్ నాటకాలు; ది లీడర్ అవర్, ది కామ్రేడ్ అండ్ ది అర్థిసాన్, అబ్‌కారీవంటి విదేశ పత్రికలూ, బైబిల్ పుస్తకాలూ, అడ్మినిస్ట్రేషన్ రిపోర్టులూ, మాన్యువల్స్ మొదలైనవెన్నో వోపికపట్టి చూచినవారికెవరికైనా కనువిందుగొల్తాయి.


అనాటిరాజులు సమకాలీన పత్రికలు చదివివిగా చదివేవారు. ఖరీదు పాతికపైగా తెలుగుపత్రికలు, వది ఇంగ్లీషు జర్నల్స్ కాపీలు గుట్టలు పడివున్నాయి. సరస్వతి, శశిరేఖ, అముద్రితగ్రంథ చింతామణి, సుజనామోదిని, వాగ్వల్లి, పురుషార్థప్రదాయిని, ప్రబంధకల్పవల్లి మొదలైన పత్రికల సంపుటాలు ఇక్కడున్నవాటిల్లో కొన్ని. ది మెడ్రాస్ రివ్యూ, ది ఎడ్యుకేషనల్ రివ్యూ వంటి ఆంగ్లపత్రికలు మరికొన్ని.

ఇక వ్రాతప్రతుల సంగతి– రాండాణం కొట్టి, చెదలువట్టి పోయినవి పోగా ఇప్పటికీ వందకుపైబడిన తాళపత్ర గ్రంథాలూ, కాగితం వ్రాతప్రతులూ కన్పిస్తున్నవి. అష్టాదశ పురాణాలూ, వేదమంత్రాలూ, భారత రామాయణాలూ, సంస్కృతకావ్యాలూ, వ్యాఖ్యలూ, మంత్రశాస్త్రాలూ– సంస్కృతవిభాగంలో ముఖ్యమైనవి. ఇక తెలుగు ప్రబంధాలలో చాలా మటుకూ కనవడ్డాయి. తెలుగు భారతం ప్రతులు వొకటికి రెండున్నాయి. భాగవతం శుద్ధప్రతి (పాఠాంతరాలతో సహా) వొకటివుంది– ఆశ్చర్యంవేసింది. ఇవిగాక అరడజను భాస్కర రామాయణాలూ, హరివంశాలూ కన్పించాయి. సంగీత సూర్యోదయం వంటి ఐదు శాస్త్రగ్రంథాలున్నాయి. అభిమన్యుకళ్యాణంవంటి ద్విపద కావ్యాలూ, వీరగాథలూ, వేటగ్రంథాలూ, తత్వశాస్త్రగ్రంథాలూ ఇప్పటికీ చెడకుండా మిగిలివున్నాయి. ఇవిగాక వాడుకభాషలో రచించబడిన సాముద్రిక శాస్త్రాలూ, తత్వ శాస్త్రాలూ అనేకంవున్నాయి.

అయారాజుల సమగ్రజీవితాన్ని జాతక గ్రంథాలుగా నాటి జ్యోస్యులు వ్రాసిన గ్రంథాలు మరికొన్ని. ఇవన్నీ వొక ఎత్తు, సంస్థానపండితుల రచనలు వొకఎత్తు. లీలావతీ, హేమవతీ, శిరునాళ్ళు, బంగారు యాచమనాయని దండకాలు వెంకటగిరి వారిపై చెప్పినవని చాలమంది పరిశోధకులు వూరకే పరంపరగా వేర్కొనడమే కాని వాటిని చూచినవాళ్లు మాత్రం లేరు. సర్వజ్ఞకుమార యాచేంద్రుని వ్రాతప్రతులన్ని ఇక్కడే భద్రపరచబడి వున్నాయి.

ఈయన వ్రాసిన మనస్సాక్ష్యం హిందీ అనువాదంకూడా ఇక్కడవుంది. ఇట్టాచెప్పుకుంటూ పోవాలంటే ఇదొక పెద్దలిస్టు అవుతుంది.

హిందీ, అరబ్బీ, పార్శీలలోకూడా కొన్ని అందమైన వ్రాతప్రతులు ఇక్కడచూడాను.



వెంకటగిరి సంస్థానం లైబ్రరీలోవున్న అసంఖ్యాకమైన వ్రాతప్రతులకు క్యాటలాగ్ (జాబితా) తయారు చేయబడికూడావుంది. అందులోని ఒకపుట యిది.

కొన్ని వర్ణచిత్రాలూ, రాజముద్రలుకూడా చూచినట్లుగుర్తు. బహుశా ఏ ఆర్కాటు నైజాంనవాబులో ఈ వ్రాతప్రతుల్ని దీనికి బహూకరించివుండాలి.

(సశేషం.)

——

చిత్రజగత్

(9 వ పేజీకొరవ)

'ఎందుకేమిటి? నాకూతురు వసుంధరను కృష్ణుడు చెరబట్టాడు. విడిపించుకోలేక వీడుస్తున్నా'.

తనమామ కనిపించినందుకు మహోదరుడు సంతసించి తన ప్రేమ విషయం చెల్లడిస్తాడు. ముదుసలికూడా వుబ్బిపోయి, ఒక లతా మండపం చూపింది అక్కడ వుంది వసుంధర అంటాడు.

మహోదరుడు అక్కడకువెళ్లి వసుంధరను పలకరిస్తాడు.

'అరె.. పిరా? ఇన్నాళ్లకు జ్ఞాపకం వచ్చానా? నటుమే. ఇప్పటికైనా వచ్చారు. మళ్ళీ ఆ పాపిష్టి కృష్ణుడికంట బడితే పశ్చాదం. బయలుదేరండి' అని తొందర పెట్టింది వసుంధర.

'మరి మినాన్నో?' అన్నాడు మహోదరుడు.

'నేనెక్కడుంటే అక్కడికే వచ్చి వాల్తాడు. కాంతకు, కాంతుడికి కావలసింది వీకాంతం..ఉఁ..పదండి'అన్నది బయ్యారం వొలికిస్తూ.

'అబ్బబ్బ! ఏమొచ్చినా పట్టతరంకాదు నీకు' అంటూ ఆమెను తీసుకుని విమానంలో బయలుదేరాడు.

పాపం! అమాయకుడు! తనవెంట వచ్చింది వసుంధర రూపంలోవున్న తన పశ్చాద్ధి శ్రీకృష్ణుడే అని అతనికి తెలియదు.

అతర్వాత జరిగే కథంతా రసవత్తరంగా వుంటుంది. మహోదరుడు మోసపోయాడు!

(((

ఇక్కడ-రాజసభకు వెళ్ళేముందు రాణులందరూ కలసి శ్రీకృష్ణుని అలంకరించడం ఆచారం. ఈ ముచ్చటను చూడాలనుకుంది వసుంధర. స్తంభం చాటునచేరి చూస్తోంది. శ్రీకృష్ణుడు గమనించాడిది. చూడనట్టే వెళ్లాడు. రుక్మిణి సంరక్షణంలో నున్నది ఈమేనని సత్య తెలుసుకుని, ఆమె నెలాగైనా తన కట్టడిలో వుండాలని రుక్మిణికి నచ్చచెప్పి తీసుకెళ్లింది.

వైశాఖపూర్ణిమ వేడుక చూడవలకు చాలాముఖ్యం. కృష్ణుడు అష్టభార్యలతో అడుకుంటాడు ఆరోజు. దీన్ని చూడాలని వసుంధర ఆశించింది. కాని సత్య ఆమెకు ఆ అవకాశాన్నివ్వలేదు. అష్టభార్యలు అటల్లో పాల్గొన్నారు. అందులో సత్య, లక్షణపోటీ తీవ్రమైంది. సత్య ఓడిపోయేట్టుగా వుండేసరికి కృష్ణుడు తంత్రంచేసి ఆమె గెలిచేట్లు చేసాడు. 'స్వామి! మీ సాయమే లేకపోతే నేను నాకీ భాగ్యం దక్కేదికాదు' అంటుంది.

'సత్యా! ఇందులో నేచేసిందేముంది? నీ సౌందర్యమే నాచేత అలా చేయించింది'

'అయితే.. లోకంలో నాకంటే అంద గత్తెలు లేరంటారా?'

'నేననడంకాదు. ఒక నాడు బ్రహ్మ దేవుడే నాతో అన్నారు- సృష్టిలోనే నీవంటి సౌందర్యవతి లేదు'' అని.

ఆమాట సత్యకు అమృతోపమానమైంది. అవేశంలో ఆ దేవుని కళ్ళల్లోకిచూస్తూ అలాగే కన్నులరమోడ్చింది. అంతే. తియ్యని కలలో తేలియాడింది. ఉన్నట్టుండి కల కరగింది... 'స్వామి! స్వామి' అంటూ పైకిలేచింది. పూలపాన్పుమీద స్వామిలేడు.

ఒక్కక్షణం అక్కడ వుండలేక పోయింది. రథమెక్కి బృందావనంవైపు వెళ్ళింది. తన స్వామి వలపులాలనలో తరించిపోతున్న వసుంధరను చూచేసరికి ఆమెలో ఆవేశం పొంగిపొరలింది.

'స్వామి! ఇన్నాటికి నన్ను విడువరుగా' అన్నది వసుంధర.

'నిన్నా! ఎన్నటికి విడువనువనూ!'

'మరి... ఆనాగారువద్దినా?'

'ఆనా?... ఓ, సత్యభామా? ఏంవస్తే? నాకు భయమా? ఎవరు వద్దినా నిన్ను విడువనువనూ!' అంటూ ఆమెను కౌగిలిలోకి తీసుకున్నాడు.

సత్య యిక సహించలేకపోయింది. తోకత్రొక్కిన త్యామలా లేచింది. తర్వాత నస్సేన్స్!

ఇలాంటిరసవత్తరఘట్టాలెన్నో 'శ్రీకృష్ణ విజయము'లో పొందుపరచబడినవి. కమలాకర కామేశ్వరరావు దర్శకత్వాన రామారావు, రంగారావు, జమున, జయలలిత, దేవిక మొదలైన హేమాహేమీలంతా నటించిన ఈ చిత్రాన్ని తీర్చిదిద్దేందుకు నిర్మాత ఎం. ఎస్. రెడ్డి ఎన్నోలక్షలు వెచ్చించారు. 'పాండవవనవాసం' చిత్రం తర్వాత ఇంత భారీయెత్తున తెలుగులో ఏ చిత్రమూ తయారుకాలేదంటే అతిశయోక్తి కాదు.

——

ప్రశ్నోత్తరాలిక్కి

(9వ పేజీ కొరవ)

తేదీన ట్రైన్ కాన్పరెన్స్ పెట్టున్నారని విన్నాను.

——

వారం...వారం... (3వ పేజీకొరవ)

జనపాలే మనదేశంలోని మాతృభాష లన్నిటికీ లింక్ భాష ఏది? అది ఆంగ్లమని రాజాజీ, హిందీ అని లోహియా చెప్పుకొచ్చినారు. హిందీ కాక మరే మాతృభాషనైనా లింక్ భాషగా చేయండి– అని లోహియా అన్నారు. ఆంగ్లం లింక్ భాషగావుంటే మాతృభాషలేవీ వృద్ధిలోకిరావని ఆయన విశ్వాసం. లైబ్రరీ భాషగా ఆంగ్లం వుండ డానికి ఆయన సమ్మతించారు. రాజాజీ ఆంగ్లం స్థానంలో హిందీ రావడం ఇష్ట పడలేదు. గోందరరావ్ వంటి తుష్ట వరి తృలు కొందరు (దేశమంతు, సమాజ మంతు వారికి గల శక్తిశ్రద్ధలకు వారే సాటి) ఆంగ్లంకూడా మన మాతృభాషలలో ఒకటైపోయిందని అన్నారు.

వీరందరు ఆంగ్లం లైబ్రరీ భాషగావుంటే సంతోషిస్తారు. దానితోపాటుగా హిందీని లింక్ భాషగా డి. ఎం. కె. స్వీకరిస్తే సరి పోతుంది. తమిళాన్ని బోధనాభాషగా చేసినతరువాత లింక్ భాషగా హిందీ వుంటే పేచీయుండదని అనుకుంది.

అందువలన తమిళాన్ని, తెలుగును, కన్నడాన్ని, మళయాళాన్ని, హిందీని, మరాఠీని, గుజరాతీని బోధనా భాషగా ఆయా రాష్ట్రాలలోచేస్తే దానిని మనం హర్షించవలసిందే. దానితోపాటుగా హిందీని లింక్ భాషగా, ఆంగ్లాన్ని లైబ్రరీ భాషగా అభ్యసించవలసిందే.

ఈవిధంగాచేస్తే భాషావివాదంలో సమన్వయం కుదురుతుంది. బోధనా భాష తెలుగా–తమిళమా, లేక ఆంగ్లమా అనే తగాదా రానేకూడదు. బోధన మాతృభాష లోనే వుంటుంది, ఓంకారం నుండి శ్రీకారం వరకు. ఇది కొత్తగనక మనకు కొన్నాళ్లు ఆయోమయంగా వున్నట్లుంటుంది. కాని బోధనకు మాతృభాషకంటె మంచిసాధన మరిలేదు. లేసే సర్వత్రా మాతృభాషలో బోధన సాధ్యంకాకుంటే, ఎల్లుండి అది సాధ్యమయ్యేదానికి ఇప్పటినుంచీ మనం పూనుకోవడం బుద్ధిమంతుల లక్షణం.

భావ తర్వాత మనల్ని వేధించేది కొలువు. ఎక్కడనో ఒకచోట పనిదొరికితే చాలని శారీరక శక్తిగలవారు, మేధాశక్తి గలవారు అంటున్నారు. వీరికి జవాబు చెప్పలేక, నాయకులంతా– పాలించేవారు, ప్రతిపక్షాలవారు– పెద్ద లేకలు వేస్తున్నారు. విచిత్రమేమంటే జనసంఘ్, కమ్యూనిస్టు పార్టీలు ఈ సమస్యపై ఒకేరకంగా ఆందోళన చేస్తున్నవి. అన్ని పార్టీలకు నిరుద్యోగంపై కోపంవచ్చింది.

కొందరు రాజ్యాంగాన్ని సవరించి, పని దొరికే హక్కును ప్రాథమికమైన దిగా అందులో నమోదయ్యేట్లు చేయమంటారు. బాగానేవుంది, చేస్తాము. ఆ పిమ్మట? రాజ్యాంగాన్ని చదువుకుని అక్షరాలా దానిని అమలుజరుపుతున్నామా? ఆంగ్లేయులకు వ్రాతపూర్వకమైన రాజ్యాంగమేలేదే, వారు సుఖపడడంలేదా?

ప్లానింగ్ బాలదా, సమస్యను అర్థం చేసుకుంటే! ప్లానింగ్ అర్థమేమిటి? వనరు లను చక్కగా వినియోగించి, అందరికీ పనిపాటలు కల్పించి, సర్వసమాజాన్ని పెంపుచేయడమేగదా ప్లానింగ్‌తాత్పర్యం?

ఇన్నాళ్ల ప్లానింగ్ జేసి, నిరుద్యోగంవద్ద బోర్లపడితే ఏమిసాధించినట్లు? ఇక, ప్రతి పక్షాలు లేవనెత్తిన విమర్శ అంటే, వారిపాలనలో పోకముందు పాలించేవారు మనకు నేర్పిన ధోరణలుకాక వీరూ ఒప్పచెప్తున్నారు.

నిజం చిన్నటంటే ఇందులో ఎవరికి విమ తెలియదు. వీరో నడిపించకపోతున్నారు పాలించేవారు. దానిని ఆక్షేపించడానికి వచ్చే అవకాశాన్ని ప్రతిపక్షాలవారు జారవిడువరు. అంతేగాక, పాలించేవారుగూడా మనవెన్నెదుర్కునే సమస్యలను అమిత వివర్శనా పూర్వకంగా వదిలించి వల్లించుతున్నారు. అటువంటప్పుడు మనమేమన గలము?

ఇటువంటి మనస్థితిలోనుండి మనలను బయటపడవేయగలశక్తి వచ్చేదాకా, ఓర్చు కుని వుండాం.

నిరుద్యోగంవలెనే ధరవరలు. వాటిని అదుపులో పెట్టడం అవశ్యం అని అంటా అంటారు. కాని అవి ఎవరికీ వశంగాకుండా పరుగులుదీస్తున్నవి. మనదుస్థితి మరింత విషమంగావడానికి ఈ పరుగులు తోడ్పడు తున్నవి. ఇందులోనుండికూడా విముక్తిని మనకు ప్రసాదించేశక్తి వచ్చేవరకూ ధర వరల హెచ్చుదలలతో పోరాడుతూవుందాం. వినోదార్థం నాయకులప్రసంగాలు విందాం.

పైన చెప్పినటువంటి శక్తి సిండికేట్ కాత్తులలోనుండి వస్తుందా? ఏమో? చదువరులే గ్రహించండి.

ఇండికేట్ కాంగ్రెస్ కార్యక్రమాన్ని సరిగా అమలుజరపక విఫలమైనందున దీని ప్రభుత్వాన్ని కేంద్రంలోనుండి ప్రజలు దించివేయవలెనని లక్నోలో సిండికేట్ నాయకులు సూచించారు. కాని అసలా కాంగ్రెస్ కార్యక్రమమే కొంపదీసేదని స్వతంత్రపార్టీ వాదం. ఆర్థికభాగంవరకు జనసంఘ్ సిండికేట్ వలెనే వాలవరకు మాట్లాడుతుంది; ఆ కొరవ భాగంలో స్వతంత్రపార్టీవలె భాషిస్తుంది.

ఐతే ఇటువంటి పార్టీలు పొత్తులకువచ్చి చేసేదేమిటి అంటారా? తమకు కారణాంత రాలవలన గిట్టని కేంద్రప్రభుత్వాన్ని దించ డానికి ప్రజల తోడ్పాటును అర్థించడమే వాటి వుమ్మడి కార్యక్రమం.

ఇండికేట్ మీద ప్రజలలో ఎంత ప్రేమ నిల్చివున్నదో ఏమో తెలియదుగాని సిండి కేట్ వైపురు ప్రజాభిమానం పొర్లిందా అనేది సంశయాస్పదం.

ఐతే ఇండికేట్ చేష్టలు కొన్ని విర్ర తంగావున్న ఈ సమయంలో సిండికేట్ పొత్తుల వేదిక దానికి ఒక అడ్డుకట్టగా వుండడం ప్రయోజనకారి అని రాజకీయ పరిశీలకుల అభిప్రాయం.

ఇది విన్నారా? లాభమే లక్ష్యంగా చేసే పారిశ్రామిక - వాణిజ్యదృష్టి బూజు పట్టినదని, ప్రజల యోగక్షేమాలకై ప్రభు త్వంతో సహకరించి భారత వాణిజ్య మండలి కృషిచేయడం ఉత్తమ మని, లేకుంటే ముప్పు తప్పదని వ్యాపార మండలి సభలో (ఢిల్లీ, డిసెంబరు 5) ప్రధానమంత్రి పల్కింది.

ఆంతకు వారంరోజులక్రితం (చెన్న పురి, నవంబర్ 28) దక్షిణప్రాంత పారి శ్రామికుల సభలో హెచ్. వి. ఆర్. అయ్యం గార్ అన్నారు: "ఇతరదేశాల ఆర్థిక కార్యక్రమాలలో వనరులను సమకూర్చు కోవడం అంటే సర్వసామాన్యంగా అర్థ మైనట్లుగా, మనదేశపు వనరులను సమ కూర్చుకోవడంలో అర్థంకాదు. ఇక్కడ ప్రస్తుతంలోని వనరులను కాకుండా మూల భూతమైన వనరులను పక్కదిద్దవలసి వున్నది. ఇక్కడి రాజకీయవేత్తలలో అనగా వారి స్వభావంలో మార్పురావలెను. ప్రజా హితంకోసం ఏది మంచిదో దానిని చేయ గలశక్తి వారికి లభించవలెను. ఇప్పటి రాజకీయవేత్తలలో అత్యధికులకు ఒక ధర్మంగాని, నిశ్చితమైన కార్యక్రమం గాని లేదు. పవర్ పెనుగులాటలో ఎవ్వైనా పోగలరు. ఈ పరిస్థితి మారుగావలెను."

మమ్మల్నడిగితే పై రెండు ప్రకటన లలో సత్యం లేకపోలేదని అంటాము.

రోటరీగవర్నర్

(5వ పేజీకొరవ)

ప్రతిభావయోగకరంగా వుండిన ఆ కొట్టకు అన్యత్రావిట్ల ఎలక్ట్రిసిటీ వేయించలేదంటే ఆశ్చర్యంగానేవుంది.

సాయంత్రం కో ఆపరేటివ్ బ్యాంకు మిద్దెమీద జరిగిన విందు–సభలో గవర్నరు రమేష్‌పాయ్‌గారి వుపన్యాసం అద్భుతంగా వుండింది. రోటరీక్లబ్బు తరఫున విశేషా డాక్టరు పి. సి. రెడ్డిగారు తన తల్లిగారిపేర, ఇతరులు ఇప్పించే స్కాలర్‌షిప్పులు, వక్తృత్వ–వ్యాసరచన పోటీల్లో విజేతలైన విద్యార్థి-విద్యార్థినులకు బహుమతులనుశాంతి పాయ్‌గారు ప్రదానం చేసారు.

28 తేది గవర్నరుగారికి నెల్లూరులో విరామంలేని కార్యక్రమం. ఉదయం ఎని మిదికి ప్రారంభమైన కార్యక్రమం, రాత్రి పదకొండువరకు కొనసాగింది. వీటిల్లో ముఖ్యమైన కార్యక్రమాలు ఇంకో రెండు న్నాయి; ఒకటి– పోలిస్ అనాథ శరణా లయానికి రూ 100 లు, రెండు– సెంట్ జోసెఫ్స్ ఇంగ్లీషు స్కూలుకు రూ 116 లు విరాళాలిచ్చారు గవర్నరుగారు. ఇది ఆయన స్వంతంగా ఇచ్చినదేమో ననుకున్నాము; నెల్లూరు రోటరీక్లబ్ ఆయనద్వారా ఇచ్చిం దట. అందువల్ల క్లబ్బునే అభినందిస్తాము.

* * *

పోతే ముందురోజు 27 తేది విద్యా నగర్‌లో కొత్తగా అవతరించిన రోటరీ క్లబ్బుకు అధికారికమైన గుర్తింపు పొంది నట్లుగా చార్టరును ప్రెసెంట్ చేసారు గవ ర్నరు. ఈ సందర్భంగా పెద్దసభ, సావ నీర్ ఆవిష్కరణ, ఇతర కార్యక్రమాలను ఏర్పాటు చేసారు విద్యానగర్ రోటరీ అధ్య క్షుడు ఎన్. జనార్ధనరెడ్డి. ప్రపంచం మొత్తంమీద మొన్న జూలై 27 తేది నాటికి 148 దేశాల్లో 14,374 రోటరీ క్లబ్బులుండే దానికిప్పుడు అదనంగా యీ విద్యానగర్ చేరిందన్నమాట.

విద్యానగర్ రోటరీక్లబ్బు అవ్యవధిగా శ్రమతో వెలువరించిన 'రోట్ నగర్' బాగుంది. అట్లనే పైన బాన్సులర్‌గారి వుభయ భాషోపన్యాసం, సర్కొగ మోటపు ప్రసంగం పేర్కొనదగినవుండింది. నెల్లూరు, గూడూరు రోటరీక్లబ్బుల ప్రతినిధులు సామూహికంగా విద్యానగర్ కార్యక్రమంలో పాల్గొన్నారు.

* * *

ఇక ఈ సందర్భంగానే గూడూరు రోటరీ వారు రెండు మంచి– సార్థకమైన కార్య క్రమాలను ఏర్పాటు చేశారు. ఎస్. ఎం. గరల్స్ హైస్కూలు ముందు డాక్టరు వి. కృష్ణస్వామి జ్ఞాపకార్థం కట్టించిన ఆరుబయలు రంగస్థలానికి రమేష్‌పాయ్ గారు ప్రారంభోత్సవం చేయడమేగాక, అక్కడికి దగ్గరలోనే గూడూరు రోటరీవారు కొన్న పాత స్త్రీనిధి నక్కా రంగనాయ కమ్మ హాస్టల్ ఇల్లు– ఆవరణంలో కొం వాలకు శంకుస్థాపనకూడా చేశారు. కీ. శే. దువ్వూరు నారాయణరెడ్డి స్మృతిచిహ్నంగా నిర్మించబడే ఈ బాసిళ్లకు అయ్యే ఖర్చు దాదాపు 3½ లక్షల రూపాయలను వారి అల్లుళ్ళు– అల్లారెడ్డి– మారంరెడ్డి– పెద్దల సోదరులు భరిస్తారట. శుభం.

ఒంగోలు క్షామం

(5వ పేజీకొరవ)

జడాలేళ్ల క్రితం తెగిపోయిన మేకలేరు చెరువు గండి ఇప్పటికి పూడ్చబడనేలేదు. తుమ్మచెరువు, అంబాపురంచెరువు ఎప్పుడు పూర్తి చేయబడతాయో మరి!

ఈ వివరాలన్ని ఇచ్చి, కాశిరెడ్డిగారు, కొన్ని సహాయక కార్యక్రమాలకై విజ్ఞప్తి చేస్తున్నారు. కరవు ప్రాంతంగా ప్రకటిం చాలని; శిస్తులు వగైరా వసూళ్లు వాయిదా వేయాలని; కుటీరాల్ల త్రవ్వకంపని వెంటనే చేపట్టాలని; అవసరమైన బొట్ల రిగ్గులను వుపయోగించి నీటి ఎద్దడిని నివారించాలని; క్లస్టర్ ప్రోగ్రాం క్రింది ఎస్టిమేట్లు వేయబడిన నిద్యుచ్ఛక్తి పథకాలను అమలు జరపా లని; వుచితంగా పశుగ్రాసాన్ని సరఫరా చేయాలని వారు విజ్ఞప్తిచేస్తున్నారు.

పొగాకు ఆందోళన

(5వ పేజీకొరవ)

దారు. భవిష్యత్తులో అవసరమైన రక్షణ లనుగూర్చి అనేక సూచనలు చేయబడి నాయి. ఈ సంవత్సరం వర్షాభావంవల్ల నాల్గవవంతు ఫలితంకూడా వచ్చే అవకాశం రనబడడంలేదని సభవారు ఆందోళన వ్యక్తం జేశారు.

ఈ దుస్థితిని అధిగమించుటనుగూర్చి ఆలోచించుటకు డిసెంబరు 30తేది కందు కూరులోనే మహాసభ జరుపుటకు; కేంద్ర మంత్రి శ్రీ రఘురామయ్య, రాష్ట్ర మంత్రులు చెంచురామానాయుడు, కాకాని వెంకటరత్నంగార్లను ఆహ్వానించుటకు తీర్మానించబడింది. శ్రీ గరికపాటి సీతా రామయ్య అధ్యక్షుడుగ, శ్రీ బి. సి. కొండయ్య కార్యదర్శిగ ఆహ్వానసంఘం ఏర్పాటైంది.

పంచాంగం

ధనుర్మాసం

డిశంబరు 16 తేదీ ఉదయం 7–52 నిముషములకు రవి ధనుస్సులో ప్రవేశం. ప్రవేశాది జనవరి 13 తేదివరకు ధను ర్మాసం పండుగ నెల.

షష్టాష్టకం

1970 డిశంబరు 11 తేది మొదలు 1971 సెప్టెంబరు వరకు గురు శనులకు షష్టాష్టకం. ప్రపంచ ప్రజాపాలకుల పర స్పర షష్టాష్టక వేధలు తీవ్రముగా యుం డగలవు.

మూలకార్తె


డిశంబరు 16 తేది ఉదయం 7–52 నిముషములకు మూలకార్తె.

డిశంబరుతిథులు

12 శని	పూర్ణిమ	రా 1–53 గం. వ.	దత్తాత్రేయ జయంతి.
13 ఆది	కృష్ణపాడ్యమి	రా. 1–58 గం. వ.	
14 సోమ	విదియ	రా. 2–34	,,
15 మంగళ	తదియరా.	3–35	,,
16 బుధ	చవితి	తె. 4–59	,,
17 గురు	పంచమి	పూర్తి.	
18 శుక్ర	పంచమి	ఉ. 6–44	,,

— నిమ్మగడ్డ వేంకటేశ్వరశాస్త్రి.

వివాహమునకు–ముందు – వెనుక



పోయిన యవ్వనమును తిరుగా పొందండి

మీవ్యాధి విరకమైనను దిగులుపడవద్దు. పురుషత్వం తగ్గుట ఇంద్రియ బలహీనత, బాల్యంలో వృద్ధత్వం, స్వప్నస్కలితం శరీర బలహీనత, అజీర్ణం, మలబద్ధకం, శీఘ్రస్కలితం, మూత్రంలో ఇంద్రియం కలిసిపోవుట, నరముల బలహీనత, వివాహమైన తర్వాత నిరుత్సాహం కలుగుట యిటువంటి గుణములు గలవారు శృంగార రహస్య నిపుణులైన డా. సూరజ్ చౌదరిగారిని సంప్రదించండి.

సూరజ్ చౌదరి డిస్పెన్సరీ కో-ఆపరేటివ్ బ్యాంకు ఎదుట, (నెల్లూరు విజన్సీస్ ప్రక్కన) 16/112, బ్రుంకురోడ్డు — నెల్లూరు.

నోటీసు

కడప సబ్ జడ్జి కోర్టులో

అ. పి. 35/69 అప్పీలు నెం. 33/66

వి. పి. రమా ప్యాంచికురాల్–పిటిషనరు. నందియున్నసాతీగం వగైరాలు–రెస్పాండెంట్లు

ఈ క్రింద వివరించిన ఆస్తిని యీ కోర్టువారు 18–1–71 దిన యీలం వేయబడును. సవాలుదార్లు వచ్చి సవాలుచేయవచ్చును.

— షెడ్యూలు —

All the wet and dry lands situate in the Eastern side of Vellalavari Kandrika Shotriam village and down the small tank in the sub registration district of Chitvel and registration Cuddapah of Chittoor. Cuddapah having on extent of 40 acrs and 55 cents with an assessment of Rs. 1-8-0 per acre with all the rights, title and interests of a small tank irrigating the said lands with an additional Tax of Rs. 10-13-0 per thoram but having no assessment for the land accupied by the tank with no limit to the extent of it in which the water may flow, banded to the worth of the said small tank east of the Zanee land of Durbagulavari Gurappa marimani, South of the Sluices of the Pedda cheruvu (Big tank citueted near the cattle pathway leading to the Mountain and west Thooka chetlu trees and pure water well situated in the 2 auine land, campaised in Painash Nos. 80, 81, 82, 84, 85, 86, 87, 89 and 95. Value Rs. 45000

A. SATYAJI RAO, B. A; B. L.
Advocate for Plaintiff,
Cuddapah.

కావలి సబ్ జడ్జి కోర్టులో

S. C. No. 476 of 69

శ్రీ వెంకటేశ్వర పద్దుశెలర్సు ప్రొప్రయిటర్సు 1. ఆమ్మిగుంపుల వెంకయ్యనాయుడు వగైరా —వాదులు.

గోరంట్ల అంజయ్య —ప్రతివాది.

ప్రతివాది: గోరంట్ల అంజయ్య S/o సుబ్బయ్య అనువారికి వాదులు ఈ పైన నీపైన ప్రోనోటు బాకీకి దావా చేసి వున్నందుకు నీకు నోటీసునిమిత్తంకోర్టువారు 18–12–70 తేదికి వాయిదావేసియున్నారు. వాయిదారోజు పగలు 10 గంటలకు నీవు పైకోర్టులో హాజరయి నీ ఆక్షేపణలు తెలుపుకోవలసినది. లేనియెడల పరోక్ష మందు తీర్మానించబడును.

—వి. రామక్రిష్ణరాజు, అడ్వకేటు.

నూజివీడు డి।। ము।। కోర్టులో

ఏలూరు సబ్‌కోర్టు పైలు

Sc. 72 of 69 E. P. 6 of 70

వక్కలగడ్డ శితారత్తమ్మ —డి. హో.

మల్లిపెద్ది దశరథరామయ్య —జె.డి ఆర్.

ఈ నెంబరు డిక్రీదాక్రింద జె.డి.ఆర్. గా. పెద్యాలుదాఖలా స్థిరాస్తిని పై కోర్టువారి యెదుట 18–1–71 తేదిన వేలం వేయ బడును. కావలసినవారు పాడుకోగలరు.

నూజివీడు తా. క్రాచినిపాడు గ్రామంలో జె. డి. ఆర్. స్వాధీన హక్కుభుక్తములో వుండి వెలంకాబడే స్థిరాస్తి వివరం: క్రాచిని పాడు గ్రామంలో పెద్దచెరువు పాయుకీ నగలు పల్లం నర్వే నెం 1516/1 దు యి 3-30 ఖ్యకు హద్దులు: [తూ] ... [ద] ... [ప] ... [ఉ] ... యీ హద్దులమధ్య యి 3–30 లు వుండిన జె. డి. ఆర్. కు హక్కుగల భాగము నకు 1–65 లు మెట్ట 0–069 హె. వల్లం శిస్తు రూ 1-3 రూ. 2–00 లు. డి. హో. ఖరీదు రూ. 500, అమానతు రూ. 3000 లు.

—గొల్లపూడి కేశవరావు, అడ్వకేటు.

జిల్లాలో క్షామం

(5 వ పేజీకొరవ)

కారత వుండకపోవచ్చుకాని, అడప్పుడే కరవయ్యేట్లున్నాయి. ఆ అంధోళన, అలజడి అప్పుడే మెట్టప్రాంతాల్లో తీవ్రంగా కనబడుతున్నది.

' ' '

అత్మకూరు సమితి అధ్యక్షుడు శ్రీ సి. వి. కృష్ణారెడ్డి సమితి ప్రాంతంలోని దుర్భిక్ష పరిస్థితులనుగూర్చి ముఖ్యమంత్రికి ఒక నివేదిక సమర్పించాడు.

ఈశాన్య ఋతుపవనంలో దినుసులేదు. పర్యవసానంగా, ఒక్క అనంతసాగరం చెరువుతప్ప, తక్కిన పి. డబ్ల్యు. డి., మైనర్ ఇరిగేషన్ చెరువులన్నీ ఎండిపొయ్యాయి. విత్తించవ సాగుచేయబడిన 18500 ఎకరాలలోని వరిపైరు బాగ దెబ్బతిన్నది, ఎండిపోతున్నది. ఎకరాకు రెండుమూడు వందల రూపాయలు ఖర్చుపెట్టిన రైతులకు నిరాశ నిస్పృహ మిగిలింది.

మామూలుగా 28 వేల ఎకరాలలో పొన్నపేస్తారు; ఈవిడు 24,500 ఎకరాల్లో వేశారు. వేసేటప్పుడే భూమిలో పదును లేదు; అందువల్ల మొలకెత్తడమే తక్కువ; ఆ మొలిచిందికూడా వర్షంలేని కారణంగా ఎండిపోయింది. వేరుశనగ పూర్తిగా పోయింది. వర్జీనియా పొగాకు మూడువేల ఎకరాలలో సాగుచేయబడింది; అదీ ఎండిపోతున్నది. వరి ఎండిపోవడమే తాలూకాకు దెబ్బ; తక్కిన అన్నిపంటలూ పోవడం మరోదెబ్బ. సెప్టంబరు, అక్టోబరు, నవంబరు నెల్లో వర్షం లేనందువల్ల పశుగ్రాసానికి కరవు ఏర్పడింది; మేతకోసం రైతులు అవస్థపడుతున్నారు. కొన్నిగ్రామాల్లో అయితే పశువులు ఎముకలగూళ్ళుగా కన బడుతున్నాయి.

ఇది తరచు కరవుకాటకాలకు గురియవు తున్న ప్రాంతం. ప్రభుత్వంకూడా దీన్ని గుర్తించి సహాయపడుతున్నది. ప్రస్తుత కాటక పరిస్థితి, ప్రజలను భయవిహ్వలు లను చేసింది. తమ జీవనమే ఒక సమస్య అయితే, పశుపోషణ మరీ భారమవు తున్నది. అత్మకూరు తాలూకాకు వ్యవసాయం తప్ప ఇంకో ఆధారంలేదు.

కృష్ణారెడ్డి పరిస్థితులు పై విధంగా వివరిస్తూ, జిల్లా భయంకరం కాకముందే సహాయక చర్యలకు తక్షణం ఉపక్రమించవలసిందిగా విజ్ఞప్తి చేస్తున్నారు. శిస్తు రెమిషను; శిస్తు బుణాల వసూళ్ళు నిలుపుదల; బావులత్రవ్వకానికి, లోతుచేసుకోడానికి ఉదారంగా అప్పుల మంజూరు; పశుగ్రాసం కొనుక్కోడానికి సబ్సిడీ; కరువుపనులు; రిలీఫ్‌షాపులు; శాశ్వత నీటివసరుల కల్పన- కృష్ణారెడ్డి కోరుతున్న కోర్కెలు.

' ' '

పొదలకూరు సమితిలో పరిస్థితికూడా దాదాపు ఆవిధంగానేవుందని సమితి ప్రెసిడెంటు శ్రీ కాకాణి రమణారెడ్డిగారి ప్రకటన తెల్పుతుంది.

రమణారెడ్డిగారి వివరణ: గత పదేళ్లుగా సరాసరి వర్షపాతం 726 మి. మీ., ఈవిడు 538 మి.మీ. మాత్రమే కురిసింది. సంవత్సరంలో అంతా వర్షపు రోజులు 39 మాత్రమే. మామూలుగా 17 వేల ఎకరాలలో వరి సాగు చేయబడేది; ఈవిడు 10 వేల ఎకరాలలో మాత్రమే నాటబడింది. సమితిలోని 71 చెరువుల్లో 57 చెరువుల్లో చుక్కనీరులేదు. 13 చెరువుల్లో పదిపదిహేను రోజులకు సరిపడే నీరు మాత్రంవుంది. ఒక చెరువులో నెల నీళ్ళున్నాయి. బిరువూరు ఫిర్కాలోని నాలుగు గ్రామాలు, వీటిగట్టునున్న మరికొన్ని గ్రామాలలోమాత్రం ఇంజన్లద్వారా నీరు తోడి, పైర్లు దాపకుండా బ్రతికించుకుంటున్నారు. తక్కిన గ్రామాలలో వరి ఎండిపోయింది; లేక ఎండిపోయేస్థితిలోవుంది. పదిపదిహేను రోజుల్లో వర్షం కురిసినా, పంట చేతికొస్తుందనే నమ్మకంలేదు. కొన్ని వూళ్లలో అయితే పైరు మేపివేయడం జరుగుతున్నది.

ఆరుక పైరుస్థితి ఇంతే. 32 వేల ఎకరాల్లో దొన్న వేయబడివుంది. డిసెంబరులో వర్షం లేకుంటే ఇదీ నాశనమైపోతుంది. 5 వేల ఎకరాలలో వేరుశనగ వేయబడివుంది; ఇదీ సగం ఫలితంకూడా రాదు. బావులలోనీరు ఇంకి పోతున్నందున, వర్షం లేకుంటే, తోటలుకూడా ఎండిపోకతప్పదు.

పశువులు గ్రాసదానికి నీళ్ళు లేవు; ఇంధనకు తోలుకొనివచ్చి నీరు పెట్టుకుంటున్నారు. ప్రస్తుతానికి గడ్డి కరువులేదు; పైర్లన్నీ పోతేమాత్రం ఆ పరిస్థితి దుర్భరమవుతుంది. పనిపాటలులేవు. మున్ముందు పైర్లు పెట్టుకునే పరిస్థితిలేదు. గ్రామీణ జనానికి ప్రత్యామ్నాయపు పనులు చూపడం అవసరమవుతున్నది. వరి అంతా విఫలమైతే, రిలీఫ్‌షాపులుకూడా అవసరమవుతాయి. తక్షణం సహాయక కార్యక్రమాలు ప్రారంభించాలి. -ఇదీ రమణారెడ్డిగారి ప్రకటన.

రమణారెడ్డిగారు శిస్తురెమిషన్లు, బకాయిల వాయిదాల విషయం ప్రస్తావించలేదు. దీన్నిబట్టి అయన వివరణ వాస్తవికంగా వుందని చెప్పాలి. పొదలకూరు చుట్టుపట్ల జొన్న, పత్తి యాపొగాకు పండ్లు పులిసేట్లుగావున్నాయి. ఇకనైనా వానలేకుంటే బంగారువంటి ఈ పైర్లు మట్టిపాలవుతాయి. గతసంవత్సరము పొగాకు రైతులు పూర్తిగా నష్టపడ్డారు. ఈ సంవత్సరమూ విఫలమైతే, వాళ్లు వచ్చినదారి పట్టవలసిందే!

' ' '

ది నీటివసరులూ శేనిప్రాంతం వెంకటగిరితాలూకా. వర్షాధారపు చెరువులు తప్ప దిక్కులేదు. వర్షంలేని కారణంగా చెరువులకు నీరురాలేదు, చెరువులక్రింద పైర్లు ఎక్కలేదు. వర్షం కురుస్తుందనే ఆశతో మాగాణిలో మెట్టపైర్లుకూడా పెట్టలేదు. నవంబరు 19, 20 తేదుల్లో కొద్దిపాటి వర్షం కురిసింది కాని, పైర్ల సాగుకు చాలదు. ఈ తాలూకాను సంబంధించినంత వరకు జనపరిస్థితి దుర్భరమనే చెప్పాలి. ఈ విషాదసమయంలో బకాయిల వసూళ్ళకు రెవిన్యూ అధికార్లు పూనుకోవడం హృదయంలేని పని అవుతుంది. -ఒకరైతు గోడు ఇది.

వెంకటగిరితాలూకాలోని పెద్ద గ్రామాలలో దక్కిరి ఒకటి. ఈ పూరికి రెండు చెరువులున్నాయి; మొత్తం 350 ఎకరాల ఆయకట్టు. ఇది పూర్తిగా వర్షాధారపు చెరువులు. ఈ సంవత్సరం ప్రకృతి ప్రతికూలతవల్ల దక్కిరి భయంకరకాటక బారిలో చిక్కుకుంది. ఇక వర్షం కురిసి, నీళ్ళు వచ్చినా సాగుకు అదునుకాదు. అందువల్ల గ్రామానికి జనుకూడా తప్పదు. రైతుల చేతిలో చిల్లిగవ్వలేదు; కిస్తులుగిస్తులు చెల్లించే స్థితిలోలేదు. ప్రభుత్వం అన్ని విధాల ఆదుకోవడం అవసరం – అంటున్నారు వెంకాయతి ప్రెసిడెంటు శ్రీ పి. పుల్లారెడ్డి.

రామకృష్ణ ఫైనాన్సు కార్పొరేషన్

స్టోన్‌హవుస్‌పేట - నెల్లూరు-2

(రిజిస్టర్డు నెం. 2467 ఫోన్ నెం. 1011)

ఆర్యా!

మా కార్పొరేషన్ RSB (రామకృష్ణ సూపర్ బెనిఫిట్)స్కీములో 1500 మంది సభ్యులుచేరి, మా వుద్యమమునకు సహకరించినందులకు వారికి మా కృతజ్ఞతలు అంతజేయుచున్నాము.

ఫై స్కీముయొక్క ప్రథమ డ్రా 16-12-70 తేది వుదయం గం. 9-30 లకు నెల్లూరు స్టోన్‌హవుస్‌పేటలోని పప్పులవీధి యందలి శ్రీ పాండురంగ అన్నదాన సమాజములో హాజరైన సభ్యుల ఎదుట నెల్లూరు మునిసిపల్ చేర్మెన్ శ్రీ ఆనం వెంకటరెడ్డిగారి అధ్యక్షతన న్యాయనిర్దేశల సమక్షమున జరుపబడును. సభ్యులెల్లరు హాజరు కాగోరుచున్నాము.

ఇట్లు,

రామకృష్ణా ఫైనాన్సు కార్పొరేషన్ భాగస్తులు.

సుదర్శన్ చిట్ ఫండ్సు

సుదర్శన్ ట్రేడింగ్ కంపెనీ లిమిటెడ్‌వారి శాఖ

హెడాఫీసు:
ఇందిర బిల్డింగ్సు—కాలికట్-2.

సెంట్రల్ ఆఫీసు:
సుదర్శన్ బిల్డింగ్సు—మద్రాసు-14

నెల్లూరులో వారి బ్రాంచి

15-12-70 తేది వుదయం 9-30 గంటలకు

ఏ. ఆర్. కాలేజి గ్రౌండ్సుకు ఎదురుగా 17/272/ఇ1-ట్రంకురోడ్డునందు

పురప్రముఖులు

శ్రీ రేబాల లక్ష్మీనరసారెడ్డిగారు

ప్రారంభోత్సవము జరిపెదరని తామందరికి తెలుపుటకు సంతోషముగనున్నది.

Edited, Printed and Published by N. Sree Ramamurthy at The Zamin Ryot Press, 170, Thipparajuvari Street, Nellore (A. P.)